Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి : 14 Vol.No : 14 | సంచిక : 243 Issue No :243 | మంగళవారం Tuesday | జనవరి 27, 2026 27 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



# కల్తీ..కల్తీ..కల్తీ...

## ఏమిటీ కంత్రీ

# పనులు..?

» ఏడుకొండల వాడా ఏమిటీ మాకీకర్మ..! » శ్రీవారి లడ్డులో జంతుల కొవ్వాన్నారు..

» కోర్టులకు మాత్రం కల్తీ నిజమేకానీ కొవ్వులేదని కాగితాలు ఇచ్చారు.. » లేని కొవ్వును ఉందని చెప్పడంలో ఆంతర్యమేమిటీ. » కోట్లాది మంది భక్తులమనోభావాలు దెబ్బతీయడమేగా.. » సిట్ నివేదిక శ్రీవారి భక్తుల పరువు నిలబెట్టిందిగా.. » పామాయిల్ కల్తీ అని సిట్ నివేదిక ఇస్తే.. » జంతువుల కొవ్వు ఎక్కడిది ఎవరి సృష్టి.. » ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులను కూడా తప్పుదోవ పట్టించారుగా.. » శ్రీవారితో చెలగాటం మేల.. » రాజకీయాల కోసం దిగజారి పోయారా... పోతున్నారా.. » దేవుడితో దోబూచు లాటలేల.. » ఆలయాల పై రాజకీయాలేల » ఇంతకంటే ఇక అన్యాయం ఏముంటుంది.. » సనాతన ధర్మాన్ని చంక నాకిస్తున్నదెవరు.. » హైన్దవ ధర్మాన్ని హేళన చేసినట్లు కాదా.. » నాటి విమర్శలకు నేడేమి సమాధానం చెబుతారు.. » స్వామి క్షమించండి

2 - పేజీలో..

(రామమోహన్ రెడ్డి)

"నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని అగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్ని మారదు లోకం మారదు కాలం దేవుడు దిగిరానీ ఎవ్వరు ఏమైపోనీ మారదు లోకం మారదు కాలం"అని సిరివెన్నెల సీతారామశాస్త్రి చెప్పిన చందాన ఈ నాయకులను ఏమిటితో కడిగినా సరిపోదు అన్న భావన ఆధ్యాత్మిక ప్రపంచం నుండి వ్యక్తమవుతున్నాయి. ఎందుకిలా ఆనాల్సి వస్తుందని అంటే...ఈ వివరాలలోకి వెళ్లాల్సిందే...

## శుభాన్షు శుక్లాకు అశోక చక్రాన్ని ప్రదానం చేసిన ముర్ము



న్యూఢిల్లీ : అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్‌ఎస్)లో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన శుభాన్షు శుక్లాకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము సోమవారం భారతదేశపు అత్యున్నత శాంతికాల శౌర్య పురస్కారం అశోక చక్రను ప్రదానం చేశారు.

2 లో



## డ్రాగన్, ఏనుగు కలిస నృత్యం చేయాలి

రిపబ్లిక్ డే సందేశంలో జిన్‌పింగ్

న్యూఢిల్లీ : భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అభినందన సందేశం పంపారు.

2 లో

## విజయవంతమైన భారతదేశం ప్రపంచాన్ని సంపన్నంగా మారుస్తుంది



2 పేజీలో..

## అమరావతిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాష్ట్ర స్థాయి 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను రాజధాని అమరావతి నేలపాడులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవనీయులు రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పెరేడ్‌ను పరిశీలించి, తన సందేశాన్ని అందించారు.

- మిగతా 2లో..

# ఉద్యోగులపై పని భారం తగ్గించండి

» టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఏడాదిగా 2026 » ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : పాలనలో టెక్నాలజీని విస్తృతంగా వినియోగించి క్షేత్రస్థాయి ఉద్యోగులపై పని భారం తగ్గించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. సమర్థత లేకపోతే శిక్షణ ఇచ్చి, నిరంతరం పర్యవేక్షించాలని..

- మిగతా 2 లో..

## గణతంత్ర దినోత్సవాన్ని 'ఏకీకృత భారత్'గా

# జరుపుకోవాలి

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై : ఏకరూప భారతదేశంగా కాకుండా ఏకీకృత భారత్‌గా గణతంత్రదినోత్సవాన్ని జరుపుకోవాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పేర్కొన్నారు. దేశంలో సంస్కృతులు ఒకదానికొకటి సుసంపన్నం చేసుకున్నవిధంగా ఉండాలని, భాషలు ఏకకాలంలో గర్వంగా జీవించాలని అన్నారు. సోమవారం గణతంత్రదినోత్సవం సందర్భగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

2 పేజీలో..





## ఉపమాక వెంకన్న సన్నిధిలో

# హోం మంత్రి అనిత

ప్రజాభూమి ప్రతినిధి,ఉపమాక :

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామివారిని హోం మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేయగా, అధికారులు స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేశారు.ఫిబ్రవరి 27వ తేదీన జరగనున్న ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో అధికారులతో మంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు.

- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు
- ఫిబ్రవరి 27న స్వామి వారి వార్షిక కళ్యాణం నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో సమీక్ష సమావేశం
- ఎన్డీఏ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది
- అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం జరగనుంది
- ఉత్తరాంధ్ర జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో రానున్నారు
- సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ కార్యక్రమాల నిర్వహణ...మంత్రి అనిత

2 పేజీలో..

ప్రజాభూమి
మంగళవారం, జనవరి 27, 2026


# కల్తీ..కల్తీ..కల్తీ..ఏమిటీ కంత్రీ పనులు..?

తిరుమల ఏడు కొండలపై వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి క్షేత్రం. ఇది కలియుగ వైకుంఠంగా ప్రసిద్ధి. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు వెంకటేశ్వరుడిగా ఇక్కడ కొలువై ఉన్నాడని, ఈ ఆలయాన్ని పూర్వం తొండమాన్ చక్రవర్తి నిర్మించాడని ప్రతీతి. 5,000 ఏళ్ళ చరిత్ర కలిగిన ఈ ఆలయం చోళ, పాండ్య, విజయనగర రాజుల కాలంలో అభివృద్ధి చెంది, నేడు ప్రపంచంలోనే అత్యంత ధనిక ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతోంది.అలాంటి

పరమ పవిత్రమైన ఏడుకొండల వాడి దివ్య దర్శనం అమోఘం అనన్యం.ప్రపంచంలో ఉన్న కోట్లాది భక్తుల కొంగుబంగారమై ఆరాధింప బడుతూ అత్యంత పవిత్రమైన ఆలయంగా అద్భుతమైన పర్యాటక ప్రదేశంగా భక్తులకు పర్యాటకులకు కనువిందు చేస్తూ వస్తుంది.అలాంటి పుణ్యక్షేత్రం లోలభించే లడ్డు ప్రసాదం కు ఒక చరిత్ర ఉంది.ఈ లడ్డు తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదాలలో ప్రధానమైనది.అన్ని లడ్డులలో తిరుపతి లడ్డుకు ఉన్న ప్రాముఖ్యత దేనికీ లేదంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే దీని రుచి, సువాసన ప్రపంచంలో ఏ లడ్డుకు ఉండదు. అందుకే ఈ లడ్డుకు భౌగోళిక ఉత్పత్తి లైసెన్సు లభించింది. అంటే దీని తయారీ విధానాన్ని ఎవరూ అనుకరించకూడదు అని అర్థం. భక్తులు భక్తిశ్రద్ధలతో మహా ఇష్టంగా స్వీకరించే ప్రసాదాల్లో తిరుపతి లడ్డుదే తొలిస్థానం. తిరుమల ఆలయ ప్రసాదంలో 15వ శతాబ్ది నుంచి 20వ శతాబ్ది తొలినాళ్ళ వరకూ ఇప్పుడు లడ్డుకి ఉన్న స్థానం వడకు ఉండేది. అప్పట్లో శ్రీవారికి 'సంధి నివేదనలు' (నైవేద్యవేళలు) ఖరారు చేశారు.ఆ సమయాల్లోనే భక్తులకు ప్రసాదాలు పంచేవారు. అప్పట్లో కొండమీద భోజన సదుపాయాలు ఉండేవికావు. ఈ ప్రసాదాలే భక్తుల ఆకలి తీర్చేవి. ఈస్టిండియా కంపెనీ ఆధ్వర్యంలో మహంతులు తిరుమల ఆలయ నిర్వహణ చూసేరోజుల్లో 19వ శతాబ్ది మధ్యభాగంలో తీపిబూంది ప్రవేశపెట్టారు. 1940ల నాటికి అదే లడ్డుగా మారింది. క్రమేపీ వడ స్థానాన్ని లడ్డు సంపాదించుకుంది, ఇప్పుడు లడ్డుకు డిమాండ్ ఎంతో ఉంది.ఆ మహా ప్రసాదం కోసం అప్రసాద బాగ్యాన్ని కలిగించే ఆ కలియుగ వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ప్రపంచంలో ఉన్న ప్రముఖులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆయన సన్నిదానం చేరుకోవడానికి ఎంతో ఆత్రుత పడుతుంటారు.అలాంటి పవిత్రత ఉన్న ఆలయానికి కళంకితం తెచ్చారు నేటి ఆంధ్ర రాష్ట్ర రాజకీయ నాయకులు. తమ రాజకీయ స్వార్థం కోసం భగవంతుడుని సైతం బ్రష్టు పట్టించెంత పని చేసారు. ఏకంగా శ్రీవారి లడ్డులోనే జంతువుల కొవ్వు కలిపారని ప్రచారం ముమ్మరంగా జరిగింది. ఈ తిరుపతి లడ్డు వివాదం 2024 సెప్టెంబర్?లో వెలుగులోకి వచ్చిన తీవ్రమైన కల్తీ ఆరోపణ. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డు ప్రసాదాల తయారీకి ఉపయోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు (బీఫ్ టాలో, పంది కొవ్వు), చేప నూనె వాడారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా అధికారుల నివేదికల ఆధారం గా ఆవేదన వ్యక్తంచేశారు.ఈ ఘటన దేశవ్యాప్తంగా హిందూ భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచింది. ఈ విషయంపై వైఎస్సార్సీపీ తెలుగుదేశం పార్టీల మధ్య తీవ్ర రాజకీయ ఘర్షణ జరిగింది.ఈ ఆరోపణల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ చేత విచారణ జరిపించింది.నెల్లూరులోని ఏసీబీ కోర్టులో సిట్ చార్జిషీట్ దాఖలు చేసింది, ఇందులో టీటీడీ సిబ్బంది, నెయ్యి సరఫరాదారులు నిందితులుగా ఉన్నారు.దీనిపై స్వతంత్ర విచారణ జరిపించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశించింది.

సుప్రీంకోర్టు నియమించిన సీబీఐ నేతృత్వంలోని సిట్ ప్రత్యేక దర్యాప్తు బృందం కల్తీ నెయ్యి నిజమని నిర్ధారించింది. కానీ జంతువుల కొవ్వు కాదని 15 నెలల దర్యాప్తు తర్వాత 36 మంది నిందితులపై ఛార్జిషీట్ దాఖలు చేసింది.ఈ నివేదిక ప్రకారం నిందితుల్లో ఒకరైన అజయ్ కుమార్ సుగంధ్ అరెస్టు తర్వాత సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఈ వివరాలను సేకరించింది. నెల్లూరు కోర్టుకు సమర్పించిన రిమాండ్ నివేదికలో సిట్ ఈ విషయాలను పేర్కొంది. టీటీడీకి లడ్డూ ప్రసాదం తయారీలో ఉపయోగించే నెయ్యిని సరఫరా చేసే భోలే బాబా ఆర్గానిక్ డెయిరీకి సుగంధ్ మోనోడిగ్లిజరైడ్స్, ఎసిటిక్ యాసిడ్ ఈస్టర్ వంటి రసాయనాలను సరఫరా చేయగా వీటితోనే నెయ్యిని తయారు చేశారని సీబీఐ గుర్తించింది.స్వచ్ఛమైన ఆవు నెయ్యికి బదులుగా పామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్ వంటి నూనెలను మరియు బీటా కెరోటిన్ వంటి రసాయనాలను వాడినట్లు విచారణలో తేలినట్టు అధికార వర్గాల ద్వార వ్యక్తమవుతోంది.80 శాతం రసాయనాలతో కూడిన నెయ్యి వాడకం జరిగినట్లు సిట్ పేర్కొన్నప్పటికీ, జంతువుల కొవ్వు వాడారన్న ఆరోపణలకు సంబంధించి సాంకేతిక ఆధారాలు లభించలేదని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయనేది ఇంకో వాదన.అయితే 2019లో నెయ్యి సేకరణకు సంబంధించిన టెండర్ నిబంధనలను సడలించడం వల్లే ఈ భారీ కుంభకోణం జరిగిందని సిట్ తన నివేదికలో స్పష్టం చేసినట్లుగా తెలిసింది. అయితే గత ప్రభుత్వంలో అనేక రాష్ట్రాల్లో టిటిడి ఆలయాలను నిర్మించడం కూడా జరిగింది. అయితే టీటీడీ చైర్మన్ గా ఉన్న వారు తమ బోర్డు సభ్యుల తీర్మానం తో నిబంధనల సడలింపు అనేదే ఇక్కడ ప్రధాన సమస్య గా మారింది.తిరుమల కు వెళ్లే మార్గం దేగ కళ్ళతో ఇరవై నాలుగు గంటలు నిఘా ఉండిన కొండరు దారి తప్పిన పనులకు పాల్పడుతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాం.ఇక దేవుడిని సైతం దోచుకోవడానికి ఏమాత్రం వెనకాడని ఈ రోజుల్లో నిబంధనలు సడలింపు అనేది పెద్ద తప్పిదాన్ని తెచ్చిపెట్టక తప్పదు.ఐదేళ్ల కొక్క సారి అధికారం లో ఉండే రాజకీయ నాయకులు తమ ఆలోచనలు సుదీర్ఘ అనుభవం పరిపాలన దక్షత ఉన్న అధికారులు, ఆగమ శాస్త్ర పండితులు అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుని వాటి సాధ్యా సాధ్యాలను పరిశీలన చేసినప్పుడే కొన్ని వివాదాలు తలెత్తకుండా ఉంటాయనేది లోకోక్తం ధర్మం.

ఇక్కడ ఆలయం ముఖ్యం,ఆ ఆలయ ప్రాశస్త్యంఅన్నికంటే అతి ముఖ్యమైనది.అలాంటి ప్రాచీన ఆలయాలకు రాజకీయ నాయకులు తమ అతితెలివి కావచ్చు,లేక అత్యుత్సాహం కావచ్చు ఏదో చేసి తమ గొప్పగా చూపించుకోనే ప్రయత్నం అప్పుడప్పు ఫలితం గా పవిత్ర ఆలయాలకు రాజకీయ గ్రహణం పట్టిస్తూ ఆ ఆలయ పవిత్రను అపవిత్రం చేస్తున్నారని చెప్పక తప్పదం లేదు. అధికారులు వ్యవస్థ చేస్తున్నారని బోర్డు ఉన్నా ఇద్దరూ కలిసి తమ అనాలోచిత నిర్ణయాలతో అనేక మోసం వస్తుందనేది నిత్య సత్యంగా మారుతోంది.

ఇవన్నీ గమనించని నేతలు తమ రాజకీయ మనుగడ కోసం అధికార ప్రతిపక్ష పార్టీల ఆధిపత్య పోరుతో ఆలయ పవిత్రతను ఆగమం చేస్తున్న సందర్భం చోటు చేసుకుంది. పోనీ ఇదే ప్రభుత్వం ఉంటుందా అంటే ప్రజాస్వామ్య వ్యవస్థలో ఐదేళ్ల ఒకసారి ఓటు అనే ఆయుధంతో ప్రజలు ఎవరి కుర్చీని లాగేస్తారో తెలియని వైచిత్రి.ఇప్పుడు కూటమి ప్రభుత్వం లో ఇలా రేపు వైసీపీ ప్రభుత్వ వస్తే పునర్విచారణ పేరుతో అనేక ఆరోపణలు రావచ్చు. అంతిమంగా ప్రజల్లో హేళనింపు పుట్టే విధానాలు వుండబోతాయన్నది జగమెరిగిన సత్యం. ఇక చివరకు తేలింది ఏమిటంటే ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజాప్రయోజనాలు దృష్ట్యా పరిపాలన సాగించాలే తప్ప పరువునష్టం కలిగించే పనులు చేస్తే అది ప్రజాస్వామ్య విఘాతానికి దారితీయక తప్పదని మేధావులు అభిప్రాయ పడుతున్నారు.

## సంపాదకీయం

### విచారణలో కాలయాపనలు దేనికోసం ?

ప్రభుత్వాలు నడుపుతున్న వ్యక్తులకు, పార్టీలకు జవాబుదారీతనం లేకుండా పోయింది. నిజాన్ని, ప్రతిపక్షాలతో సమస్యలను పక్కదారి పట్టించేస్తున్నారు. ప్రధానంగా ఇది తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. సమస్యలను, అవినీతిపై పరస్పర విమర్శలు చేసుకుంటూ ఇది వారి వ్యక్తిగత వ్యవహారంగా ప్రచారం చేసుకునే రీతిలో ప్రవర్తిస్తున్నారు. ఏపీలో టీడీపీ, వైసీపీ, తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పరిస్థితి ఇలాగే ఉంది. పరస్పర విమర్శలతో ప్రజలను మభ్య పెట్టడం ద్వారా ఈ పార్టీలు పబ్బం గడుపుకునే పరిస్థితి దాపురించింది. నిజానికి ఈ వ్యవహారంపై అంటే అవినీతి ఆరోపణలపై కేంద్రం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రెండేళ్లు దాటినా ఎలాంటి చర్య తీసుకోలేదు. విచారణ తోనే కాలం గడిచింది. కేంద్ర ప్రభుత్వ టెలిగ్రాఫిక్ చట్టం ప్రకారం ఫోన్ ట్యాపింగ్ తీవ్ర నేరంగా పరిగణించాలి. బీఆర్ఎస్ పాలనా కాలంలో చాలా మంది ఫోన్ సంభాషణలు రికార్డు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వ్యక్తిగత గోప్యతను హరించివేశారు. వాటి ఆధారాలను తుడిచిపెట్టారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు తాము కూడా బాధితులమే అని చెప్పుకొంటున్నారంటే ఏ స్థాయిలో టెలిఫోన్ ట్యాపింగ్ దుర్వినియోగమయిందో అర్థం చేసుకోవచ్చు. ఇందుకు కవిత వదేపదే ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ప్రస్తుత దర్యాప్తుతో సత్వర న్యాయం కాదుకదా, అసలు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని అంటున్నారు. ప్రతిపక్షాలతోపాటు జర్నలిస్టులు, ఇతర ప్రముఖుల సంభాషణలు విని వారి కదలికలు తెలుసుకోవడం ద్వారా కేసీఆర్ వారిని కట్టడికి యత్నించారు. అధికారాన్ని కూడా నిలుపుకోవడానికి ఈ సేవయత్నానికి పాల్పడ్డారు. ఎలక్టోరల్ బాండ్స్ పొందడం కోసం టెలిఫోన్ ట్యాపింగ్‌ను సాధనంగా వాడుకున్నట్లు బయటపడింది. కేటీఆర్ విచారణలో ఇదే ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. ఈ వ్యవహారంపై రెండేళ్లుగా విచారణ జరుపుతూనే ఉన్నారు. ఇంకెంత కాలం విచారణ జరుపుతారన్నది తెలియదు. సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకునే ఒక సందర్భంలో ఇంకెంతకాలం అన్న విషయాన్ని ప్రస్తావించింది. టెలిఫోన్ ట్యాపింగ్‌పై అవసరమైన ఆధారాలు ఇప్పటికే ప్రభుత్వానికి లభించాయి. కావాలనుకుంటే ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకోవచ్చు. అయినా విచారణను సాగదీస్తున్నారు. బహుశా కేసీఆర్, సంతోష్‌రావులను కూడా త్వరలో విచారణకు పిలవవచ్చని అంటున్నారు. విచారణ ఎంత ఎక్కువ కాలం సాగితేస్తే అంతగా లబ్ధి పొందాలని ప్రభుత్వం చూస్తున్నదా అన్నది కూడా తెలియాల్సి ఉంది. ఇదే అదనుగా ట్యాపింగ్ విచారణకు హాజరైన హరీశ్‌రావు, కేటీఆర్‌లు ప్రభుత్వంపై ఎదురుదాడి మొదలెట్టారు. వేధింపుల కోసం, ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఈ విచారణలను కనసాగిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అందుకే వీలైనంత త్వరగా ముగించడం, దోషులను శిక్షలకు గురి చేయడం అవసరం. గతంలో జరిగిన తప్పులపై చర్యలు తీసుకోవాలే విధంగా విచారణ సాగాలి. త్వరగా ముగించాలి. అలాకాకపోతే ఇదంతా అధికార విపక్షాల మధ్య నడిచే డ్రామాగా పరిగణించాల్సి ఉంటుంది. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికే విమర్శలు చేయడం మొదలెట్టారు. అతిగతి లేకుండా విచారణలు సాగుతూ ముఖ్య నాయకులను విచారణల పేరిట పిలుస్తూ పోవడంవల్ల ప్రజలు సహజంగానే వారి విమర్శలను విశ్వసిస్తారు. టెలిఫోన్ ట్యాపింగ్ విచారణ సాగినంత కాలం బీఆర్ఎస్ నాయకులు సింగరేణి వంటి విషయాల్లో ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూనే ఉంటారు. ప్రస్తుతానికి టెలిఫోన్ ట్యాపింగ్ విషయమే హాట్ టాపిక్ అయింది. త్వరలో మరో వివాదం తెరపైకి రావొచ్చు. అప్పుడు ఇది కూడా తెర మరుగవుతుంది. ప్రభుత్వాలు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవడానికి ఎంతో సమయం పట్టదు. అది సింగరేణి విషయమైనా, టెలిఫోన్ ట్యాపింగ్ విషయమైనా ఇదే సూత్రం వర్తిస్తుంది. ప్రభుత్వాలు బలంగా కోరుకున్న సందర్భాల్లో విచారణలు వేగంగా పూర్తవుతాయి. శిక్షలు కూడా అంతే వేగంగా పడతాయి. రాజకీయ క్రీడలో భాగమైనప్పుడు మాత్రమే విచారణలు సాగుతూనే ఉంటాయి. ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతూనే ఉంటాయి. ఎదురుదాడి పూర్వాపరాలు వదునెక్కుతాయి. ఇక సింగరేణిపైనా అటు కేంద్రం.. ఇటు రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టనున్నాయి. చరిత్రలో ఎన్నడూ లేని నిబంధనలు పెడుతూ ఆ సంస్థను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే రెండు బొగ్గు గనులను కేంద్రం వేలం ద్వారా అమ్మి ప్రైవేట్ వ్యక్తులకు తెరువగా.. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదేబాటలో నడుస్తున్నది. ఓపెన్ టెండర్ పనులకు సైట్ విజిట్ నిబంధనను ముందుగా తెచ్చి, ఆ తర్వాత నైని బొగ్గు బ్లాక్‌లో ఏకంగా బొగ్గు ఉత్పత్తి ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు టెండర్ తదితరులకు రంగంలోకి దిగారని అంటున్నారు. సింగరేణి చేతిలో ఉండాల్సిన ఈ గనిని 25 ఏండ్ల పాటు ప్రైవేట్ కంపెనీల చేతుల్లో పెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. అంటే పేరు మాత్రమే సింగరేణిది, గనిపై పూర్తి అధికారాలు ప్రైవేట్ సంస్థకే ఉండబోయే అర్థం చేసుకోవాలి. ఇలా స్వరాష్ట్రంలో సిరులు కురిపించిన సింగరేణి.. కేంద్ర, రాష్ట్ర పాలకుల నిర్ణయాలతో తన అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇటీవల చేర్చిన నిబంధనలు, పరిణామాలను నిశితంగా గమనిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం కనిపిస్తున్నది. సంస్థలో ఇప్పటివరకు ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గుపై కప్పబడి ఉండే ఓబీ పనులు మాత్రమే ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నారు. అయితే కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఇక నుంచి ఓబీతో పాటు బొగ్గు వెలికితీత పనులు ప్రైవేట్ వ్యక్తుల చేతికి వెళ్లనున్నాయి. సింగరేణికి ఎంతో ప్రతిష్టాత్మకమైన ఒడిశా రాష్ట్రంలోని నైని బొగ్గు బ్లాక్‌లో కొత్తగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎండీతో పేరిట టెండర్లను పిలువడంతో ఇక నుంచి ఈ బ్లాక్‌లో అన్ని పనులు ప్రైవేట్ వ్యక్తులే చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందువల్ల విచారణలో పారదర్శకత ఉండాలి. ట్యాపింగ్ కావచ్చు. సింగరేణి కావచ్చు నిజాలు చెప్పినప్పుడే ప్రజల్లో నిలబడతారు. లేకుంటే కనుమరుగు అవుతారు. పాలకులు విచారణల పేరుతో కాలయాపన చేయకుండా నిజాలు నిగ్గుతేల్చాల్సి ఉంది.

## గణతంత్ర దినోత్సవాన్ని 'ఏకీకృత భారత్'గా జరుపుకోవాలి



భారతదేశంలో భిన్న స్వరాలు ఉన్నాయని, అనేక గుర్తింపులు దేశాన్ని తీర్చిదిద్దాయని అన్నారు. ప్రతిపౌరుడు గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో, స్వేచ్ఛగా జీవించగలిగినప్పుడే భారతదేశం ముందుకు సాగుతుందని అన్నారు. మనదేశ బలం సారూప్యత (ఏకరూపం) కాదని, వైవిధ్యాల మేళవింపు అని అన్నారు. వైవిధ్యం రక్షించబడినప్పుడు అందరికీ చెందినదిగా సహజంగా అనిపిస్తుందని, మరియు భవిష్యత్తులో అందరికీ సమానంగా అవకాశాలను కల్పిస్తుందని అన్నారు. తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సైతం ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రిపబ్లిక్ అఫ్ ఇండియా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. జాతీయ ఐక్యత, లౌకికవాదం, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం ద్వారా దేశాన్ని బలోపేతం చేసే పనిని ఎప్పటికీ కొనసాగిద్దాం అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు.

## అమరావతిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

వేడుకల్లో ఇండియన్ ఆర్మీ, కర్నూలు ఏపీఎస్పీ సెకండ్ బెటాలియన్, సీఆర్పీఎఫ్, కేరళ రాష్ట్ర పోలీస్, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్, ఎన్సీసీ (బాయ్స్), ఎన్సీసీ (గరల్స్), ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాయ్స్ అండ్ గరల్స్), భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (బాయ్స్ అండ్ గరల్స్), యూత్ రెడ్ క్రాస్ (బాయ్స్) కంటింజెంట్స్ కవాతును నిర్వహించారు. కవాతులో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఇండియన్ ఆర్మీ కంటింజెంట్ కు మొదటి స్థానం, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్ కు రెండో స్థానం, కాన్సులేషన్ ప్రైజ్ గా కేరళ రాష్ట్ర పోలీస్ కంటింజెంట్ కు అందించారు. పెరేడ్ లో ప్రధానంగా బ్రాస్ బ్యాండ్, పైప్ బ్యాండ్ ఆహూతులను అలరించాయి. పెరేడ్ కు మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ఐజీపీ బీ. రాజకుమారి నోడల్ ఆఫీసర్ గాను, డీఐజీ డా. కె. ఫకీరప్ప కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గాను వ్యవహరించారు. పెరేడ్ కమాండర్ గా జంగారెడ్డి గూడెం ఏపీఎస్పీ పరేడ్ కమాండర్ అర్. సుస్మిత, పెరేడ్ సెకండ్ ఇన్ కమాండ్ ఏపీఎస్పీ మొదటి ఐజిర్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ టీ.ఎన్. శ్రీనివాసరావు, పెరేడ్ అడ్జుటెంట్ కాకినాడ ఏపీఎస్పీ 3 వ బెటాలియన్ ఎం. శివరామకృష్ణ లు వ్యవహరించారు. రిపబ్లిక్ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దంపతులు, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు, పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ జే. శ్యామలరావు, గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా,ఎస్పీ వకుల్ జిందాల్, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు హాజరయ్యారు. అమరావతి రాజధానిలో నిర్వహించిన ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు రాష్ట్ర ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబిస్తూ ఘనంగా ముగిశాయి.

**ఆకట్టుకున్న అలంకృత శకటాలు :**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతి రాజధానిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలు రూపొందించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సాంస్కృతిక వారసత్వం, సామాజిక అవగాహన అంశాలను ప్రతిబింబించేలా రూపొందించిన శకటాలు కనువిందు చేశాయి.

శకటాల్లో వందేమాతరం-150 సంవత్సరాల ఇతివృత్తంగా రూపొందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ శకటానికి ప్రథమ, మహిళా సంక్షేమ చంద్రన్న ధ్యేయంతో రూపొందించిన సెర్ప్ శకటానికి ద్వితీయ, పెట్టుబడుల ద్వారా ఉపాధి ఇతివృత్తంగా రూపొందిన పరిశ్రమల శాఖ శకటానికి తృతీయ స్థానాల్లో నిలిచాయి. వీటితోపాటు జనాభా నిర్వాహణ, మానవ వనరుల అభివృద్ధి , ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, నైపుణ్యం, ఉపాధి స్కిల్ డవలప్ మెంట్ కార్పొరేషన్, పాఠశాల విద్యా శాఖ, పర్యాటక శాఖ, జలవనరుల అభివృద్ధి శాఖ, మైక్రో ఇరిగేషన్, అటవీ శాఖ లు, రైతు-వ్యవసాయ సాంకేతికత తో వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ లు, మౌలిక వసతులు ఉ పెట్టుబడులు, సముద్ర మరియు వైమానిక రంగాలు, సీఆర్డీఏ లు, వ్యయ అత్యుత్తమీకరణ (ఖర్చుతగ్గింపు) - శక్తి, ఇంధనం నెడ్కాప్ (ఇంధనం), ఉత్పత్తి పరిపూర్ణత చేనేత, జౌళి శాఖ, ఉద్యానవన శాఖ, స్వచ్ఛ ఆంధ్ర పురపాలక ఉ పట్టణాభివృద్ధి శాఖ (స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్), పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఆర్టీజీఎస్ శాఖల శకటాలు ప్రభుత్వ సంకల్పం, ప్రజా సంక్షేమ లక్ష్యాలను స్పష్టంగా ఆవిష్కరించాయి. ఆధునిక సాంకేతికతతో పాటు సంప్రదాయ కళారూపాల మేళవింపుతో రూపొందిన శకటాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



## ఉద్యోగులపై పని భారం తగ్గించండి

తద్వారా ఫలితాలు సాధించవచ్చన్నారు. సాంకేతికతతో గవర్నెన్స్‌లో చాలా సమస్యలు పరిష్కరించవచ్చని, సాంకేతికతను ఉద్యోగులు, అధికారులు విస్తృత స్థాయిలో వినియోగించుకునేలా ప్రోత్సాహించాలని కోరారు. 2026 సంవత్సరం టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్‌గా మారాలని, ప్రభుత్వ సేవల్లోనూ ఏఐ పాత్ర పెరగాలని స్పష్టం చేశారు. ఏఐ వినియోగించుకుని గ్రీవెన్సులు సత్వరంగా పరిష్కరించాలని నిర్దేశించారు. క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్‌పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఇక డేటా డ్రివెన్ గవర్నెన్స్‌పై మరింత దృష్టి సారిస్తామని చెప్పారు. మన మిత్ర – వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 878 ప్రభుత్వ సేవలను అందించగలుగుతున్నట్టు..ఇప్పటివరకు 1.43 కోట్ల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వైద్యం, వ్యవసాయం, రెవెన్యూ, రహదారులు, ఆర్టీఫీ, అగ్నిమాపక శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు.

## డ్రాగన్, ఏనుగు కలిస నృత్యం చేయాలి

ఈ సందేశంలో 'చైనా భారత్ మంచి స్నేహం కలిగిన పొరుగు దేశాలుగా ఉండడం సరైన ఎంపిక అయి ఉండాలి. విజయం సాధించడానికి ఒకరికొకరు సహాయపడే భాగస్వాములుగా ఉండాలి. డ్రాగన్, ఏనుగు కలిసి నృత్యం చేయాలి' అని జిన్‌పింగ్ భారత్‌లోని చైనా జు ఫీహాంగ్‌కి షేర్ చేసిన పోస్టులో పేర్కొన్నారు.

## శుభాన్షు శుక్లాకు అశోక చక్రాన్ని ప్రదానం చేసిన ముర్ము

దేశ రాజధానిలో కర్తవ్య పథ్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్రపతి శుక్లాకు ఈ అవార్డును అందజేశారు.కాగా, అమెరికాకు చెందిన ప్రైవేటు సంస్థ ఆక్సియం స్పేస్ అమలు చేసిన ఆక్సియం -4 మిషన్‌లో యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఇఎస్ఏ) ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) పాల్గొన్నాయి. ఈ మిషన్‌కు గ్రూప్ కెప్టెన్‌గా శుక్లా వ్యవహరించారు.



## ఉపమాక వెంకన్న సన్నిధిలో హోం మంత్రి అనిత

ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, స్వామివారి వార్షిక కళ్యాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తారని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాలో తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో ఉన్న ఏకైక ఆలయం ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయమని మంత్రి గుర్తు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రోజురోజుకు ఉపమాక ఆలయానికి భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

వార్షిక కళ్యాణం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ అలంకరణలతో (లైటింగ్) సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయాలని, ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి ఐదు కోట్ల 46 లక్షల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. కోనేరులో స్నానాలు చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. తిరుమల తిరుపతి నుంచి స్వామివారి లడ్డు ప్రసాదం ఏర్పాటు చేస్తున్నామని, నెలరోజుల పాటు ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మార్చి మొదటి వారం నుంచి ప్రతిరోజూ ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల ఆరోగ్య భద్రత కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, మౌలిక వసతుల విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వివిధ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించాలని పోలీసులకు మంత్రి అనిత ఆదేశించారు. ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి నిధులు మంజూరు చేయించిన సందర్భంగా ఉపమాక గ్రామ ప్రజలు హోం మంత్రి అనితను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా రేవుపోలవరం లో మాఘ పౌర్ణమి సముద్ర స్నానాల సందర్భంగా అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, మెరైన్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం బయో టాయిలెట్లు ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## విజయవంతమైన భారతదేశం ప్రపంచాన్ని సంపన్నంగా మారుస్తుంది

### యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా

న్యూఢిల్లీ : సోమవారం ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు యూరోపియన్‌కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విజయవంతమైన భారతదేశం ప్రపంచాన్ని మరింత స్థిరంగా, సంపన్నంగా, సురక్షితంగా మారుస్తుందని అన్నారు. రేపు భారత్‌లో ఇయు శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఆమె నేడు రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌తోపాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా అతిథులుగా హాజరయ్యారు.



ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా
మంగళవారం, జనవరి 27, 2026



# ఉత్తమ సేవకు అవార్డు అందుకున్న ఎస్సై అజయ్ కుమార్

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎస్పీ, కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం
## విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణకు గుర్తింపు

ప్రజాభూమిప్రతినిధి - దొరవారిసత్రం

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దొరవారిసత్రం మండలంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జి అజయ్ కుమార్‌కు ఉత్తమ సేవ అవార్డు దక్కింది. సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన గణతంత్ర




దినోత్సవ వేడుకల్లో విధి నిర్వహణలో అంకిత భావం, క్రమశిక్షణతో పని చేసినందుకు జిల్లా ఎస్పీ సుబ్బరాయలు, కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఎస్సై అజయ్ కుమార్ ఉత్తమ సేవ అవార్డును అందుకున్నారు. దొరవారిసత్రం మండలంలో విధి నిర్వహణలో ఎక్కడా రాజీ పడకుండా ప్రజలకు న్యాయం చేకూర్చే దిశగా ఎస్సై అజయ్ కుమార్ నిబద్ధతతో పనిచేస్తున్నారని దొరవారిసత్రం ప్రజలు, ప్రముఖులు ప్రశంసించారు.

మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూ శాంతిభద్రతలను సమర్థంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాల నియంత్రణలో కూడా నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ముందుండి పనిచేస్తున్న ఎస్సై అజయ్ కుమార్‌ను “శభాష్” అంటూ మండలంలో అభినందనలు వెలువడుతున్నాయి.



# చంద్రగిరి మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు..!

### మదర స్సాపాఠశాలలో గణతంత్ర వేడుకలు..

ప్రజాభూమిప్రతినిధి ,చంద్రగిరి

చంద్రగిరి మండలం పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలనుతహాశీల్దార్ శివరామ సుబ్బయ్యఆధ్వర్యంలో త్రివర్ణ పతాక జెండాను ఎగరవేశారు.అలాగేతొండవాడ పంచాయతీ పరిధిలోని మదరస్సాపాఠశాలలోకరస్పాండెంట్ మొగల్ అబ్దుల్ అజీజ్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం ముబారక్ జాన్ తో పాటు బోధ నేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.చంద్రగిరి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ముద్ది కుప్పం రూపా రామూర్తి, పంచాయతీ ఈవో చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీడీవో ఆఫీసులో అమరనాథ్ రెడ్డి,సబ్ రిజిస్టర్ కార్యాలయంలోసబ్ రిజిస్టర్ కొండారెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ రవి ప్రకాష్ రెడ్డి రెడ్డి,చంద్రగిరి సబ్ డివిజన్ కార్యాలయంలోఏడి ఈ శేషాద్రి రెడ్డి,ఏఈలు వెంకటరమణ,నాగరాజు,ఎం ఈ ఓకార్యాలయంలో లలిత కుమారి,భాస్కర్ బాబు,ప్రభుత్వబాలుర ఉన్నత పాఠశాలలోహెచ్ఎం శారద,బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వెంకటరమణారెడ్డి,ఏరియా హాస్పిటల్ లో సూపరిడెంట్ డాక్టర్ అరుణ,జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేశారు.కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ దివాకర్,సబ్ ట్రెజరీ ఆఫీసర్ యోగానందరెడ్డి,సీనియర్ అకౌంటెంట్ శివకుమార్,ఈవో పి ఆర్ డి వెంకటరత్నం,ఏవో శేఖర్ పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్న కంప్యూటర్ ఆపరేటర్ : దనంజయ్య

ప్రజాభూమి ప్రతినిధి - కోట



77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంకితభావంతో విధులు నిర్వర్తించిన ఉద్యోగస్తులకు ప్రశం సా పత్రాలను అందజేశారు. ఈ నేపథ్యంలో కోట మండలం తహ సీల్దార్ కార్యాలయంలో కం ప్యూ టర్ ఆపరేటర్ గా విధులు నిర్వ హి స్తున్న దనంజయ్య సోమవారం గూడూరు లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా వేదికలో గూడూరు ఆర్డీవో ఎన్ఎస్. అనూష,డి.ఎల్.డి.వో వాణి రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అంకితభావంతో నిర్వహించిన సందర్భంగాను,వారి సేవలను డివిజన్ స్థాయిలో గుర్తించి 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రసంశ పత్రమును అందించారు దీనితో తోటి ఉద్యోగస్తులు దనంజయ్య కు అభినందనలు తెలియజేస్తున్నారు.

# స్నేహితుడు ఏ గజేంద్ర వైద్య ఖర్చులకు రూ 50 వేలు ఆర్థిక సహాయం అందజేత

### స్నేహితుడి కష్టం తెలుసుకొని...సాయం చేసిన స్నేహితులు

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి



చిన్నతనంలో తమతో ఒకే పాఠశాలలో చదువుకున్న స్నేహితుడు అనారోగ్యంతో వైద్యం ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందితో హాస్పిటల్లో వైద్యం చేయించుకుంటున్న స్నేహితునికి పూర్వపు విద్యార్థులు రూ. 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. స్నేహితుడికి ఆర్థిక సాయం అందించి నిజమైన స్నేహితులు అనిపించుకున్నారు. వీరు తిరుమలలోని ఎస్ వి హై స్కూల్ 1997-98 సంవత్సరములు పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 1997-98 బ్యాచ్ వెల్ఫేర్ అసోసేషియన్ ఆధ్వర్యంలో రూ. 50 వేలు రూపాయలను చెక్ రూపంలో దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న తన స్నేహితుడు గజేంద్రకు ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు. తమ స్నేహితుడు ఆవులపాటి గజేంద్ర గత కొంతకాలంగా హెర్నియా వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్యులు చికిత్స నిమిత్తం లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. వైద్యులు చెప్పిన లక్ష రూపాయలలో 50వేల రూపాయల నగదును సమకూర్చి చెక్కు సోమవారం తిరుపతిలోని చికిత్స పొందుతున్న హాస్పిటల్లో స్నేహితుడు భార్యకు అందించారు. అంతేకాక ఏ అవసరం వచ్చినా తామున్నామని ధైర్యం ఆ కుటుంబానికి చెప్పి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, సురేష్, వెంకటప్రసాద్, శీను యాదవ్, చక్రి రాయల్, జ్ఞానశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలం లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి,వేముల




మండల లోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను , జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, ఎంపిడిఓ గంగాదేవి అధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా 77 వ గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా, జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వైస్ ఎంపీపీ మల్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు మండి మా పీరాలతో కలిసి ఎంపిడిఓ జెండా ను వేముల లోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎగురవేశారు. జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, జెండా ను ఎగురవేసి జెండా వందనాన్ని స్వీకరించారు. అనంతరం వారు మాట్లా డుతు స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగాన్ని మన పూర్వీకులు పెద్దలు ఎంతో అనుభవ పూర్వ కంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా తయారు చేయడంతోనే మనము ఇప్పుడు అన్ని ఫలాల ను స్వేచ్ఛగా అనుభవించగలుగుతున్నామని, అన్నారు. ఎందరో మహానుభావులు తాగ్య ఫలితమే ఈ గణతంత్ర దినోత్సవం అని అన్నారు. ఎందరో మహానుభావులు పోరాడి సాధించారు,అని తెలిపారు. అధికారులు రంగయ్య, కృష్ణయ్య, నాయకులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు




ప్రజాభూమి బ్యూరో లక్కిరెడ్డిపల్లి

77వ గణతంత్ర వేడుకలు లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ నందు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్కువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యంత శక్తివంతమైనదని భారత దేశంలోని ప్రతి పౌరునికి సమానమైన హక్కులను అవకాశాలను రాజ్యాంగం కల్పిస్తుందని ప్రతి పౌరుడు అత్యున్నత స్థాయికి చేరుకోవడానికి రాజ్యాంగం సమాన అవకాశం కల్పిస్తుందని అన్నారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు మార్కెట్ కమిటీ కార్యదర్శి సరస్వతి ,మార్కెట్ కమిటీ సిబ్బంది మరియు అహ్మద్ అలీరవీంద్ర లక్కిరెడ్డిపల్లి తెలుగు యువత మండల అధ్యక్షులు పకీరయ్య మల్లి తదితరులు పాల్గొన్నారు.

# వరుసగా మూడోసారి ఉత్తమ అవార్డు అందుకున్న డీఎస్పీ మురళి నాయక్

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల డిఎస్పి మురళి నాయక్ వరుసగా మూడోసారి ఉత్తమ అవార్డు అందుకొని పలువురి ప్రశంసలను పొందారు. సోమవారం కడపలో నిర్వహించిన 77వ గణతంత్ర వేడుకలలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన డిఎస్పి మురళి నాయక్ కు కడప జిల్లా కలెక్టర్ డా.చెరుకూరి శ్రీధర్,కడప జిల్లా ఎస్పీ శెల్కే నచికేత్ విశ్వనాథ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. పులివెం దుల సబ్ డివిజన్ డీఎస్పీ మురళి లా అండ్ ఆర్డర్ అమలు చేయడంలో, మట్కా, గాంబ్లింగ్ లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కంట్రోల్ చేయడంలోను, దొంగ తనం కేసులలో పోగొట్టుకొన్న సొమ్మును రికవరీ చేయడంలో సఫలీకృతం కావడం వంటి విషయాలలో ఉన్నతాదికారులు ప్రశంసించారు.పులివెందుల డి. ఎస్. పి మురళి సీఐ,ఎస్ఐ సిబ్బందిలకు ప్రజలు అందరికి సమ న్యాయం చేయమని దిశానిర్దేశం చేసే అధికారికి ఇలా వరుసగా ప్రశంసాపత్రం రావడంతో పులివెందుల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు క్రీడలతో పాటు చదువులలో కూడా రాణించాలి

### హాకీ ప్లేయర్స్ బహుమతులు ప్రధానం

ప్రజాభూమి,పులివెందుల

విద్యార్థులు క్రీడలతో పాటు చదవాలలో కూడా రాణించాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి, ధర్మవరపు బ్రహ్మయ్య, ఆంధ్రప్రభ నియోజకవర్గ ఇన్చార్జ్ మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లు, యూట్యూబర్ పులివెందుల హరి, ఆంధ్రప్రభ టౌన్ రిపోర్టర్ చక్కని హరి కుమార్, మురళిలు అన్నారు. సోమవారం వైయస్సార్ క్రీడా మైదానంలోని టర్ఫ్ గ్రౌండ్లో 77వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని హాకీ క్రీడాకారులకు ఫ్రెండ్లీ మ్యాచ్ లను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మధుసూదన్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి, యూట్యూ బర్ హరి, చిక్కనిహరి, మురళి లు ముందుగా క్రీడాకారులను పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిపబ్లిక్ డే రోజున హాకీ క్రీడా పోటీలు నిర్వహించ డం ఆనందదాయకమన్నారు. క్రీడల వలన ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. అనంతరం హాకీ పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు తూగుట్ల మధుసూదన్ రెడ్డి, బ్రహ్మయ్యలు సమకూర్చిన బహుమతులను మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,యూట్యూబర్ హరి, చక్కని హరికుమార్, మురళి ల చేతులు మీదుగా బహుమతులను అందజేశారు.




# చిన్న శేషవాహనము- హంసవాహనంపై అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటరమణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం చిన్న శేషవాహనము సాయంకాలం హంసవాహనంపై అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ పద్మావతి సమేత వెంకట రమణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి సుప్రభాత సేవ, తోమాల సేవ, సహస్రనామార్చన, నివేదన, హారతి అనంతరం పులివెందుల పురవీధులలో ఉదయం చిన్న శేష వాహనం, సాయంకాలం హంస వాహనం పై స్వామి వారి



గ్రామోత్సవం కొనసాగగా గోవింద నామస్మరణతో ప్రజలు తమ మొక్కులు చెల్లించు కున్నారు.

ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వరదరాజులు మాట్లాడుతూ తొమ్మిది రోజులు పాటు జరిగే ఈ వార్షిక బ్రహ్మోత్సవాలలో స్వామి వారికి విశేష పూజలు అనంతరం వివిధ వాహనాలలో పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించబడునని అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవం మరియు అన్నదాన కార్యక్రమాలు ఆలయ కమిటీ మరియు సబ్ కమిటీ ఆధ్వర్యంలో సాంప్రదా యబద్ధంగా నిర్వహించబడు ను కావున భక్తులందరూ పై కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల హైస్కూల్‌లో జెండా ఆవిష్కరించిన డీసీపీ షేక్ షాహరిన్ బేగం

విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి

విజయవాడలోని నిర్మల హై స్కూల్‌లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ షేక్ షాహరిన్ బేగం జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. గౌరవ అతిథిగా సంస్కృతి-వారసత్వ శాఖ డైరెక్టర్ శాంతి నరిసెట్టి, విశ్రాంత భౌతిక శాస్త్ర అధ్యాపకుడు ఐ.ఎన్. ప్రకాష్, శివ శంకర్ కస్తూరి, పాఠశాల ప్రిన్సిపాల్ జిబి ఆంటోని తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ షేక్ షాహరిన్ బేగం మాట్లాడుతూ పాఠశాల సమగ్ర విద్యా విధానాన్ని ప్రశంసిస్తూ, విద్యార్థులను సరైన దారిలో తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. మార్చ్ పాస్ట్‌లో బ్లూ గ్రూప్‌కు షీల్డ్ అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



# అన్నివిధాలా ఆదుకుంటా

### జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి క్రిష్ణ

ప్రజాభూమి, సిద్దవటం



సిద్ధవటం మండల కేంద్రమైన సిద్దోటం ఆకుల వీధిలో నివాసమున్న షేక్ రంతు మియ్యా (70) అనారోగ్యాలతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని సోమవారం వారి కుటుంబ సభ్యులను రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి క్రిష్ణ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు మీ కుటుంబానికి అండగా అన్నివిధాలా ఆదుకుంటానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పసుపులేటి గంగయ్య, విజయ్, షేక్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - విద్యార్థుల్లో దేశభక్తి భావన పెంపొందించాలి
### - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేముల

77వ గణతంత్ర దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి పునాది అని,ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థు ల్లో దేశభక్తి, కర్తవ్యబోధ పెంపొందించడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యతో పాటు నైతిక విలువలు విద్యార్థుల జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయని తెలిపారు. అనంతరం జనసేన పార్టీ యువ నాయకుడు గోసల ఆంజనేయులు మాట్లాడుతూ యువత దేశాభివృద్ధిలో భాగస్వాములుగా మారాలని పిలుపునిచ్చారు. విద్యార్థు లు క్రమశిక్షణతో చదువుకుని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.




# అంధులకు బట్టలు, అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండల యరబల్లి గ్రామానికి చెందిన అనంద్, శ్రావణ సంధ్య దంపతుల కుమారుడు చరణ్ తేజ పుట్టినరోజును మానవతా సేవలతో అర్థవంతంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పులివెందుల పట్టణంలోని వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో అంధులకు, వృద్ధులు, వికలాంగులకు అవసరమైన బట్టలను పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రితులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి సేవాభావా న్ని చాటుకున్నారు.నిరుపేదలు, అశక్తుల ముఖాల్లో చిరునవ్వులు నింపేలా సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమని ఆశ్రమ నిర్వాహకులు రామ్మోహన్ తెలిపారు. పుట్టినరోజును సేవామా ర్గంలో జరుపుకోవడం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వాకిట సంజయ్ కుమార్, వాకిట అనేశ్వరీ, వాకిట సంజీవులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం 27, జనవరి 2026

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి నూజివీడు నియోజకవర్గం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సారధి మాట్లాడుతూ భారత రాజ్యాంగం సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలకు ప్రతీక అని అన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం దేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే ఉత్సవాలలో పెదపాడు పి ఎం జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రతిభ




ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

రిపబ్లిక్ డే సందర్భంగా స్థానిక పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్ లో సోమవారం నిర్వహించిన పాఠశాలల సాంస్కృతిక కార్యక్రమాలలో పెదపాడు పీఎం శ్రీ కాకరాల చంద్రశేఖర రావు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా స్థాయిలో తృతీయ స్థానాన్ని పొందారు. సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభకు గుర్తింపుగా ప్రశంసా పత్రాన్ని, మెమెంటోను కలెక్టర్ వెట్రి సెల్వి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వెంకటేశ్వరరావు అందుకున్నారు. విద్యార్థులు, వారికి శిక్షణను ఇచ్చి సహకరించిన టీచర్లకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం

### అభివృద్ధిలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా భాగస్వామ్యం అవుదాం

### ఏలూరు రూరల్ ఇన్చార్జి ఎంపీడీవో చింతమనేని విష్ణు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏలూరు రూరల్ మండలం పరిషత్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇంచార్జి ఎంపీడీవో చింతమనేని విష్ణు ముఖ్యఅతిథిగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భారత రాజ్యాంగం మరియు గణతంత్ర దినోత్సవ యొక్క ప్రాముఖ్యతను, ఏలూరు రూరల్ మండలం అభివృద్ధి ప్రగతిని వివరించారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం వేడుకల్లో పాల్గొన్న సహోద్యోగులకు, విద్యార్థులకు ఇన్చార్జ్ ఎంపీడీవో చింతమనేని విష్ణు మిఠాయిలు పంపిణీ కార్యక్రమం నిర్వహించి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతర ఊరేగింపు కార్యక్రమానికి పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ఏలూరు పట్టణంలో తూర్పు వీధి, దక్షిణ వీధి, పవర్ పేట, ఆదివారం పేట, లక్ష్వరపేట ప్రాంతాలలో ఏర్పాటు చేసిన జాతర మహోత్సవ కార్య క్రమంలో ఆఖరి రోజున నిర్వహించనున్న కోరల బండి ఊరే గింపును పురస్క రించుకొని, ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆర్.ఆర్. పేట, పవర్ పేట, ఏలూరు 1 టౌన్ చందన షాపు ఏరియాలలో స్వయంగా పర్యటించారు. జాతర ఊరేగింపు నిర్వహణ సమయంలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, జనసందోహ నియంత్రణ, ప్రజల భద్రత తదితర అంశాలపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో విధులు నిర్వహిం చాలని, ఊరేగింపు వెళ్ళ మార్గాలలో ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాలు దారి మళ్లింపు జరపాలి అని ఎస్పీ ఆదేశించారు. ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్, ఎస్ బీ ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ సత్య నారాయణ, ఏలూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

### మాంటిసోరి స్కూల్స్‌లో

## ఘనంగా 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు




పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మరియు మేడపాడు మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ అండ్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అకడమిక్ డైరెక్టర్ కెవి కృష్ణ వర్మ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులందరికి నివాళులర్పిస్తూ, వారి త్యాగనిరతిని గుర్తు చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులంతా కూడా దేశానికి ఏ విధంగా అయితే రాజ్యాంగం ఏర్పాటు చేయడం జరిగిందో అలాగే ప్రతి వ్యక్తి కూడా తన జీవితానికి కూడా రాజ్యాంగాన్ని ఏర్పరుచుకోవాలని, తదనగుణంగా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని నియమ నిబంధనలను ఏర్పరచుకుని, స్వీయ నియంత్రణతో లక్ష్యం వైపు కొనసాగాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ చిలుకూరు కుమార్ పతాకవిష్కరణ చేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులుకు నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ, డ్రాయింగ్, ఆటలు పోటీలు అంశాలకు సంబంధించిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవాన్ని చేశారు తదనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు జూనియర్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ షణ్ముఖ సాయి, స్కూల్ ప్రిన్సిపాల్ కిషోర్, మేడపాడు ప్రిన్సిపాల్ బీవీ సత్యనారాయణ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలను మరింత ఇనుమడింపచేసేలాగా పౌరులంతా నడుచుకోవాలి

### ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏలూరులోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.

దేశ రాజ్యాంగ విలువలను మరింత ఇనుమడింపచేసే విధంగా పౌరులంతా నడుచుకోవాలని, అప్పుడే సుస్థిరత, సౌభ్రాతృత్వం సాకారమై, అందరూ ఆశించిన విధంగా అభివృద్ధి చెందిన దేశంగా ఉజ్వల భారత్ వెలుగొందుతుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అభిప్రాయపడ్డారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌తో పాటూ ఇతర ప్రముఖులందరి ఆశయాల సాధనకు ప్రజలు సమిష్టిగా ముందుకెళ్ళాలని ఆయన పిలుపునిచ్చారు. తొలుత టిడిపి జిల్లా అధ్యక్షులు బడేటి చంటి జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాజ్యాంగాన్ని రూపొందించి, అమల్లోకి తెచ్చి, స్వాతంత్ర్య ఫలాలను అందరికీ అందించిన మహనీయుల ఆశయ సాధనకు పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధుల కోసం కోట్లాది రూపాయల ఆస్తులు త్యాగం చేయడం అభినందనీయం

### ఏఎంసీ మాజీ చైర్మన్ గాంధీ భగవన్రాజు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



వృద్ధుల కోసం చెరుకూరి వెంకట నృసింహారాజు లక్ష్మీనరసమ్మ చారిటబుల్ ట్రస్ట్ పూలపల్లిలో కోట్లాది రూపాయలు భవనాలు నిర్మించి సేవలు అందించడం అభినందనీయమని మాజీ ఏఎంసీ చైర్మన్, గాంధీ మెగా ఫౌండేషన్ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు అన్నారు. వృద్ధులను సొంత తల్లిదండ్రులుగా భావించి సేవలందించడం గొప్ప విశేషం అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పూలపల్లి వృద్ధాశ్రమంలో గాంధీ భగవాన్ రాజు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను సోమవారం నాడు ఎగురవేసి అనంతరం ఆ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు ప్రారంభించి మాట్లాడారు. అధినేత లక్ష్మీపతి రాజు వృద్ధులకు అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధులకు క్యారేజీతో భోజనాలువారి ఇంటి వద్ద కే అందజేయడం అభినందనీయమన్నారు. వృద్ధాశ్రమంలో సేవలకు తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు పెన్మెత్స రామభద్ర రాజు, మాజీ సర్పంచ్ సాయి రాజు, డిటిడిసి బాబు, డాక్టర్ కేఎస్పీఎన్ వర్మ, శ్రీహరి రాజు, ఉనికెల నాగేశ్వరరావు, బుద్ధరాజు, నరసింహ రాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ ఉత్సవాలు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం రాజ్యాంగ నిర్మాతలు, స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ దేశాన్ని ముందుకు నడిపించే మార్గదర్శకం మన భారత రాజ్యాంగమని అన్నారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, న్యాయం విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని తెలిపారు. గ్రామ స్థాయి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, బందారు అనిల్ కుమార్, గుడపాటి అరుణ్ కుమార్, తోట బాలు, చామన శేఖర్, నారగాని నరేంద్రతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల పరిధిలోని ఆగిరిపల్లి, ఈదర సగ్గూరు గ్రామాల్లో ఉన్న మూడు ప్రాథమిక వైద్యశాలల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆయా వైద్యశాలల వైద్యులు డాక్టర్ జగన్ మోహన్ రావు, డాక్టర్ సునంద, డాక్టర్ మంజులాదేవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ నాయకులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవిస్తూ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, రోగులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువల కొనసాగింపు విద్యార్థుల బాధ్యతే

### -డా. కె. లక్ష్మీ నారాయణ



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

రాజ్యాంగం ద్వారా లభించిన సార్వభౌమాధికారం, సౌభ్రాతృత్వం, సాధికారతలను కొనసాగించాల్సిన బాధ్యత భావి భారత పౌరులైన విద్యార్థులదేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వపు ఉన్నత విద్యా కమిషనర్ డా. కె. లక్ష్మీ నారాయణ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలోని హీల్ పారడైజ్ స్కూల్?లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశ భవిష్యత్ పాఠశాలలలోనే రూపుదిద్దుకుంటుందన్నారు. సాంకేతిక విజ్ఞానం విద్యార్థుల జీవన నైపుణ్యాలను పెంపొందించి సుస్థిర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హీల్ సంస్థ ప్రతినిధులు, ప్రిన్సిపాల్ యార్లగడ్డ లతాచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అజెండాగా పనిచేస్తున్నా

- మంత్రి రామానాయుడు.
- అంబేద్కర్ జగజ్జీవన్ రామ్‌ల విగ్రహాల స్లాబ్ నిర్మాణ పనుల్లో శ్రమదానం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు





డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్‌ల స్ఫూర్తితో ఎస్సీల సంక్షేమ అభివృద్ధియే ప్రధాన అజెండాగా పనిచేస్తున్నానని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని తాసిల్దార్ కార్యాలయ సమీప ప్రాంతంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాల స్లాబు నిర్మాణ పనులను ప్రారంభించి పనుల్లో స్వయంగా శ్రమదానం చేశారు. కార్మికులతో కలిసి కంకర, ఇసుక, సిమెంట్ను గమేళాలను నెత్తి మీద పెట్టుకొని మోసి మిల్లర్లో వేశారు స్లాబ్ పిల్లర్ల నిర్మాణ పనిలో కాంక్రీట్ పోసారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ 2014లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన అప్పటినుంచి ఎస్సీల పక్షపాతిగా పనిచేస్తున్నానన్నారు అందులో భాగంగానే మహానుభావులైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ ల విగ్రహాలు ఎండలో వానలో తడవకుండా రక్షణ కల్పించేందుకే సుందరవణంగా స్లాబ్లు ఏర్పాటు చేయాలనీది లక్ష్యం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిగా దళిత గ్రామం ఆర్య పేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ ల విగ్రహ స్లాబ్ నిర్మాణ పని ప్రారంభించి శ్రమదానం చేశానని గుర్తు చేశారు. పాలకొల్లు నియోజకవర్గం లో అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ ల విగ్రహాలన్నిటికి దశలవారీగా స్లాబుల నిర్మాణం చేపట్టి సుంద్రీకరణగా తీర్చిదిద్దుతానని, వీరి ఆశయాలు అందరికీ ఆదర్శమన్నారు. నాడు జగన్ ఎస్సీల ఓట్లతో అధికారంలోకి వచ్చి, ఎస్సీల సంక్షేమాన్ని అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో, ఎస్సీ ప్రాంతాలను అభివృద్ధిపరిస్తే, జగన్ ప్రభుత్వం రద్దు చేసి నిధులను పక్కదారికి మళ్ళించిందన్నారు. చంద్రబాబు ఎస్సీల అభివృద్ధికి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్లో రూ వేల కోట్లు కేటాయించారన్నారు. దళిత వ్యక్తి జిఎంసి బాలయోగి ని లోక్సభ స్పీకర్ గా ప్రతిభ భారతి ని శాసనసభ స్పీకర్గా, అత్యున్నత పదవులు ఇచ్చింది చంద్రబాబుయే నన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీగా దళిత బిడ్డ కాకి మాధవరావును, ఎస్సీ కమిషన్ ను ఏర్పాటు చేసి జస్టిస్ పున్నయ్య ను నియమించారు. నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా ఎన్టీఆర్ ఉండగానే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చి గౌరవించారని మంత్రి రామానాయుడు తెలిపారు. నా ఎస్సి లు అంటూ వారి నిధులను పక్క దారి పట్టించి అడ్డగోలుగా దోచుకున్న ఎస్సీల ద్రోహి జగన్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ సారథి, డి ఈ రాజ్ కుమార్, తులా రామలింగేశ్వరరావు, సనమండ ఎబినేజర్, ఉందుర్తి సురేష్, పసుపులేటి రాజేష్ ఖన్నా, ఉన్నమట్ల కబర్ది, పెచ్చెట్టి బాబు, బోనం చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ గౌరవంతోనే ఉత్తమ పౌరసత్వం

ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆగిరిపల్లి, అడవి నెక్కలం, ఈదులగూడెం, సూరవరం గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించి, రాజ్యాంగాన్ని గౌరవిస్తూ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి మంచి పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా అడవినెక్కలం స్కూల్లో విద్యార్థులచే నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి గీతాలాపనలు ఆటల పోటీలు చూపులను విశేషంగా ఆకట్టుకున్నాయని, విద్యార్థుల్లో చైతన్యం కలిగించిందని విద్యా కమిటీ చైర్మన్ తెలిపారు. 1995-96 పూర్వ విద్యార్థులు విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## ఐ యాండ్ పిఆర్ ఆఫీసులో గణతంత్ర దినోత్సవం వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు లోని జిల్లా సమాచార పౌర సంబంధాధికారి కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజినల్ పౌర సంబంధాధికారి సిహెచ్. కనకదుర్గ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యాలయ సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో డివిజినల్, ఏ .వి. సూపెర్వైజర్ సిహెచ్. శ్రీనివాస్ నెహ్రూ, డి. శౌరీప్రసాద్, టి. బాబురావు, పి.సాగర్, ఎస్. గంగాధరరావు, శారద, రత్నం, రేష్మ, సంధ్య, రామారావు, మల్లిబాబు, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఘనతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన జిల్లా కలెక్టర్:అర్. మహేష్ కుమార్

**ప్రజాభూమి ప్రతినిధి -అమలాపురం**

భారత రాజ్యాంగం దేశానికి సార్వభౌమత్వం, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను ప్రసాదించిందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ వెల్లడించారు. సోమవారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి గర్వకారణమైన 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోనసీమ జిల్లా ప్రజలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 1950 జనవరి 26న రాజ్యాంగాన్ని స్వీకరించడం ద్వారా ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందన్నారు. ఈ గొప్ప రాజ్యాంగానికి శిల్పిగా నిలిచిన భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్మరించు కుంటూ, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే విలువలను మన జీవితాల్లో ఆచరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కోనసీమ జిల్లా అభివృద్ధి పథంలో నిరంతరం ముందుకు



సాగుతోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విద్య, వైద్యం, వ్యవసా యం, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించామన్నారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, అలాగే ప్రజలందరికీ అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవశీ కేవలం పండుగ మాత్రమే కాదని, మన హక్కులు, బాధ్యత లు గుర్తు చేసే పవిత్ర దినం అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, రాజ్యాంగ నిర్మాతల దూరదృష్టి వల్లే నేడు మనం స్వేచ్ఛగా జీవించ గలుగు తున్నామన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ తన కర్తవ్యా లను నిబద్ధతతో నిర్వర్తించినప్పుడే దేశ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. మన జిల్లా మరింత అభివృద్ధి పథంలో సాగాలని అభిలాషిస్తున్నానన్నారు. న్యాయం, స్వేచ్ఛ, సమా నత్వం వంటి విలువలు దేశ ప్రగతికి మూలాలన్నారు. ఈ దినం ప్రతి పౌరుడిలో దేశభక్తిని, ఐక్యతను రేకెత్తిస్తుందన్నారు. అధికారులు సమన్వయంతో ప్రోటోకాల్ పాటించి, జెండా వందనం, చేసి ముఖ్య అతిధులు జిల్లా ఎన్. సీ సీ విద్యార్థులు రిజర్వ్ పోలీసుల కవాతు గౌరవ వందనం స్వీకరించి పెరేడ్‌లు విజయవంతంగా నిర్వహించారు. 77వ గణతంత్ర దినోత్సవం వందేమాతరం ఇతివృత్తంతో రాజ్యాంగ విలువలను రక్షించుకుని, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని దేశభక్తినీ చాటారన్నారు. ఈ వేడుకలు జిల్లా ప్రగతిని ప్రస్ఫుటంగా శకటాలు ద్వారా ప్రతిబింబించేవిగా అధికారుల సమన్వయం తో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ శకటాల ప్రదర్శనలో వ్యవసాయ ఉద్యాన శాఖలకు ప్రథమ బహు మతి, జిల్లా గ్రామీణాభివృ ద్ధి సంస్థకు ద్వితీయ బహుమతి, స్థానిక పురపాలక సంఘ అన్నా క్యాంటీన్ కు తృతీయ బహుమతి లభించాయన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలలో ఏడు పాఠశాల పాల్గొనగా స్థానిక జిల్లా పరిషత్ బాలి కల ఉన్నత పాఠశాలకు ప్రథమ, స్థానిక ఆదిత్య స్కూలుకు ద్వితీయ పి గన్నవరం జిల్లా పరిషత్ హై స్కూల్ కు తృతీయ బహుమతులు లభించాయన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల నందు విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన 441 మంది ఉద్యోగు లకు ప్రశంసా పత్రాలు బహుకరించారు ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ రాహు ల్ మీనా, జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, డిఆర్ఓ కే మాధవి, ఆర్డీవోలు పీ. శ్రీకర్ దేవరకొండ అఖిల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ పురంలో మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద, అన్ని సచివాలయాల వద్ద 77వ గణతంత్ర వేడుకలను మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు సోమవారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వడ్డీగూడెం పాఠశాలలోని పిల్లలకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. వడ్డిగూడెంలో జరిగిన ఈ వేడుకకు టీడీపీ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్దార్థ, బూత్ ఇంచార్జి ముత్యాల సత్యనారాయణ, స్కూల్ స్టాఫ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సేవకు దక్కిన గౌరవం



**ప్రజాభూమి ప్రతినిధి- మామిడికుదురు**

మామిడికుదురు మండలం ఈదరాడ గ్రామానికి చెందిన అగ్రికల్చర్ అసిస్టెంట్ అంకాని బాలాజీ రైతులకు చేసిన సేవలకు గాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అతని యొక్క సేవలను గుర్తించి అతనికి ప్రశంసా పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈదరాడ గ్రామానికి చెందిన రైతులు ఇతనికి ప్రశంసాపత్రం లభించినందుకుహర్షం వ్యక్తం చేశారు. మరియు మండల వ్యవసాయ అధికారి ఎన్. వి. వి. సత్యనారాయణ అభినందించారు.

# ఎస్ డి ఎస్ అధినేత గాంధీ బాబుకు జిల్లా అవార్డు

**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఏ ఎస్ డి ఎస్ సమస్త ద్వారా గాంధీబాబు అందించిన విశిష్ఠ సేవలకు గుర్తింపుగా ఆయనకు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, రంపచోడవరంలో జరిగిన జిల్లా స్థాయి వేడుకలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రశంసాపత్రంతో సత్కారం చేసి గౌరవించింది, సుదీర్ఘ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా జిల్లా తరఫున ఈ అవార్డు ప్రదానం చేయబడింది. గాంధిబాబు గత 40 సంవ



త్సరాలుగా ఏజెన్సీ డివిజన్ పరిధిలో నిరంతరం సేవలందిస్తున్నారు, ప్రకృతి వైపరీత్యాల నివారణ, విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ ఉపశమన, పునరుద్ధరణ కార్యక్రమాలు, ప్రాంతీయ సాంప్రదాయ వ్యవసాయ పద్ధతుల సంరక్షణ మరియు అభివృద్ధి వారి ప్రధాన కార్యయోజనలు. ఈ కృషి ప్రాంతం ప్రజల జీవనోపాధి స్థితిని మెరుగుపరచడంలో దోహదపడింది. ఇటువంటి అవార్డులు ఆయనకు కొత్తేమీ కాదు, ఈ విశిష్టమైన సేవా మార్గాన్ని గుర్తించి వివిధ సంస్థలు, ప్రభుత్వశాఖలు ఇంతకు ముందు అనేక అవార్డులు, సన్మానాలు, ప్రశంసాపత్రాలు వారికి అందచేశాయి.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

కొత్తపేట - ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, చెక్కు చెదరని రాజ్యాంగాన్ని కలిగిన దేశం భారతదేశమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వాడపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన రాజ్యాంగాన్ని అమలులోకి



తెచ్చుకున్న ఘనత ఈ రోజుకే దక్కుతుందన్నారు. స్వాతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతల త్యాగాలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. విద్యార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గాంధీజీ, నెహ్రూజీ, సుభాష్ చంద్రబోస్, ఝాన్సీ లక్ష్మీబాయి, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వమే భారతదేశ బలమని, భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ ఘనత అని పేర్కొన్నారు. నేటి విద్యార్థులు భావి భారత పౌరులుగా దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తూ దేశసేవకు పునరంకితం కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

### ప్రత్తిపాడు ఎస్ ఐ లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు**

భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దాని బాటలో నడవడమే నిజమైన దేశభక్తి అని ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం జాతీయ జెండాను ఆవిష్కరించి త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగం భారత ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ,న్యాయం అనే మౌలిక విలువలను అందించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల రక్త త్యాగాల ఫలితంగానే నేడు భారతదేశం ప్రజాస్వామ్య గణతంత్రంగా వెలుగొందుతోందని, ఆ విలువలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి ధర్మమని ఎస్సై పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ స్ఫూర్తితో జరుపుకున్నారు. ఆనందం విద్యార్థులకు మిఠాయిలు ఎస్ ఐ లక్ష్మీకాంతం పంచిపెట్టారు.

# ఏలేశ్వరంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రధాన వైద్యులు డాక్టర్ ఆర్.రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. తొలిత త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలాపించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ మనకు 1945 ఆగస్టు 15 స్వతంత్రం వచ్చిందని ఆ తరువాత రాజ్యాంగాన్ని జనవరి 26 తేదీన ఆమోదించడంతో పూర్తి స్వతంత్రం భారతదేశానికి వచ్చిందన్నారు. స్వతంత్ర సమరయోధులు ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను అధిగమించి రోగులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ సహకారంతో స్థానిక నాయకులు సూచనలతో ఆసుపత్రిని మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ వేడుకలలో గైనిక్ వైద్యులు డాక్టర్ సుప్రియ, దంత వైద్యులు డాక్టర్ రాధాకుమారి, హెడ్ నర్స్ పరిమళ, ల్యాబ్ టెక్నీషియన్ జె. త్రిమూర్తులు, సానిటరీ సూపర్వైజర్ బి. చక్రవర్తి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు, బుగత శ్రీను, రాతి క్రింది సతీష్ ,వాగు బద్రిష్, గొల్లపూడి త్రిమూర్తులు, రాడ్ల బుజ్జిబాబు ,దేవకి హరి కృష్ణ, ముమ్మిడిశెట్టి మణికంఠ చక్రవతి. గోడతా రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే వైసిపి ఆధ్వర్యంలో స్థానిక ఒకటో వార్డులో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. పేకల జాను బత్తిని శ్రీను ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఈ కార్యక్రమంలో




వైసిపి టౌన్ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గొడుగు నాగేంద్ర రాచర్ల రమేష్ ఈపు రాము గొంతు రెడ్డి సతీష్ పట్టా సుబ్బారావు కే శ్రీను బత్తిన రవి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేర్నిపాడు వైసీపీ సర్పంచ్‌కు అవమానం

- గణతంత్ర వేడుకలకు ఆహ్వానం లేదు
- సిబ్బంది నిర్వాకం....సర్పంచ్ ఆగ్రహం
- రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆవేదన

**ప్రజా భూమి ప్రతినిధి-మండపేట**

మండపేట మండలం మెర్నిపాడు సర్పంచ్ గారపాటి సౌజన్య అశోక్ కుమార్ కు అవమానం జరిగింది. పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు కు కనీసం సర్పంచ్ కు ఆహ్వానం పంపలేదు. పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది నిర్వాకం తో ఈ ఘటన చోటుచేసుకుంది. సాధారణం గా మండపేట నియోజకవర్గం లో ఇటువంటి రాజకీయలు ఎన్నడూ లేవు. సర్పంచ్ ల పదవి కాలం కొద్ది నెలల్లో ముగుస్తున్న వేళా వైసీపీ సర్పంచ్ కు చేదు అనుభవం ఎదురు అయింది. ఈ సందర్భంగా సర్పంచ్ గారపాటి సౌజన్య అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆరోపించారు. మెర్నిపాడు సర్పంచ్ హోదాలో తమకు ఇదే చివరి జండా వందన కార్యక్రమం అని పేర్కొన్నారు. పంచాయతీ సచివాలయం సిబ్బంది నుంచి కనీస గౌరవ సమాచారం కూడా అందలేదని ఆరోపించారు. మారింది ప్రభుత్వం మాత్రమేనని రాజ్యాంగం కాదన్నారు. రాజ్యాంగపరంగా ఒక సర్పంచ్ కి ఉండాల్సిన గౌరవాలు ఇవ్వకపోవడం దారుణమని చెప్పారు. సిబ్బంది పంచాయతీ కార్యదర్శి లోపాల వల్ల ఇలా జరిగిందో లేదా కూటమి నాయకుల ప్రోత్సాహం జరిగిందో తెలియదని పేర్కొన్నారు. అవమానించడం జరిగిందని స్పష్టం చేశారు. సర్పంచ్ పదవి అయిపోతుందని తిరిగి



ఎన్నికల తర్వాత వేరే సర్పంచ్ వస్తారు వాళ్లకు చెబుదాంలే అని అనుకుంటున్నారేమోనని పేర్కొన్నారు. ఇటీవల కొత్తగా వచ్చిన సిబ్బంది నుంచి ఏ విషయం తమకు తెలియడం లేదని ఆరోపించారు. కొన్ని డ్రైనేజీలు కల్వర్టు పనులు చేయాల్సి ఉండి అంచనాలు చేయించాలని సుమారు ఒక సంవత్సరం దాటిన ఎవరు స్పందించడం లేదని విమర్శించారు. చివరికి గణతంత్ర దినోత్సవం కు కూడా ఆహ్వానం పంపలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండి పోటీ చేసి ప్రజల మద్దతుతో తిరిగి గెలిచి పంచాయతీకి వస్తే అప్పుడు కూడా ఇలాగే చేస్తారా అంటూ ప్రశ్నించారు. కొత్తగా వచ్చిన పంచాయతీ సెక్రెటరీ కొత్త ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు వచ్చిన తర్వాత వెంటనే స్థానిక ఎస్సీ కాలనీలో ఉన్న కొన్ని డ్రైనేజీలు కల్వర్టు పనులు చేపట్టాలని చెప్పినట్లు తెలిపారు. ఇప్పటికీ వారు ఆ పనులకు సంబంధించిన ఏం చర్యలు తీసుకున్నారో వివరించాలని డిమాండ్ చేశారు. తమకు జరిగిన అవమానం గురించి తెలియజేస్తున్నానని ఎందుకంటే పంచాయతీ సిబ్బంది చేస్తున్న పనులు తాము గమనించటం లేదని అనుకునే అవకాశం ఉందని అందుకే వెల్లడి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ అవమానాలు అన్నిటికి త్వరలో గట్టి సమాధానం చెప్పే అవకాశం వస్తుందని అప్పుడు అన్ని విషయాలు మాట్లాడతానని స్పష్టం చేశారు.

## పాఠశాల బయట గణతంత్ర దినోత్సవ వేడుకలు

-రామవరం పాడు గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

భారతదేశ వ్యాప్తంగా జనవరి 26 రోజున గణతంత్ర దినోత్సవ వేడుకలను, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల ఆవరణలో, భారత ప్రజలు అత్యంతగా ఘనంగా జరుపుకుంటారు, దీనికి భిన్నంగా మండలంలోని రామవరం పాడు గ్రామంలోని పాఠశాల గేటు తాళం వేయడంతో ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది, గ్రామస్తులతో కలిసి సోమవారం గణతంత్ర దినోత్సవంను గెటు ముందు జరుపుకున్నారు. గతంలో కూడా ఇదే విధంగా రామవరం పాడు గ్రామంలో ఉన్న పాఠశాల స్థల దాత పాఠశాల గెటు కి తాళాలు వేయడంతో రోడ్డు పక్కన చెట్టు కింద ఉపాధ్యాయులు పాఠాలు చెప్పిన పరిస్థితులు కూడా చోటు చేసుకున్నాయని సమాచారం. పాఠశాల బయట గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్న వారిలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీను, అంగన్వాడీ టీచర్ అరుణ, ఆయా కుంజ సరిత, గ్రామస్తులు కుంజ నాగేశ్వరరావు, కుంజ ముతయ్య, సరియం కృష్ణ, కుంజ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ జిల్లా సమాచార అధికారి మరియు స్టాఫ్ కి అవార్డులు ప్రధానం చేసిన కలెక్టర్ అర్. మహేష్ కుమార్





**ప్రజాభూమి ప్రతినిధి -అమలాపురం**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం కలెక్టరేట్?లో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ చేతుల మీదుగా సమాచారశాఖ అధికారి సి.హెచ్. శ్రీనివాస్‌కు, సోషల్ మీడియా పి.ఆర్. పైడిపర్తి శివసాయికుమార్‌కు అవార్డులు ప్రదానం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అవార్డు గ్రహీతలను అభినందిస్తూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

### మొదటి సారిగా ఉత్తమ అవార్డు పొందిన

## చింతూరు ఇద్దరు మండల ఎంఈఓలు



**ప్రజాభూమి ప్రతినిధి-చింతూరు**

కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లా (రంపచోడవరం)లోని చింతూరు మండలంలో పనిచేస్తున్న మండల విద్యాశాఖ అధికారులు మొదటి సారిగా అవార్డు పొందారు. చింతూరు మండలంలో పనిచేస్తున్న వివి లక్ష్మీనారాయణ, జి వెంకటేశ్వర్లు, ఇద్దరికీ ఒకేసారి రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ మండల విద్యాశాఖ అధికారి అవార్డు రావడం విశేషం, ఇప్పటి వరకు ఏ మండలంలో ఈ విధమైన అవార్డ్స్ అందుకోలేదు. మొదటిసారిగా చింతూరు మండలంలోని ఇద్దరు ఎంఈఓ లను ఉత్తమ ఎంఈఓ గా ఎంపిక చేయడం విశేషం. ఇద్దరు మండల విద్యాశాఖ అధికారులకు ఉత్తమ అవార్డులు పొందటం పట్ల విద్యాశాఖ ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఎంఈఓ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విషయమై ఎంఈఓలతో మాట్లాడగా ఈ అవార్డు స్ఫూర్తిగా తీసుకొని మండలాన్ని ఇంకా ముందుకు తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తామని తెలిపారు.

## మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**



రావులపాలెం - 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ సుబ్రమణ్యం అధ్యక్షతన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం అంటే ప్రజల పాలనకు ప్రతీక అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగమని, దాని వల్లే ప్రజలకు హక్కులు, స్వేచ్ఛ లభించాయని తెలిపారు. దేశ రక్షణలో సైనికులు కీలక పాత్ర పోషిస్తే, రైతులు దేశానికి వెన్నుముక లాంటివారని పేర్కొని వారిని ఎల్లప్పుడూ గౌరవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ జేజిబాబు, డిప్యూటీ ఎంపిడిఓ అమర్‌నాథ్‌తో పాటు కార్యాలయ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ జి.సూర్యనారాయణ కి ఉత్తమ ఏ.ఈ అవార్డు

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**



77 వ గణతంత్ర దినోత్సవం లో ఉత్తమ విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ ఏఈగా గోదావరి సూర్యనారాయణ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏలేశ్వరం పట్టణం లోని పలువురు ప్రముఖులు కూటమి వివిధ రాజకీయ నాయకులు కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలతో కూడిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజాభూమి

## అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 27 జనవరి 2025

# అండమాన్ సెల్యులార్ జైలు సందర్శించడం గొప్ప అనుభూతినిచ్చింది: ఎంపీ అంబిక

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అండమాన్ సెల్యులార్ జైలు సందర్శించడం ఒక భావోద్వేగం మాత్రమే కాదు భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్య పోరాటం చేసిన అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు ప్రాణాలను సైతం పణంగా పెట్టి వీర మరణం పొంది భారతీయుల మాన ప్రాణాలను కాపాడిన గొప్ప చరిత్ర కలిగిన ప్రాంతం అండమాన్ సెల్యులార్ జైలు ని సోమవారం సందర్శించి, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని అమరులైన గొప్ప దేశభక్తులకు నివాళులు అర్పించే అవకాశం లభించడం అదృష్టం అని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. కాలాపానీ అంటే విషపు నీరని, బ్రిటీష్ ప్రభుత్వం ఇక్కడికి తరలించిన స్వాతంత్ర్య సమరయోధులు సజీవంగా తిరిగి వెళ్లడం ఉండదని, అందుకే ఈ ప్రాంతపు నీటిని అప్పట్లో విషపు నీరని పిలుస్తారన్నారు. జైలు గదులను జైలు గోడలను చూస్తే అమర వీరుల త్యాగాలకు మూగ సాక్షులుగా కనిపిస్తాయి అన్నారు. స్వతంత్ర సమరయోధుడు వీర సావర్కర్ ధైర్య సాహసాలు, ఇంక్విలాబ్ జిందాబాద్, భారత్ మాతకి జై ఉద్యమ నినాదాలు ఇప్పటికీ ఆ జైలు ప్రాంగణంలో





మారుమ్రోగుతూ ఉంటాయి. భారత ప్రభుత్వం ఈ సెల్యులార్ జైలును స్వాతంత్ర్య పోరాటానికి గుర్తుగా స్మారక చిహ్నంగా మార్చి సందర్శకులకు అనుమతి ఇచ్చిందన్నారు. ప్రతి రోజు సాయంకాలం లేజర్ షో ద్వారా జైలు చరిత్రను, బ్రిటిష్ వారి నిరంకుశ పాలనను జైలు శిక్షను అనుభవించిన స్వతంత్ర సమరయోధుల కష్టాలను, బాధలను, పోరాట పటిమను, వారు మరణిస్తూ దేశాన్ని బ్రతికించిన త్యాగాలను కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శిస్తున్నారన్నారు. జైలు ప్రాంగణం నుండి బయటకు వస్తున్న సమయంలో తెలియని ఒక భావోద్వేగానికి లోనయ్యానన్నారు. అవకాశం ఉంటే ప్రతి భారతీయుడు ఒకసారైనా సందర్శించాల్సిన ప్రాంగణంగా భావిస్తున్నానన్నారు. ఎంతో మంది స్వతంత్ర యోధులకు స్ఫూర్తిగా నిలిచిన వీర సావర్కర్ త్యాగాలకు గుర్తుగా ప్రధాని నరేంద్ర మోదీ ఇక్కడి అంతర్జాతీయ విమానాశ్రయానికి వీర సావర్కర్ పేరు పెట్టడం ఒక గొప్ప గౌరవంగా భావిస్తున్నానన్నారు. మన సరిహద్దులకు దూరంగా ఎక్కడో విసిరివేసినట్టుగా ఉన్న అండమాన్ దీవుల్లో నివసించే తెలుగు, తమిళ, బెంగాలీ ప్రజలు మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ మన దేశభక్తిని ప్రపంచానికి చాటుతున్నారన్నారు. ఇక్కడి ప్రజలు శాంతికాముకులు, పర్యాటకులను తమ కుటుంబ సభ్యులుగా భావించే వారి జీవన విధానం ఎంతో గొప్పదన్నారు. రిపబ్లిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోర్ట్ బ్లెయిర్ శ్రీ విజయపురంలో జరిగిన వేడుకల్లో స్వర్గీయ నందమూరి తారక రామారావు నటించిన మేజర్ చంద్రకాంత్ చిత్రంలోని పుణ్యభూమి నా దేశం నమో నమామి పాటను ప్రదర్శించడం విశేషం అని అన్నారు. ఆ సమయంలో నేను అక్కడే ఉండటం ఆనందాన్ని కలిగించిందన్నారు. సంతోషం, ఆనందం, భావోద్వేగాలతో కూడిన మూడు రోజుల అండమాన్ పర్యటన జీవితకాలం గుర్తుండిపోయే విధంగా జరిగిందని ఎంపి అంబిక లక్ష్మీనారాయణ అన్నారు.

## కాకతీయ విద్యానికేతన్ నందు ఘనంగా గణతంత్రదినోత్సవ వేడుకలు

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ హై స్కూల్ లో 77వ గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా రాజ్యాంగ నిర్మాత అయిన డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. పాఠశాల ఫౌండర్ శెట్టిపి రామిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి నిర్మలాదేవి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జనవరి 26 వ తేదిన గణతంత్రదినోత్సవం జరుపుకుంటామని, 1950 జనవరి 26 వ తేదిన రాజ్యాంగం అమలులోకి వచ్చినందున గణతంత్రదినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మరియు మన గొప్ప నాయకుల దార్శనికలను గుర్తు చేస్తుందని వివరించారు. విద్యార్థులందరూ ఎల్లప్పుడు ఐక్యత, సమానత్వం, మన దేశం పట్ల గౌరవం అనే విలువలను అనుసరించాలని డైరెక్టర్ శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి వివరించారు. విద్యార్థిని విద్యార్థులు దేశభక్తి గీతాలతో నృత్యాలతో అలరించారు. ఉపాధ్యాయులు తమ ఉపన్యాసాలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ శెట్టిపి రామిరెడ్డి, కరస్పాండెంట్ శ్రీమతి నిర్మలాదేవి, డైరెక్టర్లు శెట్టిపి సూర్యప్రకాష్ రెడ్డి, శెట్టిపి పద్మ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## కలెక్టరేట్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### -జాతీయ పతాకావిష్కరణ చేసిన ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం కలెక్టరేట్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్



జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలావన చేశారు. అనంతరం పోలీసులు నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తదనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఎ.మాలోల, కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్ లు వసంతలత, రియాజుద్దీన్, యుగేశ్వరి దేవి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి, ఎన్ పి కుంట


మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ దేవేంద్ర నాయక్ ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో పార్థసారథి ఎంపీపీ ఈటె రాము వ్యవసాయ అధికారి కార్యాలయం నందు వ్యవసాయాధికారి లోకేశ్వర్ రెడ్డి బీసీ బాలుర వసతి గృహం నందు వార్డెన్ పెద్దన్న ప్రభుత్వ ఆసుపత్రి నందు డాక్టర్ ఆనంద వర్ధన్ , డాక్టర్ బాలాజీ నాయక్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గణతంత్ర దినోత్సవం గురించి ప్రసంగించారు

## ఉత్తమ మున్సిపల్ కమిషనర్ గా మల్లికార్జున

### -అభినందించిన మున్సిపల్ ఉద్యోగులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కొత్త అవార్డు అందుకున్నారు. హిందూపురం మున్సిపల్ కమిషనర్ గా ఆయన చేసిన సేవలను గుర్తించిన జిల్లా యంత్రాంగం అవార్డుకు ఎంపిక చేయగా సోమవారం పుట్టపర్తిలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ శ్యాంప్రసాద్ నుండి మల్లికార్జున అవార్డు అందుకున్నారు. హిందూపురం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులతోపాటు సంక్షేమ పథకాలను అర్హులకు అందించడంలోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుండడంతో ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని, అయితే ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో పాలకవర్గం, ప్రజల మద్దతుతో హిందూపురం పట్టణాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కాగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కు ఉత్తమ అవార్డు రావడం పట్ల వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు -ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ, పరిసర ప్రాంతాల్లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు రాజకీయ పార్టీల నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. హిందూపురం పట్టణంలోని న్యాయస్థాన ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్యతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకు ముందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వన్నేరువప్ప ఆధ్వర్యంలో జాతీయ నేతల చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతీయ గీతాన్ని ఆలపించి భారత మాతకు జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆయా న్యాయస్థానాల సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు. కాగా స్థానిక సరస్వతి విద్యా మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి కంపల్లి శైలజ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ విశిష్టతను తెలియజేశారు. పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో జరిగిన వేడుకల్లో పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గణతంత్ర దినోత్సవ విశిష్టత గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నందకుమార్, ఏ విజయేంద్ర, ఏహెచ్ఎంలు షేక్ అబ్దుల్ రజాక్, సతీష్ కుమార్, శశికళ తదితరులు పాల్గొన్నారు. కాగా





సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్స్, ఇతర ఓ భాస్కర్ హెచ్ఎం గాయత్రి, సూపరిటెండెంట్ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ హాజరు కాగా మున్సిపల్ కమిషనర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది సమక్షంలో జాతీయ జెండాను ఎగురవేశారు. దీనికి తోడు ప్రభుత్వాసుపత్రి, రెవెన్యూ కార్యాలయం, డీఎస్పీ కార్యాలయం, పోలీస్ స్టేషన్లు, ఉపఖజానా, సబ్ రిజిస్టర్ తదితర కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. పాలు పాఠశాలల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ నేతల వేషధారణ విశేషంగా ఆకట్టుకున్నాయి.

# రైల్వే స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

### పాఠశాలకు 160 బెంచీలును అందజేసిన 36వ వార్డు ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి





ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణం కొత్తపేటలో గల ఎస్ పి సి ఎస్ ప్రభుత్వ బాలుర పాఠశాల (రైల్వే స్కూల్) నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ 36వ వార్డు ఇన్చార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి పాల్గొన్నారు. పాఠశాల ఆవరణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ గీతం పాడారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ.. భారతదేశంనికి 1947 ఆగస్టు 15న స్వతంత్రం లభించింది. అలాగే 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చింది కాబట్టి ఏటా అదే రోజున గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. అనంతరం రైల్వే స్కూల్లో చదువుకున్న పదవ తరగతి కి 91-92 చెందిన బ్యాచ్ కోటిరెడ్డి రాజారెడ్డి, రంగం బాల, పి.లక్ష్మీనారాయణ 88, 89, 90, 91, 98 బ్యాచ్ లకు చెందిన షాషావలి సత్యనారాయణ పూజారి లచ్చి, వి ఆర్ సిల్క్, గట్టు సిల్క్స్, రూపా రాజా, యువర్స్ ఫౌండేషన్ సభ్యులు అందరు కలిసి పాఠశాలకు 160 స్కూల్ బెంచ్ లను ప్రిన్సిపాల్ కు అందజేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలకు విద్యార్థుల కోసం బెంచీలను అందజేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం స్కూల్ నందు పని చేస్తున్న స్వీపర్స్ కి, వాచ్ మెన్ లను కోటిరెడ్డి రాజారెడ్డి ఘనంగా సన్మానించి వారికీ దుస్తులు పంపిణి చేశారు.

## పుట్లూరు మండల కేంద్రంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి, పుట్లూరు.

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో పుట్లూరు మండల కేంద్రంలో 77వ, గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయడం జరిగినది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి డి, పెద్దయ్య మాట్లాడుతూ భారత ప్రజలమైన మనము మనదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్య వ్యవస్థగా నిర్మించుకునేందుకు పవిత్ర దీక్షతో తీర్మానించి మన దేశ పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాల్ని ఆలోచన భావ ప్రకటన మత విశ్వాస ఆరాధన స్వేచ్ఛను హోదాల్లోనూ, అవకాశాల్లోనూ సమానత్వం సాధించుకునేందుకు, వ్యక్తిగత గౌరవాన్ని, జాతి ఐక్యత, సమగ్రతను కల్పించే సాభ్రాతృత్వా న్ని పెంపొందించాలని మన రాజ్యాంగ నిర్ణయాల సభలో 1949 నవంబర్ 26వ తేదీన ఈ రాజ్యాంగ స్వీకరించి, శాసనీకరించి, ఆమోదించి మనకు మనము సమర్పించుకున్నాము. భారత పౌరులమైన మేము భారత రాజ్యాంగ పీఠిక ప్రకటించిన ఆశయాలను బద్ధులమై ఉంటామని, భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్య వ్యవస్థగా నిర్మించుకునేందుకు పూనిక వహిస్తున్నామని, దేశ ప్రజలందరికీ సామాజిక,ఆర్థిక, రాజకీయ న్యాయం ద్వారా సమాన అవకాశాలు పొందేలా కృషి చేస్తామని... కుల,మత, భాషా పరమైన విద్వేషాలకు లోను కాకుండా సోదరా భావం పెంచుకొని దేశ సమైక్యత కు దోహద చేస్తామని.. రాజ్యాంగ పీఠిక ప్రస్తావించిన లక్ష్యాల సాధనకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి పెద్దిరాజు, చేతి వృత్తిదారుల మండల అధ్యక్షులు, ఓబుల్ పతి, దేవరాజు, చింతకుంట నారాయణ, రాజు, పుట్లూరు నారాయణ, ఓబులేసు, మడుగు పల్లి రామాంజనేయులు, మీసాల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జిఎస్టి అధికారిగా జ్ఞానానంద రెడ్డి

ప్రజాభూమి ,ఎన్ పి కుంట



ఉత్తమ జీఎస్టీ అధికారిగా జ్ఞానానంద రెడ్డి గణతంత్ర దినోత్సవం నాడు కడప కలెక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు పన్నుల ఆడిట్, వసూళ్లలో ఉత్తమ పనితీరు కనపరిచినందుకు ఆయనను అభినందిస్తూ ప్రశంసా పత్రం ఇచ్చారు ఆయన ప్రొద్దుటూరు, పులివెందుల స్టేట్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్నారు ఈయన ఎన్ పి కుంట మండలం మరికొమ్మదిన్నె గ్రామానికి చెందిన కీర్తిశేషులు రిటైర్డ్ విఆర్ఓ దానం రెడ్డి పెద్దిరెడ్డి కుమారుడు కావడంతో కుటుంబ సభ్యులు, మండల వాసులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు

## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

### గణతంత్ర దినోత్సవ వేడుకలు-జాతీయపతాకావిష్కరణ చేసిన హరీష్ బాబు

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా దేశం గణతంత్ర రాజ్యంగా అవతరించిందని, అదే రోజు గణతంత్ర దినోత్సవంగా మనం ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజలే పాలకులను ఎన్నుకునే ప్రజాస్వామ్య వ్యవస్థకు భారత రాజ్యాంగమే పునాదని, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సోదరభావం వంటి విలువలు రాజ్యాంగం ద్వారా మనకు లభించాయని పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైనదిగా గుర్తింపు పొందిందని,దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన స్వేచ్ఛా సమరయోధుల ఆశయాలను నెరవేర్చుకోవాలంటే ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను కాపాడుతూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం ప్రతి ఒక్కరిలో రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచి, దేశాభివృద్ధికి బాధ్యతాయుతంగా పనిచేయాలనే స్ఫూర్తిని కలిగిస్తుందని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

## ● ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు ● స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్న అధికార యంత్రాంగం

ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం, తహశీల్దార్ ఎంపీడీవో, డీఎస్పీ, పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయంతో పాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కళాశాల, పాఠశాల లో 77వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించి స్వతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుకల సందర్భం గా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫిజ్ లు, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ లు జాతీయ జెండాను ఆవిష్కరించి జనగణమన గీతాన్ని ఆలపించారు. ముందుగా జాతిపిత గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వేచ్ఛ కోసం త్యాగం చేసిన మహానుభావులు ఎందరో స్వతంత్ర దేశం కోసం ఆత్మ బలిదానాలు చేసిన మహనీయులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు.



**డీఎస్పీ కార్యాలయంలో**

77వ గణతంత్ర వేడుకలను సందర్భంగా డి. ఎస్. పి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు డి. ఎస్. పి మురళి నాయక్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. సందర్భంగా 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించిన తర్వాత జనవరి 26 గణతంత్ర వేడుకలను జరుపుకుంటామన్నారు. స్వాతంత్రానికి కృషిచేసిన ఎందరో మహానుభావులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పులివెందుల డివిజన్లోని సిఐలు ఎస్ఐలు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.





**పోలీస్ స్టేషన్ లో**

పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ లో 77 వ గణతంత్ర వేడుకలు సందర్భంగా అర్బన్ సీఐ సీతారామిరెడ్డి, ఎస్సై తిమోతి లు సిబ్బందితో కలిసి వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఎంతోమంది స్వాతంత్ర పోరాటంలో పోరాడి ప్రాణ త్యాగం చేసి మనకు స్వాతంత్రం రావడానికి కృషి చేశారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ కార్యాలయంలో**

పట్టణంలోని ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సుభాన్ ఎలక్ట్రికల్ వర్కర్లతో కలిసి జాతీయ జెండాను ఎగరేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

# ఘనంగా శ్రీ చైతన్య హైస్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - పాఠశాల చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్ లో భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశానికి ఒక దిశానిర్దేశక దీపంలాంటిదని, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ప్రతి విద్యార్థి రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ప్రవర్తనతో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. దేశ సమగ్ర అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, నేటి విద్యార్థులే రేపటి నాయకులని అన్నారు. అనంతరం పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ గణతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాదు.. బాధ్యతలు కూడా, దేశాభివృద్ధిలో మన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయి అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించగా, దేశభక్తి నృత్యాలు, ప్రసంగాలు, దేశ ఐక్యతను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలు జాతీయ భావాన్ని రేకెత్తించడమే కాకుండా, ప్రేక్షకుల నుంచి విశేషమైన ప్రశంసలను అందుకున్నాయి. అనంతరం విద్యలో, క్రమశిక్షణ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు దేశభక్తి, త్యాగబుద్ధి, సమాజ సేవపై ప్రేరణాత్మక సందేశాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరించిన వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల



పులివెందుల పట్టణంలోని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, దేరంగుల చంద్రమౌళి, లు హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అన్నారు. ఇందులో 12 షెడ్యూళ్లు,25 విభాగాలు,448 అధికరణలు ఉంటాయన్నారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం,లౌకికవాదం, సామ్యవాదం,గణతంత్ర రాజ్యం అనబడే నాలుగు స్తంభాల మీద,న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనబడే నాలుగు దూలాల మీద నిర్మించబడింది అన్నారు.2 సంవత్సరాల 11 నెలల18 రోజులు పట్టింది.పాకిస్తాన్ లో రాజ్యాంగం ఇప్పటికి ఆరుసార్లు రద్దయిందని, అలాగే శ్రీలంకలో మూడుసార్లు,నేపాల్ లో మూడుసార్లు రద్దు అయిందని అన్నారు.దేశాల సగటు రాజ్యాంగం కాలపరిమితి 15 సంవత్సరాలు కాగా భారతదేశంలో 77 సంవత్సరాలు అయినా భారత రాజ్యాంగం అమలులో ఉండడం ప్రతి భారతీయునికి గర్వకారణం అన్నారు.దీనిని రక్షించుకోవడం ప్రతి భారత పౌరుని బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ రసూల్, వెంకటసుబ్బయ్య, కనక చెన్నూరు కార్తీక్, రవికుమార్, జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య, శ్రీరాములు, తదితరు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అతికారి వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



వెంకటయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

ప్రజాభూమి, సిద్ధవటం

సీనియర్ జనసేన నాయకులు అతికారి వెంకటయ్య మరణం జనసేన పార్టీకి తీరనిలోటని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మండల కేంద్రమైన సిద్ధవటం దిగువపేట ఆకులవీధిలోని ఆయన స్వగృహంలో సోమవారం జనసేన సీనియర్ నాయకులు అతికారి వెంకటయ్య మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ పూలమాల వేసి సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలకు పైబడి కృషి, పట్టుదలతో ధైర్యవంతుడిగా రాజకీయ పరంగా తనదైన శైలిలో మంచి నాయకునిగా గుర్తింపు పొందారన్నారు. పేద ప్రజల కష్టాలు తీర్చే నేతగా అతికారి చెరగని ముద్ర వేసుకున్నారు. ఆయన అకాల మరణం బాధాకరమైన విషయమన్నారు. ఆయన మన ముందు భౌతికంగా లేనప్పటికీ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన సోదరుడు అతికారి కృష్ణ, కుమారుడు అతికారి దినేష్ లు కృషి చేస్తారన్నారు. రాయలసీమ ప్రాంతంలో ప్రముఖ వ్యాపారవేత్తగా, రాజకీయ నాయకుడిగా అంచలంచలుగా ఎదిగి అందరి ఆధరాభిమానాలు చూరగున్నారని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. వీరి కుటుంబానికి అన్నివిధాలా జనసేన పార్టీ అండగా వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ, జనసేన రాజంపేట అసెంబ్లీ సమన్వయకర్త అతికారి దినేష్, అతికారి వెంకటయ్య సోదరులు అతికారి వెంకట సుబ్బయ్య, కడప జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య, జి.వి రమణ, టీడీపీ సీనియర్ నాయకులు పుత్తా రామచంద్రయ్య, చలపాటి చంద్ర, దేరంగుల శ్రీకాంత్, మాద జయక్రిష్ణ, బాబీ, జగన్, అబ్బిగారి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సమృద్ధ భారత్ ను తీర్చిదిద్దడమే లక్ష్యం కావాలి

## - కరస్పాండెంట్ బిఎస్. రమణా రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె




స్వయం సమృద్ధ భారతదేశాన్ని తీర్చిదిద్దడమే మనందరి లక్ష్యం కావాలని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బిఎస్. రమణారెడ్డి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక పట్టణంలోని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వదేశీ ఉత్పత్తులను, పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా విదేశాలపై ఆధారపడని స్వయం సమృద్ధ భారతదేశాన్ని తయారు చేసుకోవడం మనందరి లక్ష్యం కావాలని అన్నారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా మనకు సంపూర్ణ స్వాతంత్ర్యం లభించిందని, మనందరం సమిష్టిగా కృషి చేసి మన దేశాన్ని ప్రపంచంలో అగ్రరాజ్యంగాహా నిలబెట్టాలని ఆయన ఉద్బోధించారు. పిల్లలు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని అందుకు అనుగుణంగా శ్రమించి, దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా తయారు కావాలని ఆయన ఆకాంక్షించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఆటల పోటీలలోను, అకాడమిక్ రంగంలోనూ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు - టీబీపీ హెచ్ఎల్సీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



దేశ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కాపాడాలని, బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందడమే నిజమైన గణతంత్ర మని తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ బోర్డు చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకుని పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి కూటమి నాయకులు మాట్లాడు తూ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ విరాజిల్ల డానికి మన రాజ్యాంగమే మూలస్తంభమని కొనియాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా, పారదర్శకమైన పాలనను అందిస్తోందని తెలిపారు. ఈ వేడుకల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జాతీయ గీతాలాపన అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ మిఠాయిలు పంపిణీ చేశారు.

# నేడు జరగబోయేఉచిత గుండె, కంటి ,దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## -దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు, డాక్టర్ కోలా



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని సి.ఎస్.ఐ. చర్చి గ్రౌండ్ లో జనవరి 27వ తేదీ మంగళవారం నిర్వహించే ఉచిత గుండె, కంటి ,దంత, వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల ని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు, మదర్ తెరిసా హ్యూమానిటీ అవార్డు గ్రహీత, కేపీ ఫౌండేషన్, యూ.సి.పి.ఐ.సి చైర్మన్ డాక్టర్ కోలాప్రసాద్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ 27వ తేదీ మంగళవారం నిర్వహించే ఈ ఉచిత శిబిరం కులాలకు, మతాలకు, అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని, గుండె, కంటి, దంత వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. గుండెలో నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలుగుట, చేతిలో బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపులు రావడం, చెమటలు పట్టడం వంటి సమస్యలకు ఉచితంగా చూడడంజరుగుతుందన్నారు. 27వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటలవరకుఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఉచిత శిబిరంలో జి ఆర్ బి ఎస్, బిపి, ఈసీజీ, టుడి ఏకో, చేయనున్నారు. అలాగే అవసరమైతే ఆపరేషన్ కూడా ఉచితంగా చేయించడం జరుగుతుందన్నా రు.ఈ కార్యక్రమాన్ని యుసిపిఐసి యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# గణతంత్ర దినోత్సవం రోజున కోర్ట్ సిబ్బంది రక్తదానం

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణం లోని జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ సిబ్బంది 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భం గా సోమవారం కోర్ట్ సూపరింటెండెంట్ రాఘవేంద్ర ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రక్తనిధి లో రక్తదానం చేశారు.స్వాతంత్ర్య సమరయోధులు దేశభక్తి స్ఫూర్తితో కోర్ట్ సిబ్బంది రక్తదానం చేయడం అభినందనీయం అని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

# దుద్దె వెంకటసుబ్బయ్య నేత్రదానం ఇద్దరు అంధుల కు చూపు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్ లోని దుద్దె వెంకటసుబ్బయ్య (90 సంవత్సరాలు) మరణించ డంతో ఆయన కుమారుడు పుల్లయ్య,కుమార్తె అంజనాదేవి,కోడలు కుమారి,అల్లుడు మధుసూద న్,మనవళ్లు మణికంఠ,భరత్, మనవరాళ్లు నాగ మంజుల, శ్రీవల్లి లు నేత్రధానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో అనంతపురం చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డి వై కుళ్లాయప్ప నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ రాఘవేంద్ర తో కలిసి మృతురాలి ఇంటి వద్ద పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబా ద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్టు రాజు తెలిపారు.ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు నేత్రదానం పై ప్రతి కుటుంబం అవగాహన కలిగి 9966509364 కి సంప్రదించాలని ఆయన కోరారు.నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి,పులివెందుల

లయోలా డిగ్రీ కళాశాల సబ్ స్టేషన్ లో మెయింటెన్స్ వర్క్ ఉన్నందున మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని రూరల్ ఏఈ రమేష్ తెలియజేశారు. డిగ్రీ కాలేజి సబ్ స్టేషన్ లో మెయిన్టెనెన్స్ వర్క్ ఉన్న సందర్భంగా బొగ్గుడు పల్లి ,బసిరెడ్డిపల్లి గ్రామాలకు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉదయం 9 గం నుండి మధ్యాహ్నం 12 గం వరకు అంతరాయం కలగనుందని,కావున వినియోగదా రులు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# విశ్వబ్రాహ్మణుల ఐక్యతే లక్ష్యం

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల నియోజకవర్గ పరిధిలోని లింగాల మండలంలో విశ్వకర్మ విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణుల ఐక్యత సంక్షేమం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంఘం ఉపాధ్య క్షుడు మద్దిలేటి ఆచారి ప్రధాన కార్యదర్శి మహేష్ ఆచారి లు అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణుల సమస్యలను అగమధ్యంతోనే పరిష్కరించుకుందాం అన్నారు సంఘం తరఫున చేసే సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని ఉద్దేశంతో సంఘం సభ్యత్వం నమోదు చేపట్టిందన్నారు. విశ్వబ్రాహ్మణ కుటుంబాలను ప్రత్యక్షంగా కలుసుకొని సంఘం లక్ష్యాలు భవిష్యత్తు కార్యక్రమం గురించి సభ్యత నమోదు కార్యక్రమంలో వివరించడం జరుగుతుందన్నారు. విశ్వబ్రాహ్మణులందరూ ఐక్యంగా ఉంటేనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు మన సంప్రదాయాలు వృత్తులు సంస్కృతిని కాపాడు కుంటూ యువత విద్యా ఉపాధి రంగాల్లో ముందుకు వెళ్లాలన్నారు కార్యక్రమంలో సంఘం పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# దేశం కోసం నాయకులు చేసిన త్యాగాలు మరువలేనివి

## అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించిన దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్

ప్రజాభూమి,పులివెందుల



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పులివెందుల పట్టణంలోని పాత ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ గీతాన్ని ఆలపించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి అన్నారు. మహనీయుల త్యాగాలను ఈనాటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని దేశం ప్రగతి కోసం ముందడుగు వేయాలని ఆయన అన్నారు.

# మాధవరం-1లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

ప్రజాభూమి, సిద్ధవటం



మండలంలోని మాధవరం-1 గ్రామంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మన ఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్, రాజంపేట టిడిపి పార్లమెంటు తెలుగు యువత పుత్తా సుధీర్ లు మాధవరం బస్టాండు కూడలిలో జాతీయ జెండాను ఎగరవేసి జండా వందనం చేసి జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ వారి బానిస చెర నుండి భారతదేశం పూర్తి స్వాతంత్ర్యం పొందిన కారణంగా రిపబ్లిక్ డే అవతరించిందన్నారు. స్వాతంత్రోద్యమంలో ఎందరో వీరుల త్యాగాలను వారి ఆశయాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేరువ జయరామయ్య, పాలూరు మల్లికార్జున, వెంకట నరసయ్య, యల్లారెడ్డి, చందు, వెంకటసుబ్బయ్య, రాము, నారాయణ, ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## తిరుపతి, చిత్తూరు 8

మంగళవారం 27 జనవరి 2025


## గణతంత్ర విలువలను కాపాడుకోవడమే నిజమైన దేశభక్తి

### -జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు



ప్రజాభూమి ప్రతినిధి -- తిరుపతి కలెక్టరేట్: సోమవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో 77 వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు తో కలిసి జెండావిష్కరణ చేసిన జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి దిశానిర్దేశక దీపమని, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనే విలువలే గణతంత్ర భారతానికి పునాదులన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు మాట్లాడుతూ కలెక్టరేట్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి, విద్యార్థిని విద్యార్థులకు అందరికీ భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పెషల్ కలెక్టర్లు, సుధారాణి, రోజ్ మాండ్, జిల్లా అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేట అర్బన్ పోలీస్ స్టేషన్ లొ ఏసీబి దాడులు

### సీఐ బాబీ, హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్ రాజు పై కేసు నమోదు



ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట తిరుపతి జిల్లా నాయుడుపేటలోని శ్రీనివాస వైన్స్ దగ్గర ఆదివారం సాయంత్రం 30 వేల రూపాయలు మామూలు తీసుకుంటున్న హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్ రాజును ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ అధికారులు చెప్పిన వివరాల ప్రకారం షాప్ ఓనర్ సత్యనారాయణ రెడ్డి షాపును సమయపాలన పాటించటం లేదు అని పోలీస్ స్టేషన్ లొ కంప్లైంట్ నమోదు చేయబడింది. అందుకు ప్రతిగా మాములు ఇస్తే ఎటువంటి చర్యలు తీసుకోమని పోలీసులు తెలియజేసేరని ఆ మాములు ఇచ్చుటకు అంగీకరించని ఓనర్ ఏసీబీ అధికారులు సంప్రదించటం జరిగింది. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్ రాజును నాయుడుపేట పట్టణ పోలీస్ స్టేషనుకు తరలించి విచారించారు. విచారణ అనంతరం పట్టణ సీఐబాబీ, హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్ రాజుల పై ఏసీబీ ఏఎస్పి విమల కుమారి, డిఎస్పి ప్రసాద్ రెడ్డి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు...

## వాకాడు ఉత్తమ తహసిల్దారుగా సయ్యద్ ఇక్బాల్



ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలంలో కృషి పట్టుదల క్రమ శిక్షణ మారుపేరైన వాకాడు తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. రిపబ్లిక్ డే దినోత్సవ సందర్భంగా తహసిల్దార్ కు ఓటర్ కార్యక్రమమును అనతికారంలో దిగ్విజయంగా చేసిన మండలంలోని పూర్తి స్థాయిలో చేసినందుకు గుర్తింపుకుగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదగా అవార్డు అందుకున్నందుకు మండల వివిధ శాఖల అధికారులు టిడిపి, వైకాపా బిజెపి, జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు, మండలంలోని ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం ముందంజలో ఉండి ప్రజలకు అందించడంలో ప్రభుత్వ గుర్తించి అవార్డు అందుకున్న అభినందనలు హర్షం వ్యక్తం చేశారు..

## భారత రాజ్యాంగం దేశ ప్రజలకు వరం

### -కోట ఎస్సై పవన్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి - కోట

భారత రాజ్యాంగం దేశ ప్రజలకు ఒక వరమని కోట ఎస్సై పవన్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కోట పోలీస్ స్టేషన్లో ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో..గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం వివిధ దేశనాయకుల వేషధారణలో వచ్చిన అంగన్వాడి చిన్నారులకు స్వీట్లు చాక్లెట్లు పంచి ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోట ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ..భారత దేశంలో గణతంత్ర దినోత్సవము మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 జనవరి 26 దినానికి గౌరవంగా జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు. ఈ రోజున బ్రిటీషు కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దయి, భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద,లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పాటయిందని గుర్తు చేశారు. దేశ స్వాతంత్రం కోసం గాంధీజీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి ఎంతో మంది త్యాగమూర్తులు పోరాడారని కొనియాడారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంతో పాటూ యావత్ ప్రపంచం గర్వించే విధంగా 1950 జనవరి 26న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం వల్లనే దేశంలో ప్రస్తుతం చట్టాలు నడుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట పోలీస్ స్టేషన్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, చిన్నారులు, పాల్గొన్నారు...

## నెరబైలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో డాక్టర్ సుమంత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజాభూమిప్రతినిధి:యర్రావారిపాలెం. సోమవారం నెరబైలు పి హెచ్ సి ఆవరణలో 77 వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా పి హెచ్ సి పరిదిలోని సిబ్బంది తో కలిసి డాక్టర్ సుమంత్ జెండా విష్కరణచేసారు. . ఈ సందర్భంగా డాక్టర్ సుమంత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి దిశానిర్దేశక దీపమని, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనే విలువలే గణతంత్ర భారతానికి పునాదులన్నారు. సిబ్బంది అందరికీ భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- తిరుపతి పరేడ్‌లో తొలిసారి శ్రీసిటీ శకటం
- సత్యవేడు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ.వి.నాగరాజు



ప్రజాభూమి ప్రతినిధి -- సత్యవేడు: శ్రీసిటీలో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. బిజినెస్ సెంటర్ వద్ద గౌరవ అతిథి సత్యవేడు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ.వి.నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించి, శ్రీసిటీ సెక్యూరిటీ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుని, ప్రతి ఒక్కరు రాజ్యాంగ సూత్రాలకు కట్టుబడి మెలగాలని పిలుపునిచ్చారు. శ్రీసిటీ ప్రగతి, ఉపాధి కల్పనను ప్రశంసించిన ఆయన, ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి కేంద్రంగా మార్చిన శ్రీసిటీ యాజమాన్య కృషిని అభినందించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వ 'విక్సిత్ భారత్ ఏ2047' లక్ష్యానికి అనుగుణంగా 'ఆత్మనిర్భర్ భారత్', 'మేక్ ఇన్ ఇండియా', 'నారీ శక్తి' కార్యక్రమాలకు శ్రీసిటీ అందిస్తున్న మద్దతును వివరించారు. ఈ కార్యక్రమాల్లో శ్రీసిటీ ఉద్యోగులు, పరిశ్రమల ప్రతినిధులు, పరిసర గ్రామాల ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీసిటీ సెక్యూరిటీ హెడ్ రమేష్, వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) రమేష్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## రాజ్యాంగ విలువలను కాపాడుకోవడమే నిజమైన గణతంత్ర దినోత్సవం

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన టీడీపీ నేత చాపల.శ్రీనివాసులు



ప్రజాభూమి ప్రతినిధి - కోట

రాజ్యాంగ విలువలను కాపాడుకోవడమే నిజమైన గణతంత్ర దినోత్సవం అని టీడీపీ నాయకులు చాపల.శ్రీనివాసులు పేర్కొన్నారు. కోట మండలం కేశవరం సచివాలయం మరియు చిట్టేడు పి.ఎ.సి.ఎస్ నందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం టీడీపీ నేత, చిట్టేడు పిఎసిఎస్ చైర్మన్ చాపల. శ్రీనివాసులు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జెండా వందనం చేసి అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చాపల శ్రీనివాసులు మాట్లాడుతూ.. అందరూ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి బాటలో నడవాలని అన్నారు. భారత రాజ్యాంగం దేశ పౌరులకు అందించిన స్వేచ్ఛ సమానత్వం న్యాయం వంటి విలువలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహానుభావుల త్యాగాలను ఎప్పటికీ మరిచిపోకూడదని రాజ్యాంగ హక్కులను విలువలను కాపాడుకోవడమే నిజమైన గణతంత్ర దినోత్సవం అని అన్నారు...

## కోటకాడపల్లి సచివాలయం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజాభూమిప్రతినిధి: యర్రావారిపాలెం. గణతంత్రదినోత్సవం సందర్భంగా సెక్రటరీ కృష్ణకాంత్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజు మాత్రమే కాదు.. దేశం సర్వసత్తాక సార్వభౌమత్వ దేశంగా మారిన రోజు కూడాఅన్నారు. ఇదో చరిత్రాత్మక ఘట్టం. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవాన్ని భారత పౌరులుగా ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ దేశ ప్రజలందరు జరుపుకునే రోజే గణతంత్ర దినోత్సవం అన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోటకాడపల్లి సచివాలయంలో సర్పంచ్ సంపూర్ణమ్మ స్వతంత్ర సమరయోధులు చిత్రపఠాలకు పుష్పంజలి ఘటించి జాతీయ జండా ఎగరేసి జండావందనం చేసారు. ఈ కార్యక్రమం లో సచివాలయ వెల్ఫేర్ ఆఫీసర్ సునీల్, హార్టికల్చర్ ఆఫీసర్ స్వప్న, వెటర్నరీ అధికారి మునికుమార్ పాల్గొన్నారు.

## సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం అంటే కేవలం జెండా ఎగురవేయడం కాదు, అది మన బాధ్యతను గుర్తెరిగే సమయం. రాజ్యాంగం సూచించిన 11 ప్రాథమిక విధులను పాటించడం, పర్యావరణాన్ని రక్షించడం, మహిళలను గౌరవించడం ద్వారానే మనం



రాజ్యాంగ నిర్మాతలకు నిజమైన నివాళి అర్పించగలం. "భారతీయులుగా పుట్టాం, భారతీయులుగానే జీవిద్దాం," అనే నినాదంతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం. "దేశం అంటే మట్టి కాదోయ్.. దేశం అంటే మనుషులోయ్" అన్న గురజాడ మాటల ప్రకారం, ప్రజలందరూ సుఖసంతోషాలతో, సమానత్వంతో ఉన్నప్పుడే గణతంత్రానికి పరిపూర్ణత లభిస్తుంది. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుంటూ, నవ భారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తూ.. అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలుతెలిపారు.

## పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాల పంపిణీ



ప్రజాభూమిప్రతినిధి - నగరి

నింద్ర మండలంలోని ఉరూరు పేట పంచాయతీలో నీ ప్రాథమిక పాఠశాలలోనీ పేద విద్యార్థులకు సోమవారం టిడిపి నాయకుడు గంధమనేని రాజేష్ ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు సోమవారంగణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గజేంద్రనాయుడు .నాయకులు గిరినాయుడు .గురు ప్రసాద్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజాభూమిప్రతినిధి - నగరి

నింద్ర 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం మండలంలో వాడవాడలా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో కార్యాలయాల్లో జరుపుకున్నారు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భాస్కర్ రెడ్డి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఈశ్వర్ డిడిఓ కార్యాలయంలో డిడిఓ ఇందిరమ్మ .నింద్ర పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ వెంకటేశ్వరరావు. ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ లు శ్రీధర్ .వసుమతి .ఏవో కార్యాలయంలో ఏవో తులసి. వెలుగు కార్యాలయంలో ఏపిఎం లక్ష్మయ్య. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మల్లికార్జున. జాతీయ జెండాను ఎగురవేశారు .

## నందమూరి ఫ్యాన్స్ ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి - కోట

నెల్లూరు జిల్లా కోట మండలం కోటలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సోమవారం నందమూరి ఫ్యాన్స్ పంత్రరంగం. చంటి, మీజురు. మధు బాబు, మీజురు. రవి, ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మద్రి. పోలయ్య, రాయపు పోలయ్య, మద్రి. అనిల్, తిరుమల పాల డైరీ, శ్రీనివాసులు నాయుడు చేతుల మీదుగా బాణసంచా వేడుకలతో జై ఎన్టీఆర్ నినాదాలతో జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నందమూరి అభిమానులు మాట్లాడుతూ..తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుని నందమూరి వంశంలో జన్మించి తాతగారి నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని నేడు టాలీవుడ్?లో తిరుగులేని సూపర్ స్టార్?గా ఎదిగారన్నారు. తన అద్భుతమైన నటన, డ్యాన్స్ మరియు డైలాగ్ డెలివరీతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారన్నారు. ఆయన రాబోయే సినిమాల కోసం ఎన్టీఆర్ అభిమానులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాకం. వినోద్, రాయపు. రాకేష్, బందిలి. బాబు, రూపేష్, పవన్, కోటి, శశి, ప్రశాంత్, సిసింద్రీ, శ్రావణ్ కుమార్, చక్రి, శ్రీకాంత్, వెంకటేష్, గురవయ్య, మదన్, సాయి, సమర, రాజా, సన్నీ, మధు, కోటి, శ్రీను, వెంకటరమణయ్య, మరియు నందమూరి అభిమానులు పాల్గొన్నారు...

## ఉత్తమ వీ ఆర్ ఏగా అవార్డు అందుకొన్న - గాయం భాస్కర్



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తిరుపతిలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా వాకాడు ఉత్తమ వీఆర్ఏగా గాయం భాస్కర్ అవార్డు అందుకున్నారు. ప్రజాసేవలో చూపిన నిబద్ధత, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో చురుకైన పాత్ర, గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారంలో చేసిన విశిష్ట సేవలకు గాను ఈ అవార్డును ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పరిపాలనలో వీఆర్ఏల పాత్ర కీలకమని, గాయం భాస్కర్ చేసిన సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని అభినందించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని గాయం భాస్కర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అవార్డు అందుకున్న అనంతరం గాయం భాస్కర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ గౌరవం అందించిన జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా మరింత బాధ్యతతో ప్రజలకు సేవలు అందిస్తానని తెలిపారు.

## గూడూరు ఆర్డిఓ చేతులు మీదుగా అవార్డు అందుకున్న వీఆర్వో శ్రీనివాసులు



ప్రజాభూమి ప్రతినిధి - కోట

77వ ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా అంకిత భావంతో విధులు నిర్వర్తించిన ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నేపథ్యంలో కోట మండలంలోని సిద్ధవరం పంచాయతీ వీఆర్వో శ్రీనివాసులు సోమవారం గూడూరులో గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా వేదికలో గూడూరు ఆర్డీవో ఎన్.ఎస్.అనూష, డిఎల్డివో వాణి రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వీఆర్వో శ్రీనివాసులు వారి బాధ్యతలను సమర్థవంతంగా పవిత్ర భావంతో నిర్వహించిన సందర్భంగాను వారి సేవలను డివిజన్ స్థాయిలో గుర్తించి 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రసంశ పత్రమును సత్కరించడమైనది. దీనితో తోటి ఉద్యోగస్తులు, ప్రజలు వీఆర్వో శ్రీనివాసులకు అభినందనలు తెలియజేస్తున్నారు...

## యర్రావారిపాలెం ఏ పి ఎమ్ కు ఉత్తమ ఏ పి ఎమ్ గా ప్రశంసాపత్రం




ప్రజాభూమి ప్రతినిధి: యర్రావారిపాలెం. యర్రావారిపాలెం వెలుగు ఏ పి ఎమ్ తిరుమలరాజు కు గణతంత్ర దినోత్సవం రోజు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతులమీదుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని సమక్షంలో ఉత్తమ ఏ పి ఎమ్ గా ప్రశంసాపత్రం అందుకున్నారు. మండలం లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మహిళా సంఘాల బలోపేతం కోసం కృషి చేస్తూ, పి ఎమ్ ఈ జి పి గ్రౌండింగ్ లో జిల్లాలో మండలాన్ని మొదటి స్థానం లో నిలుపగా, రైతులు మునగ సాగు చేసుకుంటే మునగ పౌడర్ తయారు చేసి ఎక్స్పోర్ట్ చేసేవిదంగా దానికి సంబందించిన యూనిట్ నెలకొల్పడానికి కృషి చేశారు. ఉత్తమపనితీరు కనపరచినందుకు, ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. తిరుమలరాజు మాట్లాటుడుతూ చాలా సంతోషం గా ఉందని, అభివృద్ధి లో ముందుకు వెళ్ళడానికి అందరి సహకారం అవసరం అని, సహాయసహకారాలు అందిస్తున్న ప్రతిఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## తిన్నిలపూడి సచివాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి - కోట

నెల్లూరు జిల్లా కోట మండలం తిన్నెలపూడి గ్రామ పంచాయతీ సచివాలయం ఎదుట 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోట మండలం బీసీ సెల్ అధ్యక్షులు పురిని శ్రీనివాసులు, తిన్నెలపూడి టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు కట్టా. జనార్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా..పురిని శ్రీనివాసులు గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీదేవిలు కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను, రాజ్యాంగం ద్వారా ప్రజలకు లభించిన హక్కులు, బాధ్యతల గురించి విద్యార్థులకు వివరించారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని విద్యతో పాటు నైతిక విలువలు అలవర్చుకోవాలని పురిని. శ్రీనివాసులు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రియాజుద్దీన్, డిజిటల్ అసిస్టెంట్ ఎస్.కె శముల్లా, ఇంజినీరింగ్ అసిస్టెంట్ తాబితా, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులకు మరియు హాజరైన వారికి స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు...

## గణతంత్ర దినోత్సవం.... రెపరెపలాడిన జాతీయ జెండా...



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు : మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, దేశభక్తి నినాదాలతో వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు తహసిల్దార్ కార్యాలయంలో తహసి ల్దార్ టీవీ సుబ్రమణ్యం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రేఖ హరిచంద్ర రెడ్డి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాఘవేంద్ర , పిచ్చాటూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి ,సచివాలయాల వద్ద, సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీలు, సచివాలయం సిబ్బందులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలం లో ఆయా ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రభుత్వ అధికారులు,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
మంగళవారం 27 జనవరి 2025

# అంగరంగ వైభవంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాలు, స్టాల్స్
- త్రివర్ణ పతాకాన్ని ప్రతిబింబించిన అగ్నిమాపక శాఖ నీటి ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డాగ్ షో







ప్రజాభూమి ప్రతినిధి -- తిరుపతి కలెక్టరేట్:
77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో పండుగ వాతావరణంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు. వేదిక వద్దకు చేరుకున్న జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ జాతీయ పతాక ఆవిష్కరణ గావించి, జాతీయ గీతాలాపన అనంతరం పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా ఎస్పి తో కలసి ఓపెన్ టాప్ వాహనంలో పోలీస్ పెరేడ్ మైదానంలో సందర్శించి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ప్రగతి నివేదికను సభను ఉద్దేశించి ప్రసంగించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలు, స్టాల్స్ ప్రజలను ఆకట్టుకున్నాయి. అగ్నిమాపక శాఖ వారు నీటితో ప్రదర్శించిన త్రివర్ణ పతాక ఆవిష్కరణ మరియు పోలీస్ శాఖ వారి డాగ్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన పోలీసు జాగిలాల ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకున్నాయి. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, నగరపాలక కమిషనర్ ఎన్.మౌర్య, ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షిలతో కలిసి పరిశీలించగా, డిఆర్ఓ నరసింహులు, ఆర్ డి ఓ లు తిరుపతి, శ్రీకాళహస్తి రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, తదితర జిల్లా అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ- వెలుగు, తిరుపతి ద్వారా 9202 సంఘాలలోని 41,934 మంది స్వయం సహాయక సంఘాలలోని సభ్యులకు బ్యాంకు లింకేజీ , శ్రీనిధి, ఉన్నతి పథకాల లబ్దిదారులకు 410 కోట్ల 60 లక్షల రూపాయల మెగా చెక్కును లబ్దిదారులకు పంపిణీ చేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా 3814 మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా 517 కోట్ల 12 లక్షల రూపాయల మెగా చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో జిల్లా జడ్జి రామచంద్రుడు, తిరుపతి, చంద్రగిరి,నగరి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, గాలి భాను ప్రకాష్, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ ,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డా.పసుపులేటి హరిప్రసాద్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ మంత్రివర్యులు పరసారత్నం, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారి, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజన్లు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**కోవనూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కలయిక అప్పటి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, ప్రస్తుత నారాయణవనం డిప్యూటీ ఎంపీడీవో డాక్టర్ చుక్కల వేణయ్య కు ఘన సన్మానం**





ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం
కేవీబీ పురం మండలం కోవనూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1997-98 బ్యాచ్ టెన్త్ చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణంలో 28 ఏళ్ల తర్వాత మళ్ళీ ఆత్మీయంగా కలుసుకుని చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆరాధ్యులు, అప్పటి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, ప్రస్తుత నారాయణవనం మండలం డిప్యూటీ ఎంపీడీవో డాక్టర్ చుక్కల వేణయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన్ను పూర్వ విద్యార్థులు అందరు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పూర్వ విద్యార్థులు అందరు వారు ఉన్న రంగాల్లో రాణించి మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అయన పూర్వ విద్యార్థులకు సూచించారు. కేవలం చదువు మాత్రమే సామాన్యులను ఉన్నత స్థానాలకు చేరుస్తుందాన్నారు. అనంతరం అందరు కలసి గ్రూప్ ఫోటోలు దిగి అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు చెంగయ్య, శశికళ, భారతి, గీత, సంపూర్ణ, మునిశేఖర్, నాగరాజు, సుధాకర్, భక్తవత్సలం, మునిరాజ, గిరిబాబు, వెంకట రత్నమ్మ, బత్తెమ్మ, చెంచు కృష్ణ, సుబ్రహ్మణ్యం, మైసూరా రెడ్డి, బాల సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం







ప్రజాభూమిప్రతినిధి - నగరి
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. స్థానిక జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో సివిల్ జడ్జి సి.జానకి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఎంవిఐ కార్యాలయం వద్ద మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసుదేవ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యాలయ సిబ్బంది, ఆటో,టాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో అనుపమ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయరు, ఆర్ఐ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్ జాతీయపతాకాన్ని ఎగురవూయగా మున్సిపల్ చైర్మన్ పీజీనీలమేఘం, వైస్‌చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద డీఎస్పీ మహమ్మద్ అజీజ్ జెండా ఎగురవేయగా సీఐ మల్లికార్జునరావ్, ఎస్ఐ, ఏఎస్ఐ, హెడ్‌కానిస్టేబుళ్లు, పోలీసులు పాల్గొన్నారు. ఏరియా ఆస్పత్రి ఆవరణలో మెడికల్ సూపరింటెండెంట్ ప్రభావతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రతిభ చూపిన వైద్యసిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్ పతాకాన్ని ఎగురవేశారు. పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంఈవోలు శ్రీదేవి, నమశ్శివాయం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ నాయకుల వేషధారణలో వచ్చిన విద్యార్థులను ప్రశంసించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు మిన్నంటాయి. విద్యార్థులు నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.

## శ్రీ పల్లి కొండేశ్వరాలయంలో మహారథ కుంభాభిషేకానికి తరలి రండి

**- ఆలయ చైర్మన్ డి.పద్మనాభ రాజు**





ప్రజాభూమి ప్రతినిధి, నాగలాపురం
నాగలాపురం మండలం సురుటుపల్లి లో వెలసిన శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పల్లి కొండేశ్వర స్వామి దేవస్థానం నందు పాలకమండలి సమావేశం ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు అధ్యక్షతన ఆలయ ఈవో లత సమక్షంలో సోమవారం జరిగింది. మంగళ, బుధ వారాలలో జరగనున్న మహారథ కుంభాభిషేకం ఏర్పాట్లపై చర్చించారు. 27వ తేదీ మంగళవారం ఉదయం 10.30 గంటలకు విఘ్నేశ్వర పూజ, నూతన రథం ఆలయ మాడవీధులలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుంది. 28వ తేదీ ఉదయం 10 గంటలకు మహా రథ ప్రతిష్ట కుంభాభిషేకం, మహాదీపారాధన, ప్రసాద వినియోగం జరుగుతుంది. 10.30 గంటలకు మాడవీధుల మీదుగా భక్తుల సమక్షంలో రథోత్సవం జరుగుతుందని ఆలయ చైర్మన్ డి. పద్మనాభ రాజు మీడియా సమావేశంలో వెల్లడించారు. సదరు దేవస్థానం నందు 27, 28 తేదీలలో జరగబోవు నూతన మహారథ ప్రతిష్ట కుంభాభిషేకమునకు ఆలయ పాలకమండలి సభ్యులు, భక్తులు, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు, ఈవో లతా, బోర్డు సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారిని లత, దేవస్థానం పాలకమండలి సభ్యులు పి. హంస, కృష్ణయ్య, కె.శ్రీనివాసులు, బి.జయంతి ఎస్.దేవి, కే.కవిత, నెల్సన్ మండేలా, ఏ. హేమంత్ కుమార్, నాగభూషణమ్మ తదితరులు పాల్గొన్నారు

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నివాళులర్పించిన జనసేన జనసేన థామస్



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం
కేవీబీపురం మండల కళత్తూరు గ్రామ సచివాలయం,ఏపీ మోడల్ హైస్కూల్ పలు చోట్ల పాల్గొని మరియు కేంద్రంలోని అంబేద్కర్, విగ్రహానికి పూలమాల వేసి కేవీబీపురం మండల టీడీపీ కమిటీ అధ్యక్షులు రామంజులు నాయుడు,టీడీపీ తిరుపతి రైతు విభాగం అధ్యక్షులు గోపినా ద్ రెడ్డి,ఈ కార్యక్రమాని ఉద్దేశించి జనసేన థామస్ మాట్లాడుతూ, మన భార తదేశానికి స్వాతంత్రం రావడం కోసం, ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు అనేక పోరాటాలు, త్యాగాలు, జైలు శిక్షలు చివరికి దేశం కోసం ప్రాణాలర్పించి మనకు 1947 వ సంవత్సరం ఆగస్టు 15 న స్వాతంత్రం తీసుకురావడం జరిగింది, స్వాతంత్రం వచ్చినప్పటికీ మన దేశం మొత్తం కూడా బ్రిటిష్ వ్యవస్థ విధివిధానాలతో ఉన్నది, అప్పుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు ఎంతోమంది, మహానుభావులు శ్రమించి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26 న పూర్తి చేసినప్పటికీ ,1950 జనవరి 26 న అమలులోకి రావడం జరిగింది ,కనుక ఈ దినాన్ని గణతంత్ర దినోత్సవం గా ప్రకటిస్తూ భారతదేశంలో ఉండే ప్రతి పౌరుడుకు ప్రాథమిక హక్కులు, ఓటు హక్కు, న్యాయవ్యవస్థ విధి విధానాలు, ప్రభుత్వం ఏర్పాటు కు సంబంధించినటువంటి అనేక నియమాలు, నిబంధనలు భారత రాజ్యాంగంలో నిర్మించి ప్రతి పౌరుడికి ,పూర్తి స్వేచ్ఛ రావడం జరిగింది. ప్రతి ఒక్కరు కూడా ప్రజాస్వామ్యానికి లోబడి ఉండాలని ఈ సందర్భంగా కూటమి పార్టీ నాయకులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి పవన్,నాగరాజు, సిబ్బంది కూటమి పార్టీ నాయకులు టీపీటీ అధికారాప్రతినిధి సురేష్ రెడ్డి,నియోజకవర్గ యస్సి సెల్ అధ్యక్షుడు వి సాధు, ఎక్స్ సర్పంచ్ వెంకటేష్, నీటి సంఘ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, కిరణ్, వెంకటకృష్ణయ్య, విమల,అఖిల్, వినీత్, శరవణ, వగత్తురు వెంకటేష్, సతీష్, విజయ్ కుమార్, విజయ్,సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :
మండలంలోని రామగిరి పాఠశాలలో 77 గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సతీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా వందనం చేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించగా, విద్యార్థులు దేశభక్తి నినాదాలతో వేడుకలను మరింత సందడిగా మార్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## నీరువాయిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :
మండలం లోని నీరువాయి పంచాయతీ అవరణంలో సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నీరువాయి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సుఖప్రియ వెంకటేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి, త్రివర్ణ పతాకానికి వందనం చేశారు. అనంతరం పారిశుద్ధి కార్మికులకు క్రొత్త దుస్తుల అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ బాలాజీ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాగలాపురం మండలంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు



నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి
రాజ్యాంగ విలువలను కాపాడుకోవడమే నిజమైన గణతంత్ర దినోత్సవమని తాసిల్దార్ హనుమాన్ నాయక్ పేర్కొన్నారు. నాగలాపురం మండల రెవెన్యూ కార్యాలయం నందు తాసిల్దార్ హనుమాన్ నాయక్, మండల పరిషత్ లో ఎంపీడీవో గుణశేఖర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుధా చిన్న దొరై జాతీయ పతాకాలను ఎగరవేశారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.. అందరూ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి బాటలో నడవాలని అన్నారు. భారత రాజ్యాంగం దేశ పౌరులకు అందించిన స్వేచ్ఛ సమానత్వం న్యాయం వంటి విలువలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహానుభావుల త్యాగాలను ఎప్పటికీ మరిచిపోకూడదని రాజ్యాంగ హక్కులను విలువలను కాపాడుకోవడమే నిజమైన గణతంత్ర దినోత్సవం అన్నారు. విఆర్ఓ నాగభూషణం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా తానా రాజేష్



ప్రజాభూమిప్రతినిధి - నగరి
నింద్ర బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా తానా రాజేష్ ను.నియమించినట్లు బీజేపీ రాష్ట్ర ఎస్ సి మోర్చా అధ్యక్షుడు వసంతాల సురేష్ ఒక ప్రకటనలో విడుదల చేశారు నింద్ర మండలం. కొప్పేడు కు చెందినసురేష్ నియమితు అయ్యారు ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో భారతీయ జనతా పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నాడు తన పదవి రావడానికి కృషి చేసిన బిజెపి నాయకులు అందరికీ రుణపడి ఉంటారని అన్నారు

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :
మండలం లోని అడవి కోడియంబేడు గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణంలో సర్పంచ్ కిరణ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. భారత రాజ్యాంగం దేశానికి దిశానిర్దేశం చేసే శక్తివంతమైన గ్రంథమని తెలిపారు. ప్రతి ఒక్కరూ హక్కులతో పాటు కర్తవ్యాలను గుర్తుంచుకుని గ్రామ అభివృద్ధికి కలిసి రావాలని సూచించారు.. అనంతరం గ్రామ ప్రాథమిక పాఠశాలల్లో కూడా జెండా ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చదువు, క్రమశిక్షణ, దేశభక్తి భవిష్యత్తుకు బలమైన పునాదిగా మారుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మునివేలు, పంచాయతీ కార్యదర్శి పురుషోత్తమన్, సర్వేయర్ దానివేలు, ఏఎన్ఎం గురమ్మ, అంగన్వాడి సిబ్బంది ప్రమీల, లోర్త్ మేరీ, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్, స్కూల్ కమిటీ చైర్మన్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :
మండలం లోని వేలూరు గ్రామంలోని మోడల్ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సెల్వి శేఖర్, ఉపసర్పంచ్ పరంధామ నాయుడు, గ్రామ పెద్దలు సతీష్ నాయుడు, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు సుమాంజలి, గుణపాల్, పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## హిమాన్షు శుక్లా, అజితా వేజెండ్ల చేతులు మీదుగా అవార్డు అందుకున్న తహసీల్దార్



ప్రజాభూమి ప్రతినిధి - కోట
77వ ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా అంకిత భావంతో విధులు నిర్వర్తించిన ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నేపథ్యంలో కోట మండలంలోని స్థానిక తహసీల్దార్ కటారి జయ జయ రావు, సోమవారం నెల్లూరులో గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా వేదికలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల చేతుల మీదుగా..ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జయ జయ రావు బాధ్యతలను సమర్థవంతంగా అంకితభావంతో నిర్వహించిన సందర్భంగాను వారి సేవలను జిల్లా స్థాయిలో గుర్తించి 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రసంశ పత్రమును అందజేయడం జరిగింది. గతంలో తాహాసిల్దార్ కటారి.జయ జయ రావుకు మొంధా తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు తీసుకోవడం అందరికీ తెలిసిందే. దీనితో తోటి ఉద్యోగస్తులు, స్నేహితులు, ప్రజలు వారికీ అభినందనలు తెలియజేస్తున్నారు...

## ఘనంగా గణతంత్ర వేడుకలు



ప్రజాభూమిప్రతినిధి - విజయపురం
మండలంలో గణతంత్ర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, రాజేంద్ర, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్, యంమ్మార్సీలో ఎంఈవో హరి ప్రసాద్ వర్మ, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మహేష్ బాబు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి వనజ, వివిధ శాఖల అధికారులు ప్రాథమిక, ప్రాథమికోన్నత ,ఉన్నత పాఠశాలల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెండా ఎగురవేసి వివిధ రంగాలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.శ్రీహరిపురంఆదర్శ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకమరాజు విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని 12 సచివాలయాలలో జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీపతిరాజు, సింగిల్ విండో అధ్యక్షులు బాబు యాదవ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, ఎస్ఎంసీ చైర్మన్లు, టీడీపీ అధ్యక్షులు రమేష్ రాజు, జిల్లా పంచాయతీ ఛాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్, చిత్తూరు పార్లమెంటు అధికారి ప్రతినిధి ముని భాస్కర్ రాజు, బాలసుబ్రమణ్యం రాజు, చంద్రశేఖర్ రాజు, కపిల్, రవి రాజు తదితరులు పాల్గొన్నారు

## టౌన్ క్లబ్ తిరుపతిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు







ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి
భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజు మాత్రమే కాదు. దేశం సర్వసత్తాక సార్వభౌమత్వ దేశంగా మారిన రోజు కూడా..ఇదో చరిత్రాత్మక ఘట్టం. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవాన్ని భారత పౌరులుగా ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా.. ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ దేశ ప్రజలందరు జరుపుకునే రోజే గణతంత్ర దినోత్సవం. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని టౌన్ క్లబ్ తిరుపతి అధ్యక్షులు బుల్లెట్ రమణ, సెక్రెటరీ సతీష్ కుమార్, ట్రెజరర్ ముద్రనారాయణ. ఆధ్వర్యంలో స్వతంత్ర సమర యోధులు చిత్రపటాలకు పుష్పంజలి ఘటించి జాతీయ జండా ఎగరేసి జండావందనం చేసారు. ఈ కార్యక్రమంలో టౌన్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు...

# ప్రజాభూమి

తిరుపతి, చిత్తూరు 10

మంగళవారం 27 జనవరి 2025


# స్విమ్స్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం





ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ యూనివర్శిటి శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల క్రీడామైదానం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియచేశారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ జాతీయ పతాకావిష్కరణ గావించి డాక్టర్లను, విద్యార్థులను, సిబ్బందిని ఉద్దేశ్యించి ప్రసంగిస్తూ..స్వాతంత్ర్య సముపార్జనకు ఎందరో మహానుభావులు ఆశు వులనర్పించారని వారి స్మరించుట మన కనీస కర్తవ్యంగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ వృత్తి పట్ల నిబద్ధతతో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తామని డా.ఆర్.వి. కుమార్, ప్రతిజ్ఞను చేయించగా..సంస్థ ఉద్యోగులు ప్రతిజ్ఞాపాటవాన్ని ఉచ్చరించడం ద్వారా ప్రతినబూనారు. సంస్థ అభివద్ధిని కాంక్షిస్తూ కూడా ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లిస్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ..తి.తి.దే. సహకారంతో స్విమ్స్ కు ఇంతకమునుపు 60కోట్ల వుండగా దీనిని ప్రస్తుతం 130 కోట్ల రెవిన్యూ గ్రాంటు ఇవ్వడం చాలా సంతోషించదగ్గ విషయమని దీనికి తి.తి.దే ఛైర్మన్ బి.ఆర్. నాయుడుకి ఈవో, మరియు జె.ఇ.ఓకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వచ్చే నెలలోనే నర్సింగ్ మరియు అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ శాశ్వత ఉద్యోగుల రిక్రూట్మెంట్ నిర్వహిస్తామని కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జీతభత్యాలు పెంపుదల గురించి తి.తి.దే మరియు ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వం వారితో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. ఈ సంవత్సరం యస్.ఎ.బి.హెచ్ రీఅక్రిడేషన్ జరిగిందని, నర్సింగ్ యక్సలెన్సీ కూడా సాధించుకున్నామని వైద్య సేవలు అందించడేమే కాకుండా నాణ్యతమైన సేవలను అందిస్తున్నామని తెలిపారు. రెండు నెలల ముందు సెంట్రల్ గోడౌన్ మరియు పేషెంట్ల సహాయకుల విశ్రాంతి భవనము వినియోగములోకి తీసుకురావడం జరిగిందని కార్పొరేట్ సెంట్రల్ ఫండ్ తో అత్యాధునికమైన యం.ఆర్.ఐ. పెట్. స్కాన్ ను సమకూర్చుకున్నామని పెట్ స్కాన్ ను త్వరలో ప్రారంభిస్తామని అలాగే క్యాన్సర్ భవనమును కూడా ఉగాదికల్లా అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. త్వరలో ఆరు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు స్విమ్స్ కు నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆమోదం తెలిపిందని పింక్ బస్ ద్వారా క్యాన్సర్ వైద్యసేవలు అందిస్తున్నమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తి.తి.దే వారి ఆదేశాల మేరకు శ్రీవారి వైద్యసేవలను స్విమ్స్ నందు కూడా అమలు చేయడం జరిగిందని స్విమ్స్ కు రోజుకు 1400 మంది వరకు వచ్చే పేషెంట్ల సౌకర్యార్థం స్విమ్స్ విద్యార్థులచే స్విమ్స్ సేవ విభాగంను ప్రారంభించామని తెలిపారు. స్విమ్స్ ఉద్యోగులు అందరూ ఆర్గాన్ డొనేషన్ గురించి కృషిచేయాలని వుట్ రిచ్ సర్వీస్ అనగా ఆప్తల్మాలజీ, స్కూల్ హెల్త్ సర్వీస్, పీడియాట్రిక్ వైద్య శిఖరాలు చేయాలని పిలుపునిచ్చారు. స్విమ్స్ ఉద్యోగులు సంస్థ అభివృద్ధి చెందడానికి ఉన్నత స్థానానికి ఎదగడానికి ఒకరికొకరు సహరించుకుంటూ..సంస్థ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్విమ్స్ నందు విశేష ప్రతిభ కనబరచిన ఫ్యాకల్టీ. పి.జి. రెసిడెంట్, శాశ్వత అడహాక్ ఉద్యోగులు, టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది మొత్తం 49 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్విమ్స్ వైద్యులు, వైద్య మరియు వైద్యేతర సిబ్బంది, వివిధ విభాగాధిపతులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు...

## వెంకటగిరి మున్సిపాలిటీలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు!




ప్రజాభూమి– ప్రతినిధి వెంకటగిరి టౌన్ నేడు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, వెంకటగిరి మున్సిపల్ కార్యాలయం నందు అంబేద్కర్ చిత్ర పటానికి పూలు వేసి నివాళిలు అర్పించిన గౌరవ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ .ఈ సందర్భంగా మున్సిపాలిటీ నందు పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులుకు మరియు సిబ్బందికీ సన్మానం చేసి వారికీ ప్రతిభ చూపిన వారికీ అవార్డులు ఇవ్వడం జరిగింది. అదే విధంగా వీధిలో పనిచేస్తున్నప్పుడు దొరికిన నగదును తిరిగి అప్పగించి తన నిజాయితీని చాటుకున్న సాయికృష్ణ అనే పరిశుధ్య కార్మికుడిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా సన్మానించారు. ఇలాంటి వ్యక్తులే సమాజానికి ఆదర్శమని కొనియాడారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వెనుకబడిన వెంకటగిరిని తిరిగి అభివృద్ధి చేసేందుకు 114 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే ప్రకటించారు. పట్టణంలోని గుంతల రోడ్ల మరమ్మతులు, అమృత్ పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి కనెక్షన్ మరియు మున్సిపల్ సిబ్బందికి రూ. 3,000 జీతాల పెంపు వంటి ప్రజా సంక్షేమ చర్యలను వివరించారు. లోకేశ్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చి, మన బిడ్డలు ఇక్కడే ఉద్యోగాలు చేసుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కమిషనర్,వైస్ చైర్మన్, పట్టణ అధ్యక్షులు, మాజీ వైస్ చైర్మన్, తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు, 5 వార్డ్ కౌన్సిలర్, మాజీ పట్టణ అధ్యక్షులు, పట్టణ జనసేన అధ్యక్షులు, పట్టణ కూటమి నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనార్ధనరాజుకు ఉత్తమ ఎంఈఓ గా ప్రశంసా పత్రం



నాగలాపురం, ప్రజాభూమి ప్రతినిధి విద్యారంగంలో ఉత్తమ సేవలందించిన నాగలాపురం ఎంఈఓ–2 జనార్ధన రాజుకు ప్రశంశా పత్రం లభించింది. 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రమైన తిరుపతి పరేడ్ మైధానంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు ఎస్ .వెంకటేశ్వర్ చేతులమీదుగా ఉత్తమ ప్రశంశా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పాఠశాలలోని ఉపాధ్యాయులు, సహ సిబ్బంది అబినందనలు తెలిపారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి స్థానిక తిరుపతి బైరాగి పట్టెడలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఐపీఎల్ బ్రాంచ్ నందు ప్రిన్సిపాల్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్రదినోత్సవ వేడుకలు నిర్వహించారు.



ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ధనలక్ష్మి మాట్లాడుతూ.. మనం ఎలాంటి కుల, మత, పేద,ధనిక అనే భేదాలులేని పండుగను జరుపుకుంటున్నాము అదే మన అందరి జెండా పండుగ. ఈ పండుగ స్వేచ్ఛకు గుర్తింపు అని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏజీఎం సురేష్ మాట్లాడుతూ..మన దేశం మరియు దేశభక్తి గురించి స్వాతంత్ర సమరయోధుల గురించి వివరిస్తూ గణతంత్ర దినోత్సవం అనగా రాజ్యాంగం రూపొందిన దినోత్సవంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో అందరినీ అలరించారు, దేశభక్తి గీతాలు మరియు నృత్య ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ధనలక్ష్మి, ఏవో రవి బాబు, డీన్ సురేష్, ప్రైమరీ ఇంచార్జ్ వనిత, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ మంజుల, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## ఆర్ సి పురం లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి , ప్రజా భూమి

రామచంద్రపురం మండల వ్యాప్తం గా 77వ గణతంత్ర దినోత్సవాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసం స్థలు, అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, దేశభక్తి నినాదాలతో వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ మధుసూదన్ రావు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై భక్తువత్సలం, పంచాయతీ కార్యాలయంలో సర్పంచులు ,సచివాలయాల వద్ద, సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీలు, సచివాలయం సిబ్బందులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలం లో ఆయా ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రభుత్వ అధికారులు,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## చంద్రగిరి సీఐ ఎం. సురేష్ కుమార్‌కు ప్రతిష్టాత్మక 'డీజీపీ వెండి పతకం' పురస్కారం..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:



గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు డీజీపీ ప్రశంసా పత్రాలు మరియు పతకాలను అందజేశారు. ఇందులో భాగంగా చంద్రగిరి ఇన్‌స్పెక్టర్ ఎం. సురేష్ కుమార్ కి 2025 సంవత్సరానికి గాను 'డీజీపీ వెండి పతకం' పురస్కారం లభించింది. సోమవారం తిరుపతిలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరులు ,జిల్లాఎస్పీ సుబ్బరాయుడు ఆయనకు ఈ వెండి పతకాన్ని మరియు ప్రశంసా పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది ముగ్గురు అధికారులకు మాత్రమే 'వెండి పతకం' గౌరవం లభించగా, అందులో సురేష్ కుమార్ ఒకరు కావడం విశేషం.

## తుడా కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### -జాతీయ జెండాను ఆవిష్కరించిన తుడా చైర్మన్ డాలర్స్.దివాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఆర్.గోవింద రావు





ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ తుడా కార్యాలయంలో సోమవారం నాడు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాలర్స్.దివాకర్ రెడ్డి మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలనే నేడు మన దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వెలుగొందుతోందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ..వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుందరంగా..ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి తుడా నిరంతరం కృషి చేస్తోందని చడంలో అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ ఆర్.గో వింద రావు మాట్లాడుతూ..రాజ్యాంగం కల్పించిన హక్కులను అనుభవిస్తూనే నిర్వర్తించాలని తెలి పారు. తుడా చైర్మన్ డాలర్స్.దివాకర్ రెడ్డి తుడా కార్యాలయ సిబ్బందికి చేశారు. కార్యక్రమంలో తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, ఎస్ ఈ కృష్ణా రెడ్డి, చీఫ్ బాబు, డి.ఈ నరేష్ బాబు, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారులు వాణిశ్రీ, వాసుదేవ నాయుడు, కారి శైలజ, హార్టికల్చర్అధికారి మాలతి, ఇతర ప్లానింగ్ అధికారులు, ఇంజనీరింగ్



ఆశయాలకు అనుగుణంగా తుడా పరిధిని ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిం కార్యక్రమంలో పాల్గొన్న తుడా వైస్ చైర్మన్ మన బాధ్యతలను కూడా సక్రమంగా ప్రశంసా పత్రాలను అందించి స్వీట్లు పంపిణీ ప్లానింగ్ అధికారిని దేవికుమారి, ఈ.ఈ రవీంద్ర భూసేకరణ అధికారిణి సుజన, పరిపాలన అధి అధికారులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు...

## జడ్పీ హైస్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

### – ముఖ్యఅతిథిగా హాజరైన సిఆర్ రాజన్

ప్రజాభూమి ప్రతినిధి,తిరుచానూరు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుచానూరులో ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం మురళి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా "వన్నీయ "రాష్ట్ర చైర్మన్ సిఆర్ రాజన్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన రాసిన రాజ్యాంగం అన్ని దేశాలకు ఆదర్శప్రాయంగా ఉందని, రాజ్యాంగంలోని అనేక అంశాలును వారు తెలియజేస్తూ విద్యార్థులు బాగా చదివి పురోభివృద్ధికి రావాలని కోరారు. తాను ఈ పాఠశాలలో విద్యార్థిగా ఉన్న రోజులలో ప్రతి తరగతిలోనూ మొదటి శ్రేణిలో ఉత్తీర్ణుడు అయ్యే వాడినని దానికి అప్పట్లో నాకు ప్రతి సంవత్సరము వంద రూపాయలు ప్రైజ్ మనీ గా పొందేవాడినని పాత రోజులను గుర్తు తెచ్చుకున్నారు. అందుకే ప్రస్తుతం ప్రతి సంవత్సరం





పాఠశాల లో జరిగే కార్యక్రమాలన్నిటికీ హాజరై విద్యార్థుల కు ప్రోత్సాహకరంగా వారికి ప్రైజ్ మనీ ఇస్తున్నానని, పాఠశాల విద్యార్థులకు అలా చేసే అవకాశం నాకు రావడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్క విద్యార్థి కూడా మీకు ఇష్టమైన రంగంలో రాణించి అభివృద్ధి పథంలో నడవాలని విద్యార్థులను కోరారు. పాఠశాలలో నీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల కు చేస్తున్న సేవ అభినందనీయమని కొనియాడారు. ప్రతి తరగతిలోని బాగా చదివే విద్యార్థిని విద్యార్థులకు ఒకటో బహుమతి కింద 5000 రెండో బహుమతి కింద 3000 మూడో బహుమతి కింద 2000 ఇలా ఐదు తరగతులకు 6 నుండి 10 తరగతుల విద్యార్థులకు 15 మందికి ఆర్థిక సహాయం అందించారు. స్పోర్ట్స్ లో నేషనల్ లెవెల్ స్టేట్ లెవెల్ కు వెళ్లినటువంటి విద్యార్థిని విద్యార్థులకు కూడా ఆర్థిక సహాయం అందించారు. స్పోర్ట్స్ లో జాతీయ స్థాయి రాష్ట్ర స్థాయి బహుమతులు పొందడానికి కృషి చేసిన క్రీడా ఉపాధ్యాయులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ మురళి గారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో సి ఆర్ రాజన్ గారు చేస్తున్న కృషి అభినందనీయమని, సమాజంలో ఇలాంటి వారు ఉండడం సమాజ శ్రేయకు మంచిదని వారిని కొనియాడారు. ప్రతి సంవత్సరం వారు అందిస్తున్నటువంటి ఆర్థిక సహాయ , సహకారాలు పాఠశాల అభివృద్ధి చెందడానికి ఎంతో దోహదప డుతున్నాయని కొనియాడారు. సమావేశంలో ఎస్ వెంకట ముని మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో అణగారిన వర్గాలకు సమానత్వం కోసం ఆయన ప్రవేశపెట్టిన అంశాలు నేడు అందుపుచ్చుకొని విద్యార్థిని విద్యార్థులు అభివృద్ధికి దోహదపడుతున్న దని, నేడు జరుగుతున్న గణతంత్ర దినోత్సవం లో విద్యార్థిని విద్యార్థులు అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తామనిప్రతిన పూనీ భవిష్యత్తుకు బంగారపు బాట వేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో చిత్తూరు పార్లమెంట్ కార్యదర్శి మోహన్ రెడ్డి , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని




ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

పోలీస్ పెరెడ్ గ్రౌండ్ లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, సహచర ఎమ్మెల్యేలు, ఛైర్మనలతో కలసి జాతీయ జెండాను ఎగుర వేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని. అనంతరం జాతీయ గీతాలాపన చేసి, గౌరవ వందనం సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని. తిరుపతి జిల్లా పోలీస్ పెరెడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాలుపంచుకున్నారు. పోలీస్ పెరెడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు సహచర ఎమ్మెల్యేలు, ఛైర్మనలతో కలసి జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం జాతీయ గీతాలాపన చేసి గౌరవ వందనం సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని. అనంతరం పోలీస్ పెరెడ్ గ్రౌండ్ లో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, శటకాలు, వివిధ శాఖల ఎగ్జిబిషన్ స్టాల్లన్ను, డాగ్ స్క్వాడ్ విన్యాసాలను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ..గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో చంద్రగిరి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో శాంతి భద్రతల పర్యవేక్షణే ప్రధమ కర్తవ్యంగా నిర్వహించాలని కోరారు .ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు...



## గత వైసిపి ప్రభుత్వ పాలనలో క్రీడలను నిర్వీర్యం

### -క్రీడలతో కూడా నాయకులు వ్యాపారాలు నిర్వహించారు

### ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

కూటమి ప్రభుత్వ రాకతో క్రీడలను, క్రీడాకారుల ప్రోత్సాహంతో పాటుగా.. క్రీడాకోటాలలో ఉద్యోగాలను ఇస్తుంది. పెరుమాళ్ళపల్లి వై.ఎం.ఆర్.సి. ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వ నాయకులు, క్రీడాకారులు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని మనిషి మెదడుకు పని చెప్పడంతో పాటుగా..మానసిక ఉల్లాసానికి శారీరక శ్రమ చాలా అవసరం. క్రీడాకారులను పరిచయం చేసుకొని గెలుపు ఓటములు సమానంగా స్వీకరించి క్రీడలు ఆడాలని తెలిపిన ఎమ్మెల్యే. క్రీడాకారులను కబడ్డీ ఆడి ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే. మీతో కబాడీ ఆడుతుంటే నా పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి. క్రీడలతో మనో ధైర్యంతో పాటుగా శారీరక శ్రమ, మానసిక ఉత్సాహం లభిస్తుంది. కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...




## ఓబులశెట్టివారిపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి – పాకాల

గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి. పులివర్తి సుధా రెడ్డికి ఘన స్వాగతం పలికిన స్కూల్ సిబ్బంది, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు. ఎన్.సీ.సీ విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన పులివర్తి సుధా రెడ్డి. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన పులివర్తి సుధా రెడ్డి. జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర సమరయోధుల గొప్పతనాన్ని పిల్లలకు వివరించిన పులివర్తి సుధా రెడ్డి. కొంతసేపు విద్యార్థులతో కలసి ముచ్చటించి బాగా చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని విద్యార్థులకు పిలుపునిచ్చిన పులివర్తి సుధా రెడ్డి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

మంగళవారం 27 జనవరి 2025

# ఎందరో మహానుభావుల కృషి ఫలితమే ఈ గణతంత్రం

## - కేవిబి పురం గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

ఎందరో మహానుభావుల కృషి ఫలితమే ఈ గణతంత్రమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేవిబి పురం లోని ఏపీ మోడల్ స్కూల్, జడ్పీ హైస్కూల్, కస్తూర్బా బాలికల పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.





గణతంత్ర దినోత్సవ వేడుకలకు తమ పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కు విద్యార్థులు పువ్వుల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం జెండా వందనం చేసి, విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలను ఎమ్మెల్యే తిలకించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశంస పత్రం, బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఎటువంటి స్వార్థం లేకుండా అంకిత భావం తో ప్రాణాలకు తెగించి పోరాటాలు చేయడం వల్లే మనకు స్వాతంత్ర్యం దక్కిందని, తద్వారనే ప్రస్తుతంగా, సంతోషంగా ప్రశాంత జీవనం సాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి , ప్రధాన కార్యదర్శి డాలర్స్.దివాకర్ రెడ్డి. రాజ్యాంగ విలువలే మనకు శిరోధార్యం – దేశ పతిష్టతకు యువత నడుం బిగించాలి గణతంత్ర వేడుకల్లో తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి. కులమ తాలకు అతీతం గా.. సమానత్వమే లక్ష్యంగా మన రాజ్యాంగం రూపొందించబడిది. నేడు స్థానిక తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, తెదేపా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్.దివాకర్ రెడ్డి పాల్గొని మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. తెదేపా పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి మాట్లాడుతూ..ఎందరో త్యాగఫలమే ప్రత్యేక గణతంత్ర దినోత్సవం అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన ఘనత మన భారతదేశానిదని ఆ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం మనందరి ప్రథమ కర్తవ్యమని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ..బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడటమే నిజమైన దేశభక్తి అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఫలాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరాలి. దేశ సార్వభౌమత్వాన్ని, లౌకికత్వాన్ని కాపాడటంలో పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి. పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు గణతంత్ర స్ఫూర్తిని గుండెల్లో నింపుకుని ప్రజాసేవలో పునరంకితం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రీనరీబ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, శాప్ చైర్మన్ రవి నాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, తిరుపతి పార్లమెంట్ సీనియర్ నాయకులు, మీడియా కో – ఆర్డినేటర్లు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని మిఠాయిలు పంచుకున్నారు...



# నవ సమాజ ఫెడరేషన్ కోట మండల అధ్యక్షులుగా గోవిందు కిరణ్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి –కోట



నెల్లూరు జిల్లా కోట మండలం శ్యామసుందరపురం కాలనీకి చెందిన ఉన్నత విద్యావంతుడు, సేవా తత్పరుడు అయిన గోవిందు కిరణ్ కుమార్ ను నవ సమాజ ఫెడరేషన్ కోట మండల అధ్యక్షులుగా ఎన్.ఎస్.ఎఫ్ జాతీయ వ్యవస్థాపకులు నీరు గట్టు నగేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు తలారి సూరిబాబు ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా అధ్యక్షులు మాయారి.వెంకటేస్వర్లు నియమించారు.నవ సమాజ ఫెడరేషన్ తిరుపతి జాతీయ కార్యాలయం నందు ఎన్.ఎస్.ఎఫ్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు నీరుగట్టు నగేష్ అధ్యక్షతన తిరుపతి జిల్లా మండల కమిటీల నియామక పత్రాలు మరియు ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ..నవ సమాజ ఫెడరేషన్ 2011 ఫిబ్రవరి 25వ తేదీన తిరుపతిలో ఏర్పాటు చేయబడిన సంస్థ అప్పటినుంచి సుదీర్ఘకాలంగా విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యాలుగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందని జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది పలు అవార్డులు కూడా తీసుకున్న సంస్థ ఎన్ఎస్ఎఫ్ అని గొప్పగా కొనియాడారు. నియామక పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కమండల అధ్యక్షులు, వారి కమిటీలకు భవిష్యత్తు కార్యాచరణ పై దిశా నిర్దేశం చేశారు. యువకులైన వారందరూ సమాజసేవ నిమిత్తం సామాజిక స్పృహ కలిగి మన సమాజంలోని పేద, బడుగు, బలహీన, అట్టడుగు జాతుల అభ్యున్నతికి రోజు వారి జీవితంలో కొంత సమయం కేటాయించాలని కోరుతూ కొత్తగా నియామకమైన మండల నాయకులకు శుభాకాంక్షలు తెలియజేసి వారికి నియామక పత్రాలు ఐడి కార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో గోవిందు కిరణ్ కుమార్ మాట్లాడుతూ..కోట మండలం మండల అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిన కేంద్ర రాష్ట్ర మరియు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. గోవిందు కిరణ్ కుమార్ ను నవ సమాజ ఫెడరేషన్ జాతీయ గౌరవ అధ్యక్షులు రఫీ, కార్యదర్శి ఎం.నందిని మెడికల్ విభాగ అధ్యక్షులు విజయభాస్కర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు తలారి.సూరిబాబు, రాయలసీమ అధ్యక్షులు సభవత్ భారత్ నాయక్, తిరుపతి జిల్లా అధ్యక్షులు మాయారి.వెంకటేశులు, తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షురాలు పెనుబాకు.కామేశ్వరి, జిల్లాలోని మండల కమిటీ నాయకులు మరియు పలువురు పెద్దలు ప్రశంసించి శుభాకాంక్షలు తెలిపారు...

# ముక్కంటి సేవలో దగ్గుబాటి పురందరేశ్వరి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి, సోమవారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు అధికారులు ఆమెకు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆమెకు అంతరాలయ దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. పురందరేశ్వరి దర్శనం సందర్భంగా ఆలయ యాజమాన్యం అన్ని ఏర్పాట్లు సమన్వయంతో పూర్తి చేసింది. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు వేద మంత్రోచ్ఛారణతో ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు గోపినాథ్, ప్రత్యేక ఆహ్వానితురాలు శైలజ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, కంద్రిగ ఉమ, చంద్రప్ప, ఎంజీఎం మల్లికార్జున్ నాయుడు, మయూర్, ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వహణ అధికారి మోహన్, ఆలయ సహాయ కార్యనిర్వహణ అధికారి విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం, సహాయ ప్రజా సంబంధాల అధికారి రవి తదితరులు పాల్గొన్నారు.

# జిఎంఎన్ జడ్పీ హైస్కూల్లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

## -ముఖ్య అతిథిగా హాజరైన గణపర్తి కిషోర్ నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



జిఎంఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్టమూరు లో ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పాల్గొన్నారు ముందుగా జాతీయ పథకాన్ని ఎగురావేసి వందనం చేసారు . కిషోర్ నాయుడు స్కూల్ ను అభివృద్ధి బాటలో భాగంగా హై స్కూల్ నందు సైన్స్, మ్యాక్స్ ల్యాబ్ లకు 10000 వేలు మరియు




కళావేదిక ను ప్రారంభించి స్కూల్ ఆట వస్తువుల కు 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రధానోపాధ్యాయులు చేతులకు అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన రాసిన రాజ్యాంగం అన్ని దేశాలకు ఆదర్శప్రాయంగా ఉందని,విద్యార్థులు బాగా చదివి పురోభివృద్ధికి రావాలని కోరారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా మీకు ఇష్టమైన రంగంలో రాణించి అభివృద్ధి పథంలో నడవాలని విద్యార్థులను కోరారు. అందరూ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి బాటలో నడవాలని అన్నారు. భారత రాజ్యాంగం దేశ పౌరులకు అందించిన స్వేచ్ఛ సమానత్వం న్యాయం వంటి విలువలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహానుభావుల త్యాగాలను ఎప్పటికీ మరిచిపోకూడదని రాజ్యాంగ హక్కులను విలువలను కాపాడుకోవడమే నిజమైన గణతంత్ర దినోత్సవం అని అన్నారు.ఈ కార్యక్రమం లో పాక్స్ చైర్మన్ గుండు బోయిన కస్తూరయ్య, సీనియర్ నాయకులు గోపాల్ నాయుడు,జడ్పీటీసీ చిప్పల వెంకటయ్య, మాజీ పాక్స్ చైర్మన్ మేరగాల మధు , సర్పంచ్ మీజురు కోటయ్య,స్కూల్ చైర్మన్ విజయ్ మరియు సురేష్,కమలాకర్ మరియు సచివాలయం సిబ్బంది, స్కూల్ సిబ్బంది పాల్గున్నారు.

# శ్రీ శక్తి పీఠం లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర వెలిసి ఉన్న శ్రీ శక్తి పీఠము నందు ఘనంగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు మరియు శ్రీ శ్యామలా దేవి నవరాత్రోత్సవములు. శ్రీ శక్తి పీఠము నందు 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మంత్ర



మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధిస్వరి శ్రీ రమ్యా నంద భారతి మహా స్వామిని వారి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. పూజ్య మాతాజీ వారు త్రివర్ణ పతాకం ఎగరవేసి వందనం సమర్పించి, చిన్నపిల్లలకు మరియు భక్తులకు మిఠాయిలు పంచిపెట్టారు. శ్రీ శ్యామల నవరాత్రోత్సవములలో భాగముగా ఈరోజు అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహిం చి, అనంతరం శ్రీ మహా శ్యామల హోమము నిర్వహించారు. ఈ కార్యక్రమాల లో దేశము నలుమూలల నుండి మరియు విదేశాల నుండి భక్తులు పాల్గొన్నారు. భక్తులు అందరికీ తీర్థప్రసాదాలు మరియు అన్న ప్రసాదము అందజేశారు.

# ప్రశంసా పత్రం అందుకుంటున్న సర్వేయర్ - హరనాథ్

## తొట్టంబేడు సర్వేయర్ హరనాథ్ కు అరుదైన ఘనత

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు




తిరుపతి జిల్లా తొట్టంబేడు మండల సర్వేయర్ హరినాథ్ జిల్లాలోనే అరుదైన ఘనత దక్కింది. సోమవారం తిరుపతిలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన మెరిటేరియల్ విభాగం కింద ఉత్తమ సర్వేయర్ గా కలెక్టర్ వెంకటేశ్వరరావు నుంచి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆయన మొత్తం 31 ఏళ్ల ఉద్యోగ సర్వీసులో ఏకంగా 11వసారి జిల్లా స్థాయి ఉత్తమ ప్రశంసను అందుకున్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో రెండు అవార్డులు పొందారు. మొత్తంగా 13 సార్లు శ్రీకాళహస్తి ప్రాంతానికి చెందిన అధికారి ప్రశంసా పత్రాలు అందుకోవడం జిల్లాలోనే అరుదైన ఘనతగా నిలిచింది...

# కోటలో గణతంత్ర దినోత్సవం రోజు ఏరులై పారిన అక్రమ మద్యం

**–దర్జాగా విచ్చల విడిగా రోడ్లపైనే అక్రమ మద్యం అమ్మకాలు**

**–ఎన్ని సార్లు ఫోన్లు చేసిన స్పందించని ఎక్సైజ్ సీఐ**

**–మామూళ్లు ఇస్తున్నాం దర్జాగా అమ్ముకుంటున్నాం బెల్ట్ షాపు నిర్వాహకులు**

ప్రజాభూమి ప్రతినిధి – కోట



నెల్లూరు జిల్లా కోట మండలం కోటలో ఉన్న బ్రాందీ షాపుల సముదాయాలలో గణతంత్ర దినోత్సవం రోజు కూడా అక్రమ మద్యం ఏరులై పారింది. రిపబ్లిక్ డే సోమవారం బ్రాందీ షాపుల వద్ద ఉన్న కూల్ డ్రింక్ షాపులవారు దర్జాగా విచ్చలవిడిగా అక్రమ మద్యంను అధిక ధరలకు అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. ఈ విషయం పై సంబంధిత వాకాడు ఎక్సైజ్ సీఐకు పలువురు అనేక మార్లు సమాచారం అందించేందుకు ఫోన్లు చేసిన కనీసం ఫోన్లు కూడా ఎత్తని పరిస్థితి అని పలువురు విమర్శలు కురిపిస్తున్నారు. అక్రమ మద్యం బెల్ట్ షాపుల నిర్వాహకులు మాత్రం ఎటువంటి భయం లేకుండా మెయిల్ రోడ్లపైనే స్కూటీలను ఏర్పాటు చేసుకొని వారి అనుచరుల ద్వారా స్కూటీలో నిలువ చేసుకున్న అక్రమ మద్యమును అధిక ధరలకు అమ్మకాలు జరిపారు. అసలు ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నట్టా..? లేనట్లా..? అని కోట ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారుల పై విమర్శల వర్షం కురిపిస్తున్నారు...

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పరిధిలో నిర్వహించనున్న 2026 మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి రూపొందించిన వాల్ పోస్టర్లు, ఆహ్వాన పత్రికలను సోమవారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్, ఆలయ కార్యనిర్వహణాధి కారి టి. బాపిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్, ఆలయ కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డితో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, పురోహితులు, దేవస్థానం అధికారులు పాల్గొని ఉత్సవాల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గుర్రప్ప శెట్టి గోపీనాథ్ రాఘవయ్య, కోలా వైశాలి, పగడాల మురళి, కోలా ఆనంద్, రంగినేని చెంచయ్య నాయుడు, దేవస్థానం విద్యా--సంస్కృతి అధికారి కృష్ణారెడ్డి, ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్, పురోహితులు అర్ధగిరి ప్రసాద్, ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వహణాధికారి మోహన్, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం పాల్గొన్నారు.

# సూళ్లూరుపేటలో జాతీయ జెండాకు అవమానం

## గణతంత్ర దినోత్సవ వేడుకల రోజు మచ్చ

## తలకిందులుగా జాతీయ జెండా ప్రజల్లో ఆగ్రహం

ప్రజాభూమి ప్రతినిధి – సూళ్లూరుపేట



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చోటుచేసుకున్న ఘటన కలకలం రేపింది. పట్టణంలోని చందన షాపింగ్ మాల్ ముందు ఎగరవేసిన జాతీయ జెండా తలకిందులుగా తిరగబడి ఉండడాన్ని స్థానికులు గమనించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ గౌరవానికి ప్రతీకగా భావించే జాతీయ పతాకాన్ని గౌరవించాల్సిన అత్యంత ముఖ్యమైన రోజున ఇలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోవడం పట్ల పట్టణ ప్రజలు విచారం వ్యక్తం చేశారు. బాధ్యత కలిగిన వారు కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వెల్లువెత్తింది. దీని పై స్పందించిన స్టోర్ మేనేజర్ పి.భరత్ కుమార్, ఇది పని చేసే స్టాఫ్ నలుగురు కట్టారు అది కొద్దిగా హడావిడిగా కట్టిన దానివల్ల ఇలా జరిగింది. దీనికి అందరం బాధ్యత వహిస్తూ క్షమాపణ తెలిపారు...

# ఉత్తమ సేవ అవార్డు అందుకున్న శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఈవో బాపి రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి టి. బాపి రెడ్డి జిల్లా స్థాయి ఉత్తమ సేవ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థాన అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు, సేవా కార్యక్రమాల నిర్వహణలో ఈవో టి. బాపి రెడ్డి అందించిన విశేష సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల దేవస్థానం సిబ్బంది, భక్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయంలో ఉత్తమ పురస్కారం అవార్డు అందుకున్న డిపిఎం షణ్ముగం

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి



తిరుపతి జిల్లా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు తిరుపతి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రకృతి వ్యవసాయంలో జిల్లాలో ప్రకృతి వ్యవసాయ విస్తరణలో ప్రత్యేక దృష్టి సారించి అధిక సంఖ్యలో రైతులను



ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపడంలో విశేష సేవలం దిస్తున్న సందర్భంగా, సంక్రాంతి పండుగ సందర్భంగా నారావారిపల్లి క్లస్టర్ పరిధిలో ప్రకృతి వ్యవసాయంలో వివిధ రకాల మోడల్స్ పైలెట్ ప్రాజెక్టు లో ప్రకృతి వ్యవసాయ విస్తరణలో విశేష కృషికి గాను ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం,జిల్లా కలెక్టర్ ఎస్ . వెంకటేశ్వర వారి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు ప్రశంసలు అభినందించారు.

# ప్రజాభూమి

జనరల్

మంగళవారం, జనవరి 27, 2026 12




## విద్యార్థుల్లో దేశభక్తి భావన పెంపొందించాలి

ప్రజాభూమి,వేముల

విద్యార్థు లో దేశ భక్తి భావన కలిగివుండాలని వేముల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దక్షిణా మూర్తి పేర్కొన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ దక్షిణా మూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి పునాది అన్నిప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ కళాశాల ల్లో చదువుతున్న విద్యార్థుల్లో దేశభక్తి, కర్తవ్యబోధ పెంపొందించడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యతో పాటు నైతిక విలువలు విద్యార్థుల జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయని తెలిపారు. యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మస్తానయ్య, సుబ్బారాయుడు, బాలయ్య, భాస్కర, అంజాద్ అలీ, సతీశ్‌కుమార్ రెడ్డి, పుల్లయ్య, బాబీ, కిరణ్మయి, భోదనేతర సిబ్బంది, స్వర్ణలత, విజయ్,లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రసాద్ జయంతి సందర్భంగా అన్న వితరణ కార్యక్రమం



ప్రజాభూమి పోరుమామిళ్ల : ఎస్వీ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ ఆప్కాస్ రాష్ట్ర బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తన తండ్రి ఎస్వీ ప్రసాద్ 78వ జయంతిని పురస్కరించుకొని పోరుమామిళ్ల పట్టణంలోని మదర్ థెరిస్సా అనాథ శరణాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ వున్న పిల్లలకు చదువు ప్రాముఖ్యతను, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనాథ శరణాలయం ఫౌండర్ సర్పంచ్ చిత్ర రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...డా క్టర్ ప్రసాద్ చుట్టు ప్రక్కల మండలాల ప్రజలకు ఎనలేని వైద్యసేవలు అందించారని అలాగే పోరుమామిళ్ల సర్పంచ్ గా కూడా విశిష్ట సేవలు అందించి ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ప్రస్తుతం మన మధ్యలో లేకపోవడం తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాషా, రాజశేఖర్, గిరి ప్రణీత్ రెడ్డి, టీచర్ ప్రసాద్, వార్డు మెంబెర్ సురేష్, ప్రసాద్, శ్రీధర్,బండి వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన - టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతుందని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. సోమవారం పులివెందుల రోడ్డులోని చర్చిలైన్ సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో రోడ్లు అధ్యానంగా తయారైన పట్టించుకునే పాపాన పోలేదన్నారు. వీటిని సరిచేస్తూ తమ ప్రభుత్వం కొత్త రోడ్లు మంజూరు చేసి పనులు మొదలు పెట్టినట్లు వెల్లడించారు. పనులు కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా శరవేగంగా చేపట్టినట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధే తమ పాలన ధ్యేయమని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, జనసేన పార్టీ నాయకులు డా. దాసరి రవిశంకర్, గోసల ఆంజనేయులు, తిరుమలశెట్టి నాగ మల్లికార్జున, టిడిపి నాయకులు రామగంగిరెడ్డి, శేషారెడ్డి, మహమ్మద్, డక్కారమేష్, మడక శ్రీను, తిప్పారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, యాసిన్, గంగాధర్ రెడ్డి, పిపి చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం రైల్వేస్టేషన్లో గణతంత్ర దినోత్సవం వేడుకలు



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం రైల్వేస్టేషన్లో సోమవారం జరిగిన 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా ని ర్వహించారు. స్టేషన్ మాస్టర్ అశోక్, సత్య రామ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని విశిష్టతలను వివరించారు. భవిష్యత్తు పౌరులైన రాజ్యాంగం అందించే హక్కులు బాధ్య తలను సద్వినియం చేసుకోవాలని వారు కోరారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ మెంబర్ సత్య రామ్, రైల్వే స్టేషన్ మాస్టర్ అశోక్, రైలు ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, రైల్వే స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ లైన్‌మ్యాన్ గా -కలపాటి బాబుకు తిరుపతి జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ చేతుల మీదుగా ప్రదానం

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు



విద్యుత్ రంగంలో నిబద్ధతతో,అంకితభావంతో సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందిన కలపాటి బాబుకు బెస్ట్ లైన్‌మ్యాన్ అవార్డు దక్కింది.తిరుపతి జిల్లా విద్యుత్ శాఖకు చెందిన సూపరింటెండెంట్ ఇంజినీర్ చేతుల మీదుగా ఈ అవార్డును ఘనంగా అందుకున్నారు.విద్యుత్ సరఫరా అంతరాయాలు,అత్యవసర పరిస్థితుల్లో కూడా ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తూ, వినియోగదారులకు వేగవంతమైన సేవలు అందించినందుకుగాను ఈ గుర్తింపు లభించిందని అధికారులు తెలిపారు.కలపాటి బాబు చేసిన సేవలు ఇతర ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు.ఈ సందర్భంగా సహోద్యోగులు, అధికారులు కలపాటి బాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ,భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## వ్యవసాయ రంగ సేవలకు ఘన గుర్తింపు

జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న కే.షణ్ముగం

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధికి విశేష సేవలు అందించినందుకు బుచ్చినాయుడు కండ్రిగ మండల వ్యవసాయ అధికారి షణ్ముగానికి ఉత్తమ మండల వ్యవసాయ అధికారి అవార్డు లభించింది. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారిక కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రైతుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసే అధికారులను ప్రోత్సహించడమే ఈ అవార్డుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో అధికారుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మండలంలో రైతులకు ఆధునిక సాగు పద్ధతుల పై అవగాహన కల్పించడం, ప్రభుత్వ వ్యవసాయ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, రైతుల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కార మార్గాలు చూపడంలో షణ్ముగం చూపిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేసినట్లు అధికారులు తెలిపారు. అవార్డు స్వీకరించిన అనంతరం షణ్ముగం మాట్లాడుతూ..ఈ గౌరవం తనను మరింత బాధ్యతాయుతంగా పనిచేయడానికి ప్రోత్సహిస్తుందని, భవిష్యత్తులో కూడా రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు...






## లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి బ్యూరో లక్కిరెడ్డిపల్లి

లక్కిరెడ్డిపల్లి లో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనుమల మదన్ మోహన్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి మండల ప్రజలకు ఘనత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు స్వీట్లు పంచి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు . యనుమల మదన్ మోహన్ మాట్లాడుతూ మన జాతిపిత మహాత్మా గాంధీజీ నాయకత్వంలో ఎందరో త్యాగామూర్తులు తమ ప్రాణాలను అర్పించి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారని దశాబ్దాల బానిస సంఖ్యలను తెంచిన ఆ అమరవీరులందరికి ఈరోజు మనం కృతజ్ఞతభావంతో గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 1950 జనవరి 26న భారతదేశం గణతంత్ర భారత దేశంగా అవతరించిందని భిన్న కులాలు,భిన్న మతాలు, భాషలు ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వంగా భారత రాజ్యాంగ సూత్రాన్ని ఆచరిస్తూ భారతదేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని లక్కిరెడ్డిపల్లి మండలాధ్యక్షులు యనమల మదనమోహన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి గారు, మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ గారు,క్లస్టర్ కన్వీనర్ శంఖారపు జయరాం గారు, మద్దిరేవుల సింగల్ విండో అధ్యక్షుడు బత్తిన దేవేంద్ర రెడ్డి గారు, మండల కార్యదర్శి అమీర్ గారు, సీనియర్ నాయకులు ధర్మరాజు,మండ్ల రామాంజనేయులు, సోడి వెంకటేశ్వర్లు యాదవ్,బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, బిజెపి కృష్ణయ్య, మురికినాటి వెంకటరమణ, కావలి ఆంజనేయులు,నాగమల్లయ్య నాయుడు, యోగాంజుల్ రెడ్డి, రఘురామరాజు, రవి శంకర్ రాయల్ తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, ఐటీడీపీ అధ్యక్షుడు రౌతు శివశంకర్, బోనాల ధన, r. K హేమంత్,సహదేవ,డీలర్ అన్వర్ భాష, ముక్తార్ అహ్మద్, మక్సుద్, రిజ్వాన్, చలపతి, సంజీవరాజు, ఆదిమూలం గంగయ్య, చింతకుంటపల్లి బాబు, రామచంద్ర, రవి, మర్రిపాటి వెంకటేష్ ,సుబ్బరామయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో దేశభక్తి వెల్లువ

### ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా జాతీయ పండుగ

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని 77వ గణతంత్ర దినోత్సవాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు దేశభక్తి నినాదాలతో మార్మోగాయి. ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్ నందు సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ జండా ఆవిష్కరించి వందనం చేశారు స్థానిక తహసీల్దార్ కార్యాలయం, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ జెండా ఆవిష్కరణతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది జాతీయ జెండాకు వందనం చేసి రాజ్యాంగ విలువలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. దేశ స్వాతంత్ర్యం, రాజ్యాంగ ప్రాముఖ్యత పై ఉపన్యాసాలు నిర్వహించారు. ఈ వేడుకలు ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించాయని రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను గుర్తు చేశాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## శ్రీసిటీలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### తిరుపతి పరేడ్‌లో తొలిసారి శ్రీసిటీ శకటం

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం



శ్రీసిటీలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. బిజినెస్ సెంటర్ వద్ద గౌరవ అతిథి సత్యవేడు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ.వి.నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించి, శ్రీసిటీ సెక్యూరిటీ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ..స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుని ప్రతి ఒక్కరు రాజ్యాంగ సూత్రాలకు కట్టుబడి మెలగాలని పిలుపునిచ్చారు. శ్రీసిటీ ప్రగతి, ఉపాధి కల్పనను ప్రశంసించిన ఆయన ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి కేంద్రంగా మార్చిన శ్రీసిటీ యాజమాన్య కృషిని అభినందించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ..ప్రభుత్వ 'విక్సిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా 'ఆత్మనిర్భర్ భారత్', 'మేక్ ఇన్ ఇండియా'' నారీ శక్తి' కార్యక్రమాలకు శ్రీసిటీ అందిస్తున్న మద్దతును వివరించారు. ఈ వేడుకల్లో శ్రీసిటీ భద్రతా విభాగంలో విశిష్ట సేవలందించిన పలువురు సిబ్బందికి ముఖ్య అతిథి చేతుల మీదుగా నగదు పురస్కారాలు, సర్టిఫికేట్‌లను అందజేశారు. సెక్యూరిటీ సిబ్బంది నిర్వహించిన కవాతు దృశ్యాలు, పరిసర గ్రామీణ మహిళా బృందాల జానపద నృత్యాలు, కోలాటం, చిన్నారుల కర్ర సాము ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో శ్రీసిటీ ఉద్యోగులు, పరిశ్రమల ప్రతినిధులు, పరిసర గ్రామాల ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీసిటీ సెక్యూరిటీ హెడ్ రమేష్, వైస్ ప్రెసిడెంట్ కస్టమర్ రిలేషన్స్ రమేష్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.తిరుపతి పరేడ్‌లో శ్రీసిటీ శకటంతొలిసారిగా తిరుపతి జిల్లా గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో శ్రీసిటీ శకటం ప్రదర్శించబడింది. ఏపీ ఐ ఐ సి.డి.సి.ఐ ఆధ్వర్యంలో రూపొందిన ఈ శకటం బహుళ రంగాల తయారీ, గ్లోబల్ పెట్టుబడులు, ఉపాధి కల్పన మహిళా సాధికారత వంటి అంశాలను ప్రతిబింబించింది. ఇది ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో శ్రీసిటీ కీలక పాత్రను చాటిచెప్పింది. శ్రీసిటీ పరిధిలోని సెజ్ డీసీ కార్యాలయం, క్రియా యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటీ, చిన్మయ విద్యాలయ, 17 ప్రభుత్వ పాఠశాలల్లో జెండా ఆవిష్కరణలు జరిగాయి. శ్రీసిటీ ఫౌండేషన్ సహకారంతో పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు...

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ పతకాన్ని ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ సమైక్యత మరియు ఐక్యత యొక్క ప్రాముఖ్యతను గురించి చెప్పారు. క్రీడలు, విద్యా రంగాలలో విద్యార్థులు సాధిం చిన విజయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర , ప్రసాద్, సిబ్బంది మహేష్, రమేష్, రామ్మోహన్, విద్యార్థులుపాల్గొన్నారు.

### ఉత్తమ జేఎల్ఎంగా వరదయ్యపాలెం చెంగయ్యకు తిరుపతిలో అవార్డు

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

ఉత్తమ జేఎల్ఎంగా చెంగయ్య జిల్లా అధికారుల నుండి అవార్డు అందుకున్నారు. తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో జూనియర్ లైన్మెన్ జేఎల్ఎంగా విధులు నిర్వహిస్తున్న చెంగయ్య విధులలో అందిస్తున్న ఉత్తమ సేవలకు గాను తిరుపతిలో సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జే.ఎల్.ఏం చెంగయ్య ఏపీ ఎస్పీడీసీఎల్ తిరుపతి ఎస్పీ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా చెంగయ్య మాట్లాడుతూ..ఈ అవార్డు వరించడం తనకు ఎంత సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు విధులలో తనకు మరింత బాధ్యత పెంచిందని చెంగయ్య వ్యక్తం చేశారు.



### ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్న కంప్యూటర్ ఆపరేటర్ : దనంజయ్య

ప్రజాభూమి ప్రతినిధి - కోట



77 వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా అంకితభావంతో విధులు నిర్వర్తించిన ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నేపథ్యంలో కోట మండలం తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న దనంజయ్య సోమవారం గూడూరు లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా వేదికలో గూడూరు ఆర్డీవో ఎన్ఎస్. అనూష,డి.ఎల్.డి.వో వాణి రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అంకితభావంతో నిర్వహించిన సందర్భంగాను,వారి సేవలను డివిజన్ స్థాయిలో గుర్తించి 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రసంశ పత్రమును అందించారు దీనితో తోటి ఉద్యోగస్తులు దనంజయ్య కు అభినందనలు తెలియజేస్తున్నారు...

## రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

### -అంబేద్కర్ విగ్రహం ముందు కెవిపిఎస్ నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, ప్రజాస్వామ్యాన్ని అప హాస్యం చేస్తూ, భారత ప్రజల హక్కులను కాలరాస్తూ వ్యవహరిస్తుందని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ విమర్శించారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో భారత గణతంత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రమణ మాట్లాడుతూల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తీసుకువచ్చిందని కార్మికులు వ్యతికంగా లేబర్ కోడ్లు తీసుకువచ్చిందని, ఇవి రాజ్యాంగానికి వ్యతిరేక మన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఎంతో కష్టపడి రైతులకు, కార్మికులకు, వ్యవసాయ కూలీలకు అనుకూలమైన ఆర్టికల్స్ రాజ్యాంగంలో పొందుపరిస్తే వాటిని బీజేపీ తొలగిస్తుందని విమర్శించారు. బీజేపీ విధానాలను ప్రశ్నించేవారిని అక్రమంగా అరెస్టులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందన్నారు. బీజేపీ కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12 న దేశావ్యాప్త సమ్మె జరుగుతుందని తెలియజేశారు. 2005 యు.పి.ఎ. అధికారంలో ఉన్నపుడు దేశంలోని కోట్లాదిమంది వ్యవసాయ కార్మికులకు , పేద రైతులకు, గ్రామీణ పేదలకు ఉపయోగపడే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తెస్తే దాన్ని నేటి బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి జవసత్వాలు లేని వీ బీ జి రామ్ జి అనే కొత్త చట్టాన్ని తెచ్చిందని, ఇది పేదల ఉపాధి హక్కును హరించే చట్టమని విమర్శించారు. ఈ కొత్త చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని పునరుద్ధరించాలని దేశంలోని వ్యవసాయ కార్మిక సంఘాలు కూడా ఫిబ్రవరి 12 దేశావ్యాప్త సమ్మెలో పాల్గొంటు న్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు సరస్వతి, జ్యోతి, నాయకులు మలుగూరు ప్రసాద్, కల్లూరు నరసింహప్ప, లక్ష్మీదేవమ్మ, మూర్తి, గంగప్ప తదితరులు పాల్గొన్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

## ఉత్తమ సేవలకు ప్రభుత్వ అధికారులకు ప్రశంసా పత్రాలు




ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రం ఏలూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ పనితనానికి గుర్తింపుగా ప్రభుత్వ అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా కలెక్టర్ వేట్రీ సెల్వి చేతుల మీదుగా నూజివీడు శశి సంక్షేమ శాఖ అధికారి (సీడీపీఓ) విజయకుమారి, ఆగిరిపల్లి మండల అభివృద్ధి అధికారి బి. భార్గవి, మండల సర్వేయర్ రామకృష్ణ, ఏఈ వాసుదేవ రావు ప్రశంసా పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆగిరిపల్లి మండల తహసిల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో వీరి కృషి అభినందనీయమని తెలిపారు. ఆయా శాఖల కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది మరియు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ప్రశంసలు వారి ఉత్తమ పనితనానికి నిదర్శనమని పేర్కొన్నారు.

## గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ప్రశంసా పత్రం అందుకున్న ఉత్తమ అధికారులు.



ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు

77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కేంద్రమైన ఏలూరు లో కలెక్టర్ వెట్రీ ఎల్వి చేతుల మీదుగా పెదపాడు మండలానికి చెందిన అధికారులు ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. చేసే పనిలో నిబద్ధత, క్రమశిక్షణకు మారుపేరు తెచ్చుకున్న అధికారులకు ఈ ప్రశంసా పత్రం లభించాయి. మండల వ్యవసాయ అధికారి ఎస్కె హమీం భాషా కు ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసి ప్రతిభ పుష్కరణ అందించారు. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కృష్ణ ప్రసాద్ కు ఉత్తమ ఉద్యోగిగా ప్రతిభా పురస్కారం లభించింది. తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మండల తహసిల్దార్ కోదండరాంకు ఉత్తమ ప్రతిభా పురస్కారం లభించింది. జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి చేతుల మీదుగా ప్రతిభా పురస్కాలను అందుకున్నారు.

# రథసప్తమి రథోత్సవంలో పాల్గొన్న మంత్రి - ఆలయ అభివృద్ధికి హామీ

## ప్రత్యేక పూజల్లో పాల్గొని రథాన్ని ప్రారంభించిన మంత్రి పార్థసారధి

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

సుమారు 1500 సంవత్సరాల చరిత్ర గల స్వయంభూ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామివారి రథసప్తమి రథోత్సవం ఆగిరిపల్లి గ్రామంలో భక్తుల నామస్మరణల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ రథోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మూడు సంవత్సరాల్లో సుమారు రూ.15 కోట్లతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, ఇప్పటికే రూ.3.50 కోట్లతో ఘాట్ రోడ్డును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం మౌలి



క వసతులు, భోజనశాలలు ఏర్పాటు చేసి ఆలయాన్ని రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఒకటిగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ముందుగా రథాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భక్తులు "లక్ష్మీనరసింహ గోవిందా గోవిందా" అంటూ నినాదాలు చేస్తూ రథాన్ని మాడవీధుల గుండా ఊరేగించారు. రథోత్సవం సందర్భంగా స్వచ్ఛంద సంస్థలు త్రాగునీటి సౌకర్యం కల్పించగా, యాదవ సంఘం వారు వేణు పొంగలి, యండూరు స్వామి సుమారు వెయ్యి మందికి టమాటా బాత్ ప్రసాదంగా పంపిణీ చేశారు. నూజివీడు గ్రామీణ సీఐ రామకృష్ణ పర్యవేక్షణలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయగా, ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ పిఎన్ వి ప్రసాద్, ఆలయ ఈ వో సిహెచ్ సాయి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కన బోయిన వేణు, పామర్తి నరసింహారావు, లక్ష్మీ విక్టర్ బాబు, మండల స్థాయి అధికారులు, మడుపల్లి గోపాల్, కూటమి నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి–కుకునూరు

మండల కేంద్రమైన కుక్కునూరులో ప్రతి గ్రామంలో ఆయా ప్రవేట్, ప్రభుత్వ , పార్టీ కార్యాలయాల ఎదుట మువ్వన్నెల జెండా ఎగురవేసి ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు . ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు ఎదుట ఆయా ప్రభుత్వ అధికారులు ఆయా పార్టీ కార్యాలయం ఎదుట ఆయా పార్టీ మండల అధ్యక్షులు మరియు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు , కళాశాలలు ఎదుట ఆయా ప్రధానోపాధ్యాయులు మువ్వెనల జెండాను ఎగరవేశారు ఇది ఇలా ఉండగా స్థానిక ప్రభుత్వ కార్యాలయాల ఎదుట జరిగిన రిపబ్లిక్ డే కార్యక్రమంలో కూటమి నాయకులు ములిశెట్టి నాగేశ్వరరావు వాడపల్లి



లక్ష్మాచార్యులు మణికంఠ మరియు వైసీపీ నాయకులు రావు వినోద్ కుమార్ పాల్గొన్నారు .ఈ ఏడాది నూతనంగా నిర్మించిన సిపిఐ పార్టీ కార్యాలయం ఎదుట సైతం ముప్వెన్నల జెండాను పార్టీ అధ్యక్షుడు కొన్నే లక్ష్మయ్య ఎగరవేశారు స్థానిక లిటిల్ స్టార్ హై స్కూల్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో చిన్నారులు స్వతంత్ర సమరయోధుల వేషధారణలో అలరించారు వీరందరి ఆధ్వర్యంలో లిటిల్ స్టార్ స్కూల్లో మువ్వన్నెల జెండా ప్రధానోపాధ్యాయులు ఆది సత్యనారాయణ ఎగరవేసి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు అనంతరం గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశలలూ మువ్వన్నెల జెండా ఎగురవేసిన అనంతరం చిన్నారులకు స్వీట్స్ పంచి నేటి బాలలే రేపటి పౌరులంటూ రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు అర్థమయ్యే రీతిలో వివరించారు కొందరు చిన్నారులు సైతం రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను వివరించడంతో అందరిని మంత్రముగ్ధుల్ని చేసింది

# ఆకట్టుకున్న పోలీసుల గౌరవ వందనం

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లాలో స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం పోలీసు శాఖకు చెందిన 8 విభాగాల కంటింజెంట్ లు కార్యక్రమ ముఖ్య అతిథి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కు పరేడ్ కమాండర్ ఆర్మడ్ రిజర్వు పోలీస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ జి.ఎస్. పి . పవన్ కుమార్ సారధ్యంలో గౌరవ వందనం అందించారు. ముందుగా ఆర్మడ్ రిజర్వు కంటింజెంట్ విభాగంలో ప్లాటూన్ కమాండర్ బి. నరేంద్ర కుమార్, యూ. హరిబాబు, టి.ఎన్ .ఎస్. ప్రసాద్, సిహెచ్. సుబ్బారావు సారధ్యంలో 2వ ఆర్మడ్ పోలీస్ బృందం, సివిల్ పోలీస్ కంటింజెంట్ (మెన్) విభాగం లో ప్లాటూన్



కమాండర్ కె. శారదా సతీష్, కె. చలపతి ఆధ్వర్యంలో సివిల్ పోలీస్ బృందం, సివిల్ పోలీస్ కంటింజెంట్ (వుమెన్) విభాగం లో ప్లాటూన్ కమాండర్ ఎస్. వల్లి పద్మ, ఎం. వరలక్ష్మి ఆధ్వర్యంలోని సివిల్ పోలీస్ బృందం, హోమ్ గార్డ్స్ కంటింజెంట్ విభాగం లో ప్లాటూన్ కమాండర్ వి. ఎస్. నారాయణ , డి. కనక రాజు ఆధ్వర్యంలోని హోమ్ గార్డ్స్ బృందం, 19 ఆంధ్ర బెటాలియన్ ఎన్ సి.సి.గర్ల్స్ కంటింజెంట్ విభాగంలో డి. విష్ణుప్రియ, జె. రమ్యశ్రీ ఆధ్వర్యంలో ఎన్ సి.సి.గర్ల్స్ కంటింజెంట్ 19 ఆంధ్ర బెటాలియన్ ఎన్ సి.సి.బాయ్స్ కంటింజెంట్ విభాగంలో జి. సుదీర్, కె. జగదీశ్ ఆధ్వర్యంలో ఎన్ సి.సి.బాయ్స్ కంటింజెంట్ బృందం, బ్యాండ్ కంటింజెంట్ విభాగంలో బ్యాండ్ మాస్టర్ సిహెచ్. విల్సన్ ఆధ్వర్యంలో బ్యాండ్ కంటింజెంట్ బృందం గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆర్మడ్ రిజర్వు పోలీస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ జి.ఎస్. పి . పవన్ కుమార్ కు కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. పి . ఎస్. కిషోర్ మెమెంటో అందజేశారు.

# స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

- మంత్రి రామానాయుడు.
- పాలకొల్లులో ఘనంగా గణతంత్ర వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన ఎందరో మహనీయులను ఆదర్శంగా తీసుకొని మెలగాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని పాలకొల్లులోని మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ జెండాను ఎగురవేసి



పోలీస్ వందనం స్వీకరించారు. అందరికీ మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు గణతంత్ర వేడుకల శుభాకాంక్షలు తెలుపుతూ ఎందరో మహానుభావులు ప్రాణాలు పణంగా పెట్టి దేశానికి స్వాతంత్ర్యాన్ని, స్వేచ్ఛ వాయువులను పీల్చుకునేలా తీసుకు వచ్చారన్నారు. నాటి బ్రిటీష్ అరాచక పాలనను మరిపించిన, వైసీపీ నిరంకుశ నియంతృత్వ దుష్ట పాలనను అంతమొందించి రాష్ట్ర ప్రజలు నిజమైన గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రజల రక్షణగా దేశ ఏకత్వాన్ని కాపాడుతుందన్నారు. దేశ నాయకులు అందించిన త్యాగ ఫలాలను ప్రజాస్వామ్య పద్ధతిలో అందుకునేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకే రాష్ట్ర అభివృద్ధి 50 ఏళ్ళు వెనక్కి పోయిందన్నారు. 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యం చంద్రబాబు కృషి చేస్తున్నారు. ప్రధాని మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల కలయికతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమాంధ్రప్రదేశ్ గా వర్ధిల్లుతుందని మంత్రి తెలిపారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, నాయకులు పిచ్చెట్టి బాబు, జీవి,ఉన్నమట్ల కబర్ది,బోనం నరసయ్య,తులా రామలింగేశ్వరరావు,,మహమ్మద్ జానీ, మీసాల రాము, , రుద్రరాజు సత్యనారాయణ రాజు, మామిడిశెట్టి పెద్దిరాజు,కడలి గోపి,ఎల్లపు లోకేష్, సత్యనారాయణ,దేవరపు దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదులో రాష్ట్రస్థాయి గుర్తింపు పొందిన పశ్చిమ గోదావరి జిల్లా

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్ చదలవాడ నాగరాణి



ప్రజా భూమి ప్రతినిధి–భీమవరం

అత్యధిక ఓటర్ల నమోదు సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడంతో పశ్చిమ గోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణంగా నిలిచింది. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి చదలవాడ నాగరాణి ఈ విశిష్ట సాధనకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా ఈ అవార్డును ఆమె స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతస్థాయి ఎన్నికల అధికారులు, ప్రభుత్వ పెద్దలు పాల్గొన్నారు. కలెక్టర్ నాగరాణి నాయకత్వంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం విస్తృత స్థాయిలో ఓటర్ అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక నమోదు శిబిరాలు, ఇంటింటి తనిఖీలు నిర్వహించింది. ముఖ్యంగా తొలిసారి ఓటు వేయనున్న యువత, మహిళలు, వలస కార్మికులు తదితర వర్గాలను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన ప్రత్యేక ప్రచార కార్యక్రమాల ఫలితంగా పశ్చిమ గోదావరి జిల్లా రాష్ట్రంలోనే అత్యధిక ఓటర్ల నమోదు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఈ విశేష ప్రదర్శనకు గుర్తింపుగా ఎన్నికల సంఘం ఈ అవార్డును ప్రకటించింది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్, రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్?లతో కలిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్ నాగరాణికి అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, జిల్లా ఎన్నికల అధికారులు, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), ఫీల్డ్ సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తల సమిష్టి కృషి వల్లే ఈ ఘనత సాధ్యమైందని తెలిపారు. ఈ ప్రోత్సాహంతో భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పని చేసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ విజయం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో పశ్చిమ గోదావరి జిల్లా చూపుతున్న నిబద్ధతకు నిదర్శనంగా విస్తృతంగా ప్రశంసలు అందుకుంటోంది.

## జీలుగుమిల్లి తహసీల్దారి కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

జీలుగుమిల్లి తాసిల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని తాసిల్దార్ ఉదయ నాయక్ జెండా ఎగరవేశారు. 12 పంచాయతీలలోని వీఆర్వోలు, వీఆర్ఏలు సిబ్బంది పాల్గొన్నారు. జీలుగుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెండా ఎగరవేశారు. వివిధ పాఠశాలలలో, కార్యాలయాలలో అధికారులు ప్రజాప్రతినిధులు జండా వందన స్వీకరించారు



## వేలేరుపాడులో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి–వేలేరుపాడు

77వ గణతంత్ర వేడుకలు సోమవారం వేలేరుపాడు మండలంలో ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పతాక ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఆయా కార్యాలయాల అధికారులు నాయకులు స్వాతంత్రం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంస పత్రాలు అందుకున్న ఉత్తమ అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి–కుకునూరు

77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కేంద్రమైన ఏలూరులో కలెక్టర్ వెట్రిసెల్వి చేతుల మీదుగా కుక్కునూరు మండలానికి చెందిన ముగ్గురు అధికారులు ఉత్తమ ఉద్యోగ ప్రశంస పత్రాలు అందుకున్నారు . పనిలో నిబద్ధత క్రమశిక్షణలో మారుపేరు తెచ్చుకున్న కుకునూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబుకు మరియు ఉత్తమ మండల వ్యవసాయ అధికారి గా రెంటపల్లి బాలాజీ కు ఉత్తమ ప్రశంస పత్రాలను కలెక్టర్ వెట్రిసెల్వి చేతుల మీదుగా అందించారు అదేవిధంగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగిగా అమర్ దేవన కు జిల్లా పరిషత్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా శ్రీమతి గంట పద్మశ్రీ ప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు . కుక్కునూరు మండలానికి చెందిన ఇంతమంది అధికారులకు ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాలు అందుకున్నందుకు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు

## పెదపాడు మండలంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు.




ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రమైన పెదపాడు లో అధికారులు ఘనంగా నిర్వహించారు. మండల ఎమ్మార్వో ఏ కృష్ణ జ్యోతి తాసిల్దార్ కార్యాలయం వద్ద మువ్వన్నెల జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుక విశిష్టతలను వివరించారు. పోలీస్ స్టేషన్ వద్ద పెదపాడు ఎస్ఐ పి.శ్రీను జాతీయ జెండాను ఎగురవేసి నేడు ప్రజలు జరుపుకుంటున్న 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆనాడు గణతంత్ర దినోత్సవం కోసం పోరాడిన అమరవీరులు నాయకులు గూర్చి వివరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అహ్మద్ హమీద్ జామ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు అధికారులు పళ్ళు, మిఠాయిలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశేష సేవలకు ఎక్సైజ్ అధికారులకు ప్రశంసా పత్రం



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అమలు చేసిన "సారా మాన్పించి – ప్రజల్లో మార్పు" కార్యక్రమం ద్వారా అక్రమ మద్యం నిరోధం, సారా తయారీ మాన్పింపు మరియు బాధిత కుటుంబాలకు జీవనోపాధి కల్పన దిశగా విశేష సేవలు అందించినందుకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ. మస్తానయ్యకు ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అక్రమ మద్యం నిర్మూలనలో కీలక పాత్ర పోషించిన మస్తానయ్య సేవలను అధికారులు ప్రత్యేకంగా ప్రశంసించారు. అలాగే అక్రమ మద్యం నిరోధక చర్యల్లో చురుకుగా పాల్గొని విధులను సమర్థవంతంగా నిర్వహించినందుకు సబ్ ఇన్స్పెక్టర్ ఎం. ప్రసాద్ ఎక్సైజ్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం స్వీకరించారు. అక్రమ సారాకు అడ్డుకట్ట వేయడమే కాకుండా బాధిత కుటుంబాలను ప్రధాన జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమం సామాజిక పరివర్తనకు దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

## జాతీయ జెండాకు సెల్యూట్ చేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి–కామవరపుకోట

కామవరపుకోట తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు. ఈ సందర్భంగా కార్యాలయాల ఆవరణలో ఉన్న మహాత్ముని విగ్రహాలకి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించి మహనీయులు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు ,విద్యార్థులు కూటమి నాయకులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తడికలపూడి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ చిన్నారావు జండా వందనం స్వీకరించారు. కామవరపుకోట మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో గవరరాజు జెండా ఎగరవేశారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మేడవరపు విజయలక్ష్మి అశోక్ శ్రీనివాస్ రావు జెండా ఎగరవేశారు. రాకింపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భీమరాజు జండా ఎగరవేశారు. మండలంలోని వివిధ కార్యాలయాలలో ప్రజా ప్రతినిధులు అధికారులు జండా వందన స్వీకరించారు.

# ప్రజాభూమి

జనరల్ 14

మంగళవారం 27, జనవరి 2026



## ఆత్మీయ వేదిక - ఆనంద గీతిక



ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 విద్యాసంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం తమ పాఠశాల ప్రాంగణంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎన్నో సంవత్సరాల తరువాత కలుసుకున్న సహచరులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరిస్తూ తమ బాల్య జ్ఞాపకాలను తలుచుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ముందుగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువర్యులను సాదరంగా సన్మానించి వారి ఆశీర్వాదాలు స్వీకరించారు. అనంతరం భోజన కార్యక్రమం నిర్వహించగా, తర్వాత తమ ప్రస్తుత జీవన ప్రయాణాలు, వృత్తి పరమైన అంశాలపై పరస్పరం చర్చించుకున్నారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి, ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తామని పూర్వ విద్యార్థులు వెల్లడించారు. ఈ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన పలగాని రామకృష్ణ, షేక్ నాగులు మీరా, ఇలియాస్, వై. ప్రసన్న కుమార్?లను సహచర విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రజల యొక్క స్వేచ్ఛ స్వాతంత్రమే గణతంత్ర దినోత్సవం




ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

భారతదేశం సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా ఏర్పడిన రోజే గణతంత్ర దినోత్సవం అని మాంటిస్సోరి స్కూల్ కరస్పాండెంట్ వి.వి.అనీష్ తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో కరస్పాండెంట్ అనీష్ జెండా ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులు ప్రత్యేక కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అనీష్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే స్వాతంత్ర్యమని దాని ద్వారా దేశంలో ప్రజలు స్వేచ్ఛ, స్వతంత్ర కలిగి ఉండాలనే భావంతో రాజ్యాంగాన్ని రూపొందించి అమలుపరచిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పిల్లలు చేపట్టిన దేశ నాయకుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి పాటలకు విద్యార్థినీ విద్యార్థులు నృత్యం చేశారు. అనేకమంది విద్యార్థులు గణతంత్ర దినోత్సవం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా సమాచార పౌర సంబంధాల కార్యాలయ అధికారులకు , సిబ్బందికి గణతంత్ర దినోత్సవ ప్రశంసలు







ప్రజా భూమి ప్రతినిధి- రాజమహేంద్రవరం

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయానికి చెందిన అధికారులు, సిబ్బంది ఉత్తమ సేవలకుగాను ప్రశంసించి ధ్రువ పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. లక్ష్మీ నారాయణ, డివిజనల్ పౌర సంబంధాల అధికారి ఎం. లక్ష్మణా చార్యులు, సీనియర్ అసిస్టెంట్ ఎం. కృష్ణ వేణి, డ్రైవర్ బి. వెంకట రమణలు జిల్లా కలెక్టర్ మేఘా స్వరూప్ చేతుల మీదుగా ఉత్తమ అధికారి, ఉద్యోగి ప్రశంస పత్రాలను స్వీకరించారు.ప్రభుత్వ కార్యక్రమాల సమాచారాన్ని సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కీలక పాత్ర పోషిస్తున్నదని జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే విధమైన నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

# భారత రాజ్యాంగ మార్గంలో నడవడమే నిజమైన దేశభక్తి

- రాజ్యంగ విలువలు, హక్కులు కాపాడుకోవాలి.
- రాజ్యంగ గౌరవమే భారతదేశ ప్రతిష్ట.
- పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన మంత్రి సుభాష్.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దాని బాటలో నడవడమే నిజమైన దేశభక్తి అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ జాతీయ జెండాను ఆవిష్కరించి త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం అంటే అధికారానికి కాదు, బాధ్యతకు గుర్తు, హక్కులకు మాత్రమే కాదు, కర్తవ్యాలకు గుర్తు అని స్పష్టం చేశారు. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగం భారత ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మౌలిక విలువలను అందించిందన్నారు.స్వాతంత్ర్య సమర యోధుల రక్త త్యాగాల ఫలితంగానే నేడు భారతదేశం ప్రజాస్వామ్య గణతంత్రంగా వెలుగొందుతోందని, ఆ విలువలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి ధర్మమని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, జాతీయ భావనను బలోపేతం చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలి అని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో, రాజ్యాంగ గౌరవంలో తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రజల హక్కుల కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ స్ఫూర్తితో జరుపుకున్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - రావులపాలెం శ్రీ చైతన్య పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రీజినల్ ఇంచార్జ్ ఆర్.ఐ. నరేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ జగదీష్ జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను విద్యార్థులు అనుసరించాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ గీతాలు, ఫ్యాన్సీ డ్రెస్సులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ నాగేంద్ర, సీ బ్యాచ్ ఇంచార్జ్ వై.ఎస్.ఎన్. మూర్తి, ఏవో రాజు, ప్రైమరీ ఇంచార్జ్ కుమారి, ప్రీ-ప్రైమరీ ఇంచార్జ్ రాజేశ్వరి తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సేవా అవార్డ్ అందుకొన్న కాశీ అన్నపూర్ణా దేవి సేవా సంస్థ



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో సోమవారం రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా స్థాయి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వారికి అవార్డులు ప్రదానం చేశారు. సామాజిక సేవల రంగంలో విశేష సేవలు అందిస్తున్న శ్రీ కాశీ అన్నపూర్ణా దేవి సేవా సంస్థకు జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ సేవా అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డును సంస్థ ప్రెసిడెంట్ గొలుగూరి సతీష్ రెడ్డి, సెక్రటరీ మల్లిడి మాధవి లు కలెక్టర్ చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని నిరంతరం సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలు మరింత మంది ముందుకు రావాలని ఆకాంక్షించారు. శ్రీ కాశీ అన్నపూర్ణా దేవి సేవా సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడ నివాసంలో వైసీపీ అనుబంధం విభాగాల కమిటీ సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో నియోజవర్గ సమన్వయ సమావేశం సోమవారం కిర్లంపూడి లోని ముద్రగడ స్వగృహంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ పరిశీలకులు ఒమ్మి రఘురాం హాజరయ్యారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో 10255 మంది వైసీపీ అనుబంధ విభాగ సభ్యులుగా ఉన్నారని ముద్రగడ గిరిబాబు తెలిపారు . వైయస్సార్ పార్టీ అనుబంధ విభాగ కమిటీలు ప్రత్తిపాడు నియోజకవర్గంలో క్రియాశీలంగా వ్యవహరించాలని నాయకులను ముద్రగడ గిరిబాబు కోరారు .రానున్న రోజుల్లో వైసీపీ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని, క్రియాశీలంగా వ్యవహరించే ప్రతీ ఒక్క వైసీపీ కార్యకర్తకు, వైయస్ జగన్ సముచిత స్థానం కల్పిస్తారని ముద్రగడ గిరిబాబు,ఒమ్మి రఘురాం తెలిపారు.

## ఆలమూరు ఎస్‌బీ హెడ్ కానిస్టేబుల్‌కు ప్రశంస పత్రం



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆలమూరు - డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు సమాచారాన్ని సేకరించడంలో అలసత్వం లేకుండా అహర్నిశలు కృషి చేసిన ఆలమూరు ఎస్‌బీకి చెందిన హెడ్ కానిస్టేబుల్ బి. అక్కు నాయుడును జిల్లా యంత్రాంగం ఘనంగా సత్కరించింది. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆయన సేవలను గుర్తించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా హెడ్ కానిస్టేబుల్ బి. అక్కు నాయుడుకు ప్రశంస పత్రాన్ని అందజేశారు.

## మామిడాడలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ప్రతిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం పట్టణంలో విశ్వ హిందూ పరిషత్, జిల్లా సంస్కృతిక విభాగ్ ప్రముఖ్ కటకం కిరీటి బాబు ఏలేశ్వరం ప్రఖండ లో గల మామిడాడ గ్రామం లో ప్రప్రథమం గా ఆ ఊరు. విశ్వహిందూ పరిషత్తు సభ్యులు తోనూ, గ్రామ పెద్దల తోనూ సత్సంగం ఏర్పాటు చేసి విశ్వ హిందూ పరిషత్ యొక్క ఆవిర్భావం గూర్చి ఆశయాలు గూర్చి సంఘము చేసిన పనులు పైన వారు చేయవలసిన పనులు పైన ఆ గ్రామములో గల శ్రీ కృష్ణ ఆలయం లో వారు వివరించారు.వారు వివరించిన అంశాలు హిందూ ధర్మ పరి రక్షణ, గో సంరక్షణ, ఇతర ఎడారి మతాల నుండి హిందూ మతాన్ని ఏ విధంగా కాపాడాలి, మన సంస్కృతిని ఎలా కాపాడుకోవాలో తెలిపారు . హిందూ ఆలయాలను ఏ విధంగా సంరక్షించుకోవాలో వారికీ ఈ సందర్భంగా చెప్పారు . అలాగే నేటి రాజకీయాలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో మామిడాడ గ్రామ విశ్వ హిందూ పరిషత్తు అధ్యక్షులు పప్పు సుబ్రహ్మణ్యం. బుద్దేటి సాక్షి, సూరిశెట్టి రామ బుజ్జి, వేగి పద్మ, ఎస్ కనక లక్ష్మి, అడ్డాల కుమారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉత్తమ జిల్లా అధికారిగా తూతిక శ్రీనివాస విశ్వనాథ్



ప్రజా భూమి ప్రతినిధి-రంపచోడవరం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకం అమలులో జిల్లాలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను పోలవరం జిల్లా ఉత్తమ జిల్లా అధికారిగా తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఎంపికయ్యారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో అట్టహాసంగా జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, ఇతర అధికారులు చేతులు మీదుగా శ్రీనివాస విశ్వనాథ్ ఉత్తమ జిల్లా అధికారిగా అవార్డు అందుకున్నారు. రంపచోడవరం డివిజన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టరుగా భాధ్యతలు తీసుకున్న నాటినుండి ఉపాధిహామీ పథకం శ్రామికులకు మేలు జరిగేవిధంగా వారి సంక్షేమానికి శ్రీనివాస విశ్వనాథ్ కృషి చేసారు. భారత రక్షణ రంగం (నేవీ)లో 15 సంవత్సరాలు పనిచేసిన తర్వాత శ్రీనివాస విశ్వనాథ్ గ్రూప్ - 1లో ఎంపికై అనతికాలంలో మంచి అధికారిగా పేరు సంపాదించడమే కాక, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు, పేదలకు అందజేయడంలో ముందుంటూ పలువురు ప్రశంసలు అందుకున్నారు. ఉద్యోగ విధులతో పాటుగా సామజిక సేవలో చురుకుగా పాల్గొనే శ్రీనివాస విశ్వనాథ్ పేదల మనిషిగా పేరు పొందారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దివ్యంగ, వితంతు, వృద్దాప్య, చేనేత, గీత సామజిక భద్రతా పింఛను పథకానికి 'ఎన్టీఆర్ భరోసా' అనే పేరును వీడియో కాన్ఫరెన్సులో సూచించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు అందుకుని రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందారు. సమాజానికి, పేదలకు ఎన్నో సేవలు అందిస్తున్న ఎపిడి శ్రీనివాస విశ్వనాథ్ కు గతంలో అమెరికాలోని దాన సంస్థ 2014లో 'వారియర్ అఫ్ పూర్' పురష్కారం ఇచ్చి సత్కరించింది. అలాగే 2015లో సోషల్ సర్వీస్ విభాగంలో శ్రీనివాస విశ్వనాథ్ విశ్వకళా మండలి నుండి 'ట్రూ ఇండియన్' అవార్డు అందుకున్నారు. అంతేకాకుండా శ్రీసత్యసాయి సేవ పురష్కారం, సర్ ఆర్థర్ కాటన్ జాతీయ పురష్కారం, గత గోదావరి మహాపుష్కరాలలో ఉత్తమ అధికారిగా ప్రభుత్వం నుండి, దళిత, గిరిజన, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ సామజిక న్యాయం కోసం పనిచేస్తున్నారని 2016లో హైదరాబాద్, సుందరయ్య కేంద్రంలో అంబేద్కర్ జాతీయ పురష్కారం ఇలా పలు సంస్థల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక పురష్కారాలు అందుకున్నారు. శ్రీనివాస విశ్వనాథ్ సేవలను గుర్తించి అమెరికాలోని అంద్రూస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించారు. ప్రస్తుతం పోలవరం జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హోదాలో శ్రామికులకు సకాలంలో పని కల్పిస్తూ, శ్రామికులు చేసిన పనికి జిల్లాలో అత్యధిక వేతనాలు కల్పిస్తూ జీ-రామ్-జీ పథకాన్ని క్షేత్రస్థాయిలో ఆదివాసీలకు ఉపయోగపడేవిధంగా కృషి చేస్తున్నందుకు గాను శ్రీనివాస విశ్వనాథ్ ఉత్తమ జిల్లా అధికారిగా ఎంపిక అయ్యారు. సందర్భంగా ఎపిడి శ్రీనివాస విశ్వనాథ్ ను పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు ప్రశంసించారు.

# జిల్లాను అన్ని రంగాలలో ప్రగతిపథంలో ఉంచేందుకు అందరూ పునరంకితమవ్వాలి

- ఏలూరు జిల్లాలో అంబరాన్నంటిన గణతంత్ర దినోత్సవ సంబరాలు.
- జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లాను అన్ని రంగాలలో ప్రగతిపథంలో ఉంచేందుకు అందరూ పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలుచేసి, స్వరాజ్య యజ్ఞంలో తమ ప్రాణాలను అర్పించిన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను మననం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంక్షేమంతో పాటు, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు గా ప్రభుత్వం సుపరిపాలన చేస్తోందన్నారు. స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ కార్యాచరణకు ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా జిల్లాలోని 71 వేల 876 బంగారు కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు 5 వేల 519 మార్గదర్శకులను గుర్తించామన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా 1, 60, 968 రైతులకు 213. 31 కోట్ల రూపాయలు పిఎం కిసాన్, అన్నదాతా సుఖీభవ ఆర్థిక సహాయం అందించామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 52 కిసాన్ డ్రోన్లు, 4. 8 లక్షల విలువైన యంత్ర పరికరాలను 915 మంది రైతులకు 2.89 కోట్ల రాయితీపై అందించామన్నారు. ఖరీఫ్ లో 46 వేల 995 మంది రైతులనుండి 4. 15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 920 కోట్ల రూపాయలకు పైగా రైతుల కాతలకు 24 గంటల లోగా జమచేశామన్నారు. జిల్లాలో పిఎంఎఫ్ ఎంఈ పథకంలో 50 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించామన్నారు. జిల్లాలో కోకో పంట నాణ్యతా ప్రమాణాలు పెంచేందుకు 2000 ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు చేశామన్నారు. గోకులం పథకంలో 752 షెల్టర్లు నిర్మిస్తున్నాము. తమ్మిలేరు పై బలివే గ్రామం వద్ద 18. 30 కోట్ల రూపాయలతో చెక్ డాం - కం డబుల్ లైన్ బ్రిడ్జ్ నిర్మించామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ లో కుడి ప్రధాన కాలువ పనులు 92. 79 శాతం పూర్తి అయ్యాయన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 446 టిఎంసి ల గోదావరి జలాలను కృష్ణా నదికి మళ్ళించామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి త్వరితగతిన అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో 258 కోట్ల రూపాయలతో రోడ్ల పనులు చేపట్టామన్నారు. మెగా 22ఏ భూ సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి ఇంతవరకు 1399 కేసులు పరిష్కరించి 219. 56 ఎకరాల భూములను 22ఏ జాబితా నుండి తొలగించామన్నారు. మీ భూమి- మీ హక్కు కార్యక్రమం ద్వారా సవరించిన భూమి వివరాలతో క్యు ఆర్ కోడ్, రాజముద్రతతో జిల్లాలోని 77వ్ వేల 500 మంది రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన కింద జిల్లాలో 6 వేల 503 మంది వినియోగదారులు 19 మెగా వాట్స్ సోలార్ పానెల్స్ ఏర్పాటుచేసుకోవడంతో రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. జిల్లాలోని 83 వేల 233 మంది నిరుపేదలకు 1516 కోట్ల రూపాయలతో గృహాలు మంజూరు చేశామని, వీటిలో 45 వేల 737 గృహాలు పూర్తిచేశామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రజల ఇంటివద్దకు వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో లక్షా 4 వేల 203 విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని, కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామన్నారు. వికసిత భరత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ కింద 92 లక్షల 14 వేళా పనిదినాలు కల్పించి 258 కోట్ల 25 లక్షల రూపాయలు వేతనాలుగా చెల్లించామన్నారు. 2 లక్షల 59 వేళా 151 మందికి 113. 68 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లుగా అందిస్తున్నామన్నారు. 11 వేల 749 స్వయం సహాయక సంఘాలకు 1043. 27 కోట్ల రూపాయలు రుణాలుగా అందించామన్నారు. గిరిజన గ్రామాలలో అమలుచేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు గాను కేంద్ర ప్రభుత్వం నుండి "ధర్తీ ఆబగా జనాభాగీదారి అభియాన్" అవార్డును సాధించామన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి నిధులు 7. 94 కోట్ల రూపాయలతో 81 పనులు చేపడుతున్నామన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా ఇటీవల వైజాగ్ లో జరిగిన పార్టనర్షిప్ సమ్మిట్ జిల్లాలో 679. 39 లక్షల రూపాయలతో చేపట్టనున్న పరిశ్రమలకు సంబంధించి పారిశ్రామికవేత్తలతో ఎంఓయూ చేసుకున్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 57 జాబ్ మేళాలు నిర్వహించి 4182 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమం ద్వారా జిల్లాలోని 84 గిరిజన గ్రామాలల్లో 18 కోట్ల 80 లక్షల రూపాయలతో 460 మౌలిక సదుపాయాల పనులు చేపడుతున్నామన్నారు. జిల్లాలో మావోయిస్టుల కదలికలపై గట్టి నిఘా ఉంచి 15 మంది మావోయిస్టుల అరెస్ట్ చేశామని, డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ నేరస్తులను పట్టుకున్నామన్నారు. దీనితో ఏలూరు జిల్లా పోలీసులకు దేశంలోనే గుర్తింపు వచ్చిందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ , జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, తహసీల్దార్ గాయత్రి, సెట్ వెల్ సిఇఓ కె. ప్రభాకర రావు, డిఎస్ డివో అజీజ్, వివిధ శాఖల అధికారులు, కళాశాల, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని అనుసరించి నడవడమే నిజమైన దేశభక్తి

**మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎంపిడివో.**

**కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి.**



భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దాని బాటలో నడవడమే నిజమైన దేశభక్తి అని కాజులూరు ఎంపీడీవో జె.రాంబాబు పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కాజులూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో రాంబాబు జాతీయ జెండాను ఆవిష్కరించి త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగం భారత ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మౌలిక విలువలను అందించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల రక్త త్యాగాల ఫలితంగానే నేడు భారతదేశం ప్రజాస్వామ్య గణతంత్రంగా వెలుగొందుతోందని, ఆ విలువలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి ధర్మమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొని తదితరులు గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ స్ఫూర్తితో జరుపుకున్నారు.

# గొల్లపాలెం ఎస్ ఐ మోహన్ కుమార్ కు జిల్లా ఉత్తమ అవార్డు.

**పలువురు అభినందనలు.**

**కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి.**



గొల్లపాలెం సబ్ ఇన్స్పెక్టర్ ఎం.మోహన్ కుమార్ కు జిల్లా ఉత్తమ అధికారిగా 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 2026 సంవత్సరంలో జిల్లా స్థాయి అవార్డు లభించింది. ఈ అవార్డును కాకినాడ జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా ఎస్పీ, ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

మోహన్ కుమార్ ప్రస్తుతం కాజులూరు మండలం గొల్లపాలెం ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్నారు. ఎస్ ఐ మోహన్ కుమార్ విధినిర్వహణలో కాజులూరు మండలంలో ఆయన చేసిన సేవలకు ఈ గుర్తింపు లభించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాజులూరు మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, సహసర ఉద్యోగులు అవార్డు గ్రహీత మోహన్ కుమార్ ని అభినందించారు. అలాగే తన సేవలను ప్రోత్సాహించిన అందరికీ ఈసంధర్భంగా ఎస్ఐ మోహన్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# మోడరన్ విద్యాసంస్థలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**

రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.



ఈ సందర్భంగా జి.వి రావు జాతీయ పతకాన్ని ఎగురవేశారు. అనంతరం జివి రావు మాట్లాడుతూ.... బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 150 మంది స్టూడెంట్స్ చేతబూనిన 300 అడుగుల జాతీయ పతాకాన్ని పురవీధులలో ఎగురవేసినట్లు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత మన దేశాన్ని అగ్రగామిగా నిలపాలని విద్యార్థులకు అయన పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశం మనదని రావు ఈ సందర్బంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మోడరన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ చేతులు మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్ సిసి రత్నాకర్

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి,**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 77 గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ సి సి



రత్నాకర్ కు ప్రసంసా పత్రం అవార్డులు అందుకున్నారు. ఉత్తమ సేవలకు స్ఫూర్తిగా అవార్డులు ఈ ప్రసంసా పత్రాలు అందు కున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి .డిఆర్ఓ కొత్త. మాధవి తదితరులు పాల్గొన్నారు,

# సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ కు గవర్నర్ ప్రశంసలు

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి**

సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చే ప్రశంసలు అందుకున్నారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ భవన్లో జరిగిన



"ఎ ట్ హోమ్" కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వాసంశెట్టి సత్యం సోమవారం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ కు సత్యం వాసంశెట్టి పౌండేషన్ ద్వారా మెమంటో అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పీకర్ రఘురామకృష్ణశీ రాజు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణ పలువురు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా సమాజానికి అందిస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలకు గాను గవర్నర్ ఎట్ హోం కార్యక్రమానికి ఆహ్వానం అందడం తెలిసిన విషయమే. ఈ అరుదైన గౌరవంతో సమాజం పట్ల మరింత బాధ్యత పెరిగిందని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వ్యాఖ్యానించారు.

# విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు స్కేల్స్ అందజేత.


**ప్రజాభూమి ప్రతినిధి ఏటపాక**



చదువుతో మాత్రమే ఉన్నత శిఖరాల అధిరోహణ సాధ్యమని, విద్యావంతులు దేశానికి అవసరమని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని గౌరీదేవిపేట సచివాలయం, ప్రైమరీ హెల్త్ సెంటర్, మండల ప్రాథమిక పాఠశాల గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి బుడిపిటి నాగార్జున ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పోలీస్, కేశబోయిన ప్రసాద్ సహకారంతో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు స్కేల్స్ వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంగేశ్వరరావు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో చదువులు పూర్తి చేయకుండా ఇళ్లకే పరిమితం ఐన వారందరికీ అవగాహన కల్పిస్తూ చదువులు కొనసాగించేందుకు నాగార్జున చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, సాంఘీక సంక్షేమ శాఖ సంరక్షకుడు పవన్ కుమార్, సర్పంచ్ శివకనకరాజు, ఉప సర్పంచ్ మడకం నరసింహారావు, పాఠశాల చైర్మన్ సుధాకర్, వసంతాల శివకుమార్, ఆకుల నాగేంద్రరావు, అమరవరపు రాము, ముక్కెర భద్రారావు, మల్లెల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ వైద్య అధికారి అవార్డు గ్రహీత -- పాలింగి సౌమ్య

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**



ఆత్రేయపురం - ఆత్రేయపురం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్?గా విశేష సేవలు అందిస్తున్న పాలింగి సౌమ్య కి గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రత్యేక గుర్తింపుగా జిల్లా ఉత్తమ వైద్య అధికారి అవార్డు అందించబడింది. ఈ అవార్డు జిల్లా కలెక్టర్ రావిరాల మహేశ్ కుమార్ చేతుల మీదుగా ఆమెకు ప్రదానం చేయబడింది. డాక్టర్ సౌమ్య ప్రాంతీయ ఆరోగ్య సేవల అభివృద్ధికి, వైద్య సేవల నాణ్యత పెంపుకు చేసిన సేవలకు ఈ గుర్తింపు లభించిందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు జిల్లా అధికారులు, స్నేహితులు, సహచరులు శుభాకాంక్షలు తెలిపారు.

# తూర్పు లక్ష్మీపురం గ్రామ అభివృద్ధి అధికారికి ఉత్తమ పురస్కారం

**జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం**

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



77 వ గణతంత్ర దినోత్సవం సందర్భముగా ఉత్తమప్రతిభ కనబరచిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభా పురస్కారాలు అందించారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామ అభివృద్ధి అధికారి రాగతి వీరబాబుకు ఉత్తమ గ్రామ అభివృద్ధిఅధికారి గా ఎంపికయ్యారు. కాకినాడ జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా యస్ పి బిందు మాధవ్ చేతులు మీదుగా వీరబాబుకి ప్రశంసా పత్రాన్ని సోమవారం అందజేశారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్ చేతులు మీదుగా ప్రతిభా పురస్కారము అదుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ ప్రతిభా పురస్కారం వల్ల నా పై బాధ్యత మరింత పెంచిందని తెలిపారు. తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఈ సందర్బంగా రాగతి వీరబాబు తెలిపారు.

# దుర్గా ప్రసాద్ కు జిల్లా ఉత్తమ అవార్డు.

**పలువురు అభినందనలు.**

**కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి.**



కాకినాడ జిల్లా ఉత్తమ గ్రామ వ్యవసాయ సహాయకుడుగా ఓలేటి దుర్గా ప్రసాద్ కు 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 2026 సంవత్సరంలో జిల్లా స్థాయి అవార్డు లభించింది. ఈ అవార్డును కాకినాడ జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా ఎస్పీ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. దుర్గా ప్రసాద్ ప్రస్తుతం కాజులూరు మండలం టి.మామిడాడ రైతు సేవా కేంద్రాలో వ్యవసాయ సహాయకులు గా పనిచేస్తున్నారు. ప్రసాద్ విధినిర్వహణలో అక్కడ రైతులకు చేసిన సేవలకు ఈ గుర్తింపు లభించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్బంగా దుర్గా ప్రసాద్ ని కాజులూరు వ్యవసాయ అధికారి వి అశోక్, టి మామిడాడ ప్రజలు, సహసర ఉద్యోగులు అవార్డు గ్రహీత దుర్గా ప్రసాద్ ని అభినందించారు. అలాగే తన సేవలను ప్రోత్సాహించిన అందరికీ ఈసంధర్భంగా దుర్గా ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

# మండలం ఉద్యాన శాఖ అధికారికి ఉత్తమ ప్రశంసా పత్రం.

**జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం**

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



గణతంత్ర దినోత్సవం సదర్భంగా ఉత్తమప్రతిభ కనబరచిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభా పురస్కారాలు సోమవారం అందించారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం ఉద్యాన శాఖ అధికారిని కె దివ్యశ్రీ ఉత్తమ మండల ఉద్యాన వనశాఖ అధికారినిగా ఎంపికయ్యారు, కాకినాడ జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్, చేతులు మీదుగా జిల్లా యస్ పి బిందు మాధవ్ సమక్షంలో ప్రశంసా పత్రాన్ని అందజేశారు. జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ చేతులు మీదుగా ప్రతిభా పురస్కారము అదుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ ప్రతిభా పురస్కారం వల్ల నా పై బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఈసందర్భగా దివ్యశ్రీ తెలిపారు.

# తహసిల్దార్ దివాకర్ కు ప్రశంసా పత్రాలు

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలువురు కి ప్రసంసా పత్రాలు అవార్డులు అందు కున్నారు. అమలాపురం తహసీల్దార్ వాసా సామ్యూల్ దివాకర్ సెంట్రల్ పోలీస్ పిసి 3585 ఎం హరిబాబు కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వారుచేసిన ఉత్తమ సేవలకు స్ఫూర్తిగా ఈ అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా. జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి .డిఆర్ఓ కొత్త. మాధవి తదితరులు పాల్గొన్నారు

# ప్రజాసేవకు గుర్తింపుగా మద్దా వికాష్‌కు జిల్లాస్థాయి సామాజిక సేవా అవార్డు.

**ఎంపీ ఉదయ శ్రీనివాస్ అభినందనలు.**

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



కాకినాడ జిల్లాలో సామాజిక సేవలలో ముందు ఉంటూ అందించిన సేవలకుగాను యువ సేవకుడు మద్దా వికాష్ కు 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 2026 సంవత్సరంలో జిల్లా స్థాయి సామాజిక సేవ అవార్డు లభించింది. ఈ అవార్డును కాకినాడ జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా ఎస్పీ లో చేతుల మీదుగా ప్రదానం చేశారు. వికాష్ ప్రస్తుతం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సామాజిక సంక్షేమం, ప్రజా సమస్యలపై చొరవతో నిర్వహించిన సేవలకు ఈ గుర్తింపు లభించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు ఉదయ శ్రీనివాస్ అవార్డు గ్రహీత వికాష్?ను అభినందించారు. అలాగే తన సేవలకు ఎప్పటికప్పుడు ప్రోత్సాహం అందించినందుకు ఎంపీ ఉదయ శ్రీనివాస్కి వికాష్ ఈసంధర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తన సేవా కార్యక్రమాలకు సహకరించిన అధికారులు, సహచరులు, మిత్రులు తదితరుల ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవార్డు మరింత బాధ్యతతో ప్రజాసేవ చేయడానికి ప్రేరణగా నిలుస్తుందని అవార్డు గ్రహీత మద్దా వికాష్ పేర్కొన్నారు.

# ఆజాద్ ఫౌండేషన్‌కు ఉత్తమ సేవా ప్రశంసాపత్రం

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి,**



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం జీఎంసీ బాలయోగి స్టేడియంలో సోమవారం ఘనంగా నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో, జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా ఆజాద్ ఫౌండేషన్కు ఉత్తమ సేవా ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షులు ఆజాద్ నాగ సుధ కొండ, సెక్రటరీ ఈవని విశ్వేశ్వర శర్మ, సభ్యులు ఆకెళ్ల నారాయణ మూర్తి, ఈవని రవికుమార్, నిమ్మకాయల సుబ్బరావులు ఈ ప్రశంసాపత్రాన్ని స్వీకరించారు. సామాజిక సేవా రంగంలో ఫౌండేషన్ చేసిన కృషిని గుర్తించి ఈ గౌరవం అందజేశారు ,

# ఉత్తమ సేవలకు ప్రతిభా పురస్కారాలు

**ప్రజాభూమి ప్రతినిధి ఏటపాక**



ప్రభుత్వ రంగ సంస్థల్లో అంకిత భావంతో పనిచేసినందుకు ఎటపాక మండల ఐసీడీఎస్ సిడిపివో అరుణ, అవేర్ కాలనీ అంగన్వాడీ కార్యకర్త సుశీల గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం లో జిల్లా ఇంచార్జీ జాయింట్ కలెక్టర్, రంపచోడవరం పీవో స్మరన్ రాజ్ చేతులు మీదుగా ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు అందుకున్నారు. దీంతో పలువురు మండల స్థాయి అధికారులు అభినందనలు తెలిపారుద.

# గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగ గౌరవానికి ప్రతీక.

**మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణ .**

**భారత ప్రజాస్వామ్య బలానికి నిదర్శనం ఈ వేడుక : డా. చప్పిడి.**

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



ప్రజాస్వామ్య బలానికి గణతంత్ర దినోత్సవం నిదర్శన మని అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఈమేరకు సోమవారం కాకినాడ జిల్లా

స్థానిక గాంధీనగర్ గాంధీ పార్కు నందు గాంధీపార్క్ ఫిట్నెస్ వాకర్స్ అసోసియేషన్ ఆనందలహరి కుటుంబం, అసోసియేషన్ ఆఫ్అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ అధ్యక్షతన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ మున్సిపల్ కమిషనర్ ఎస్ సత్యనారాయణ, విశిష్ట అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డా:చప్పిడి వెంకటేశ్వరరావు, గౌరవ అతిథులుగా అలయన్స్ క్లబ్స్ జిల్లా 106 గవర్నర్ అలై పెంకే గోవిందరాజు, అలయన్స్ క్లబ్స్ సౌత్ మల్టిపుల్ ట్రెజరర్ వనుం శ్రీనివాసరావు, స్వాతి హెల్పింగ్ హాండ్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్ ఎల్ సి సి మెంబర్ అలై మద్దా వికాష్, బిజెపి సీనియర్ నాయకులు కవికొండల భీమశేఖర్, 41 వ వార్డు టిడిపి కో ఇంచార్జ్ మైలపల్లి విద్యాసాగర్, మాజీ కార్పొరేటర్ గోడి వెంకట్ సత్యవతి, పైడా శంకరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారతదేశం ముందుందని ప్రతి రంగంలో కూడా మన దేశం ఎంతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఈరోజు అంతరిక్ష పరిశోధనలో మన దేశం ఎన్నో విజయవంతమైన పరిశోధనలు చేస్తుందని, అలాగే రక్షణ రంగంలో మన దేశం ఎంతో పటిష్టంగా ఉంది అని ప్రపంచ నలుమూలల ఉన్న భారతీయులందరూ గర్వించే రోజు అని అన్నారు . డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ప్రతి భారతీయుడు బాధ్యతగా మెలగాలి అని దేశభక్తితో పాటు సామాజిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సమాజం పట్ల బాధ్యతగా ఉంటూ చిన్ననాటి నుండే తమ పిల్లలకు దేశ నాయకులు యొక్క గొప్పతనాన్ని, స్వాతంత్ర్యం కోసం పోరాడిన తీరును తెలియజేసి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి కమిషనర్ ఎస్ సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు అనంతరం ఆనందలహరి గాయని గాయకులచే దేశభక్తి గీతాలను ఆలపించారు ఈ కార్యక్రమంలో చిన్నారులు ఎన్సిసి విద్యార్థులచే వందేమాతరం నినాదంతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు, విద్యార్థులకు, సందర్శకులకు స్వాతి హెల్పింగ్ హాండ్స్ డా. చప్పిడి వెంకటేశ్వరరావు, జోగమని, బి ప్రవీణ్ టి, టిఫిన్స్ ఏర్పాటు చేయడం జరిగింది, కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మోహన్స్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించి రక్త పరీక్షలను ఉచితంగా చేయడం జరిగింది అలాగే పార్థ డెంటల్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మిలిటరీ వెంకటేశ్వరరావు, అసోసియేషన్ కార్యదర్శి కలిదిండి శ్రీనివాస్, బండి సుజాత, మోనా, డి సి ఎస్ అలై పెంకె శివకుమార్, క్లబ్ కార్యదర్శి అలై నీలపాల శ్రీనివాస్, కోశాధికారి అలై కొత్త మెహర్ శ్రీరాములు, డిసి అలై వనుంఉపేంద్రనాథ్, ఆనందలహరి టీమ్ ప్రియ, దేవంత్, లావణ్య, ఆకుల శ్రీనివాస్, శ్రీధర్, బంటి, సిహెచ్ గణేష్, మారయ్య (మిలిటరీ ), ఇంజనీర్ ప్రసాద్, రామలింగేశ్వర రైస్ మిల్స్ రెడ్డి కూటమి నాయకులు, అసోసియేషన్ సభ్యులు క్లబ్ సభ్యులు, విద్యార్థులు చిన్నారులు పాల్గొన్నారు.